RNI.No. APTEL/2014/57702 | Estd.: 2000 | www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 12 || సంచిక : 30 || గుంటూరు || సోమవారం, జూన్ 02, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 1.00 || పేజీలు : 12

# తల్లికి వందనంపై కీలక అప్డేట్

- ఈ 2 పనులు చేయకపోతే రూ.15 వేలు కట్
- ఇంకో 5 రోజులే ఉందంటున్నారు




ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం.. ఎన్నికల వేళ ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసేందుకు రెడీ అవుంది. వీటిల్లో ముఖ్యమైన తల్లికి వందనం పథకం.. జూన్ నెలలోనే అమల్లోకి రానుంది. వేసవి సెలవులు పూర్తయిన తర్వాత జూన్‌లోనే పాఠశాలలు తిరిగి ప్రారంభం అవుతాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని.. జూన్‌లోనే ఈపథకాన్ని అమలు చేయాలని కూటమి సర్కార్ నిర్ణయించుకుంది. తల్లకి వందనం పథకం అమలుకు కొన్ని రోజుల గడువు మాత్రమే ఉ ఒడటంతో.. ఈ పథకంపై ప్రభుత్వం కీలక అప్డేట్ జారీ చేసింది. రెండు పనులు చేయకపోతే తల్లికి వందనం నిధులు రావని తెలిపింది. ఆ వివరాలు..ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం.. ఎన్నికల వేళ ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసేందుకు రెడీ అవుంది. వీటిల్లో ముఖ్యమైన తల్లికి వందనం పథకం.. జూన్ నెలలోనే అమల్లోకి రానుంది. వేసవి సెలవులు పూర్తయిన తర్వాత జూన్‌లోనే పాఠశాలలు తిరిగి ప్రారంభం అవుతాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని.. జూన్‌లోనే ఈపథకాన్ని అమలు చేయాలని కూటమి సర్కార్ నిర్ణయించుకుంది. తల్లకి వందనం పథకం అమలుకు కొన్ని రోజుల గడువు మాత్రమే ఉండటంతో.. ఈ పథకంపై ప్రభుత్వం కీలక అప్డేట్ జారీ చేసింది. రెండు పనులు చేయకపోతే తల్లికి వందనం నిధులు రావని తెలిపింది.ఈ ఏడాది జూన్ 12 నుంచి స్కూళు ప్రారంభం కానున్నాయి. అయితే దాని కన్నా ముందే.. తల్లికి వందనం నిధులు విడుదల చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు అధికారులు కీలక సూచనలు చేశారు. తల్లికి వందనం నిధులు కట్ కాకుండా.. నేరుగా ఖాతాలో జమ కావాలంటే ఖచ్చితంగా విద్యార్థుల తల్లుల బ్యాంక్ అకౌంట్ నంబర్ ఆధార్‌తో లింక్ అయి ఉండాలి అని స్పష్టం చేశారు.అలానే లబ్ధిదారులైన విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాను నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎన్‌పీసీఐ)తో కూడా తప్పకుండా లింకప్ చేయాలని అధికారులు సూచించారు. ఈ రెండు పనులు చేయకపోతే.. తల్లికి వందనం నిధులు ఖాతాలో జమ కావని అధికారులు తెలిపారు. కనుక విద్యార్థుల తల్లులు ఈ అంశాలను పరిగణలోకి తీసుకుని తమ బ్యాంక్ అకౌంట్‌ను.. ఆధార్, ఎన్‌పీసీఐతో లింక్ అయి ఉందో లేదో చెక్ చేసుకోవాలని తెలిపారు. ఒకవేళ లింక్ కాకపోతే.. ఆ పని పూర్తి చేయాలి వెల్లడించారు.తల్లికి వందనం పథకం నిధులు తల్లుల అకౌంట్‌లో రూ.15వేలు నగదు జమ కావాలంటే ఖచ్చితంగా ఆధార్, ఎన్‌పీసీఐ లింకింగ్ తప్పనిసరి అని ప్రభుత్వం తెలిపింది. అలానే ఎన్‌పీసీఐ లింకింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు.. రాష్ట్రంలోని పోస్టల్, సచివాలయ సిబ్బందితో పాటుగా అధికారులు కూడా సహకరిస్తారని ప్రభుత్వం తెలిపింది. జూన్ 5వ తేదీలోగా అందరికీ ఆధార్, ఎన్‌పీసీఐ లింకేజ్ చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు సహకరిస్తారని ప్రభుత్వం స్పష్టం చేసింది.అలానే జూన్ నెలలోనే ఏపీ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తుంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే ఈ పథకం కింద నిధులు విడుదల చేయాలని సర్కార్ కసరత్తులు చేస్తుంది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది అంటున్నారు.

# రైతులకు శుభవార్త..

- ఏపీ రైతులకు ప్రభుత్వం శుభవార్త
- ఆ నిధులు విడుదల చేసిన సర్కార్
- సంతోషం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు




ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వ.. అభివృద్ధి కార్యక్రమాలతో పాటుగా ప్రజలకు సంక్షేమ పాలన అందించేలా చర్యలు తీసుకుంటుంది. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల కోసం సంక్షేమ పథకాలు తీసుకొచ్చింది. ఈక్రమంలో అన్నదాతలకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఈ క్రమంలో తాజాగా ఏపీ రైతులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఓ కీలక పథకానికి సంబంధించిన నిధుల్ని విడుదల చేసింది.ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన వేళ ఏపీ ప్రభుత్వం రైతన్నలకు శుభవార్త చెప్పింది. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంటల బీమా నిధుల్ని విడుదల చేసింది. ఖరీఫ్ సాగుకు సంబంధించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో భాగంగా.. ఆంధ్రప్రదేశ్ వాటా అయిన 50 శాతం మొత్తాన్ని ముందస్తు ప్రీమియంగా చెల్లించేందుకు కూటమి ప్రభుత్వం రెడీ అయ్యింది. దీనికి సంబంధించిన నిధులని ప్రభుత్వం విడుదల చేసింది. ఖరీఫ్ సీజన్ బీమా మొత్తానికి అవసరమైన రూ.132.58 కోట్ల నిధుల్ని విడుదల చేస్తూ కూటమి సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ నిర్ణయం వల్ల రైతులకు మేలు కలగనుంది. దీని వల్ల పంట బీమా పథకాలను సకాలంలో అందజేయడానికి ఈ నిర్ణయం దోహదం చేస్తుంది.పంటల బీమా పథకంలో వల్ల రైతన్నలకు మేలు కలగనుంది. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం ఏర్పడితే.. వారిని ఆదుకునేందుకు.. సకాలంలో ఇన్ పుట్ సబ్సిడీ అందించేందుకు ఈ బీమా పథకాలు ఉపయోగపడతాయి. దీనిలో భాగంగానే కూటమి సర్కార్ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి.. ముందస్తు ప్రీమియంలో తన వాటా మొత్తం చెల్లించేందుకు నిధులను విడుదల చేసింది. కేంద్రం వాటాతో కలిపి ఈ ప్రీమియాన్ని బీమా అందించే సంస్థలకు చెల్లిస్తారు. ఇవి ప్రకృతి వైపరీత్యాల వేళ నష్టపోయిన రైతులను ఆదుకుంటుంది.ఇదిలా ఉంటే ఏపీ ప్రభుత్వం.. రైతులను ఆదుకునేందుకు వారికి పెట్టుబడి సాయం అందించేందుకు ముందుకు వచ్చింది. ఇందుకోసం కూటమి సర్కార్ 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ప్రారంభించింది. దీని ద్వారా రాష్ట్రంలోని చిన్న, సన్నకారు, కౌలు రైతులకు పెట్టుబడి సాయం కింద నగదు జమ చేస్తారు. అన్నదాత సుఖీభవ కింద అర్హులైన ప్రతి రైతుకి ఏటా రూ. 20 వేలు అందించనున్నారు.ఈ మొత్తాన్నిమూడు విడతల్లో రైతు ఖాతాలో జమ చేస్తారు. అయితే ఈ 20 వేల రూపాయల్లో కేంద్రం పీఎం కిసాన్ కింద ఇచ్చే రూ. 6 వేలు కూడా కలిసి ఉంటాయి. కేంద్ర సాయాన్న మినహాయిస్తే.. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో రైతుకి ఏటా రూ.14 వేలు ఆర్థిక సాయం అందిస్తుంది. త్వరలోనే అన్నదాత సుఖీభవ తొలి విడత నిధులని విడుదల చేయనున్నారు.

# పేదలకు శుభవార్త..

- పేదరిక నిర్మూలన కోసం ఏపీ ప్రభుత్వం పీ 4 కార్యక్రమం
- కోనసీమ జిల్లాలో పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న చంద్రబాబు




కేన్సర్‌కు చెక్ పెట్టేందుకు ఏఐ టెక్నాలజీ వినియోగంపేదల జీవితాలను మెరుగుపరచడానికి, 2029 నాటికి పేదరికం లేని సమాజాన్ని సాధించడమే లక్ష్యంగా "పీ4" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం చెయ్యేరులో శనివారం జరిగిన పీ4 ప్రజావేదిక సభలో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ, తాను, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి కోసమే ఆలోచిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. భగవంతుడు కరుణిస్తే పింఛను మొత్తాన్ని మరింత పెంచుతామని చంద్రబాబు హామీ ఇచ్చారు.గత ప్రభుత్వం భర్త చనిపోయిన మహిళలకు పింఛన్లు ఇవ్వలేదని, ఈ నెలలో కొత్తగా మొత్తం 71,380 మంది వితంతువులకు రూ.4 వేల చొప్పున పెన్షన్లు పంపిణీ చేస్తామని తెలిపారు. చెయ్యేరులో ఉపాధి పనులు జరిగే చోట లబ్ధిదారులకు చంద్రబాబు పింఛను అందజేశారు. అంతేకాకుండా గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తామని, అన్ని ఆసుపత్రుల్లోని రోగుల వివరాలు సేకరించి ఏఐతో అనుసంధానం చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం 94 పథకాలకు కేంద్రం డబ్బులు ఇస్తే, వాటిని వేరే వాటికి వాడటం వల్ల రాష్ట్రాన్ని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టే పరిస్థితికి తెచ్చారని చంద్రబాబు విమర్శించారు.తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వాటా చెల్లించి 74 పథకాలను మళ్లీ ప్రారంభించామని చెప్పారు. అన్ని ఆసుపత్రుల్లోని రోగుల వివరాలు సేకరించి ఏఐతో కలిపి వ్యాధులు రాకుండా, వచ్చిన తర్వాత ఏం చేయాలో తెలుసుకుంటామని సీఎం అన్నారు. దీని కోసం గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తామని, కుప్పంలో ఒక ప్రాజెక్టును మొదలుపెట్టామని తెలిపారు. ఆ జిల్లాలో ఆరు నెలల్లో.. రాష్ట్రవ్యాప్తంగా రెండేళ్లలో ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు నిర్వహించి, డేటాను భద్రపరుస్తామని అన్నారు.
గతంలో ఉద్యోగుల పీఎఫ్ డబ్బులు వాడేశారని, రూ.7,500 కోట్లు తిరిగి వారికి చెల్లించామని తెలిపారు. "సూపర్ సిక్స్" హామీలను ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని చంద్రబాబు చెప్పారు. ఈ నెలలో అన్నదాతా సుఖీభవ పథకాన్ని అమలు చేస్తామని, పాఠశాలలు తెరిచేలోగా పిల్లలందరికీ రూ.15 వేల చొప్పున "తల్లికి వందనం" ఇస్తామని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు.
కొందరు తమ ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలని చూస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. రాజమండ్రిలో ఒక పాస్టర్ చనిపోతే, ఎవరో చంపారని బురద జల్లాలని ప్రయత్నించారని ఆయన ఆరోపించారు. తనది డేగకన్ను అని.. ఎవరు తప్పు చేసినా టెక్నాలజీతో కనిపెడతానని చంద్రబాబు హెచ్చరించారు.

ఒకప్పుడు కోనసీమలో జీడీపీ బాగుండేదని, కరువు జిల్లా అనంతపురం వెనుకబడి ఉండేదని చంద్రబాబు గుర్తు చేశారు. ఇప్పుడు కోనసీమ వెనుకబడి ఉందని, అనంతపురం అభివృద్ధి చెందుతోందని ఆయన అన్నారు. జూన్ 12 నుంచి పాలనలో మార్పులు చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల గోదావరిలో స్నానానికి దిగి చనిపోయిన 8 మంది పిల్లల తల్లిదండ్రులకు రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.

పీ-4లో భాగంగా చెయ్యేరులో 141 బంగారు కుటుంబాలను గుర్తించామని, ప్రస్తుతం 9 మంది సహాయం చేయడానికి ముందుకు వచ్చారని చంద్రబాబు చెప్పారు. అంతకుముందు ఇద్దరు విద్యార్థినులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. మడికి లక్ష్మి అనే మహిళ తన భర్త క్యాన్సర్‌తో చనిపోయాడని, కూలి పనులు చేస్తూ ముగ్గురు ఆడపిల్లల్ని చదివిస్తున్నానని చెప్పి బోరున ఏడ్చింది. ఆమె కష్టానికి చలించిపోయిన చంద్రబాబు వెంటనే పిల్లల్ని పిలిచి వారి మాట్లాడారు. ఆ కుటుంబాన్ని దత్తత తీసుకున్న నాగేంద్రరావు వారిని చదివిస్తానని, ఇల్లు కట్టుకోడానికి సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే, మరో ఐదు కుటుంబాలను దత్తత తీసుకుంటానని ముఖ్యమంత్రికి ఆయన చెప్పారు.
రెండో బంగారు కుటుంబానికి చెందిన ఉప్పలపాటి సత్యవతి తన భర్త బట్టలు ఇస్త్రీ చేస్తాడని, పని సరిగ్గా లేక పోషణ కష్టంగా ఉందని వాపోయింది. రామరాజు అనే వ్యక్తి కిరాణా దుకాణం, ఇల్లు కట్టించడానికి సహాయం చేస్తానని, పిల్లలను చదివిస్తానని, మరో 5 కుటుంబాలను దత్తత తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుల్ టైం డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా బాధ్యతలు



అమరావతి జూన్ 1 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుల్ టైం డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి హరీష్ కుమార్ గుప్తా పదవీ బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర పోలీసు దళానికి నిర్ణయాత్మక, క్రమశిక్షణ కలిగిన, దార్శనిక నేతృత్వాన్ని హరీష్ గుప్తా అందించనున్నారని ఏపీ పోలీస్ శాఖ తెలిపింది. రెండేళ్ల పాటు హరీష్ గుప్తా తన సేవల్ని దృఢ సంకల్పంతో అందిస్తారని పేర్కొంది. ఇలా ఉండగా, రాష్ట్ర పూర్తిస్థాయి డీజీపీగా హరీష్‌కుమార్ గుప్తా శనివారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. ఫిబ్రవరి 1 నుంచి ఆయన ఇన్‌ఛార్జి డీజీపీగా బాధ్యతలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) పంపిన ప్యానల్‌లో నుంచి హరీష్‌కుమార్ గుప్తాను ఎంపిక చేసుకున్న చంద్రబాబు ప్రభుత్వం ఇటీవల హరీష్ గుప్తాను పూర్తిస్థాయి డీజీపీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన బాధ్యతలు తీసుకున్నారు. పదవీ విరమణ తేదీతో సంబంధం లేకుండా రెండేళ్లపాటు హరీష్‌కుమార్ గుప్తా ఈ పోస్టులో కొనసాగుతారు. ఈ సందర్భంగా సీనియర్ ఐపీఎస్ అధికారులంతా గుప్తాను కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం డీజీపీ వారితో సమావేశమై పోలీసు శాఖ ప్రాధమ్యాల్ని వివరించారు.

# ఏపీ ప్రజలకు ప్రభుత్వం బంపరాఫర్..

- ఏపీ ప్రభుత్వం మరో ముఖ్యమైన నిర్ణయం
- ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్‌ల ప్లాట్ల వేలం
- ఈ మేరకు కొత్తగా మార్గదర్శకాలు




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ ఎంఐజీ స్మార్ట్ టౌన్‌షిప్‌లలో ప్లాట్ల కేటాయింపునకు సంబంధించి కొత్త మార్గదర్శకాలు జారీ చేయనుంది. ఈ ఆర్థిక స్థోమత ఉన్న ఎవరైనా వేలంలో పాల్గొనవచ్చు.. గత ప్రభుత్వం ప్రారంభించిన వైఎస్సార్ ఎంఐజీ టౌన్‌షిప్‌లను కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్‌లుగా మార్చింది. ఈ మేరకు ప్లాట్ల కేటాయింపులో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఈ నిర్ణయం తీసుకుంది.. ఈమేరకు త్వరలో కొత్త మార్గదర్శకాలు విడుదల చేయనుంది ప్రభుత్వం.గత ప్రభుత్వం మధ్య తరగతి ప్రజల కోసం 36 వైఎస్సార్ ఎంఐజీ స్మార్ట్ టౌన్‌షిప్‌లను ప్రారంభించిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా చాలా చోట్ల ఈ ప్రాజెక్టులు ఆగిపోయాయి. అయితే కొన్ని టౌన్‌షిప్‌లలో లాటరీ ద్వారా ప్లాట్లు కేటాయించారు.. కానీ వాటి రిజిస్ట్రేషన్లు మాత్రం జరగలేదు. దీంతో ప్లాట్లు అలాగే ఉండిపోయాయి. ఈ టౌన్‌షిప్‌లలో ప్లాట్లను వేలం వేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వీటికి ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్‌లుగా పేరు మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. అలాగే సీనియర్ అధికారులతో కమిటీ కూడా ఏర్పాటు చేసి.. వారి సూచనల ప్రకారంకొత్త మార్గదర్శకాలు రూపొందిస్తున్నారన్నారు.అయితే లాటరీ ద్వారా ఏ ప్లాట్ వస్తుందో తెలియదు.. ఒకవేళ లాటరీలో వచ్చిన తర్వాత వాస్తు ప్రకారం ప్లాట్ లేదని చాలామంది తీసుకోవడానికి ఇష్టపడరనే వాదన వినిపిస్తోంది. అందుకే గతంలో కొనుగోలు చేసిన వాటికి కూడా వాయిదాల చెల్లింపులు ఆగాయంటున్నారు. ఈ క్రమంలో ప్లాట్ల నంబర్ల వారీగా వేలం నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచనగా చెబుతున్నారు. ఇలా చేస్తే ప్రజలు ముందుగా ప్లాట్లను చూసి తమకు నచ్చిన వాటిని వేలంలో కొనుగోలు చేసే అవకాశం ఉంది అంటున్నారు. గతంలో వార్షికాదాయం రూ.18 లక్షలు ఉన్నవారికే అవకాశం ఉండేది. ఈ క్రమంలోచాలా మందికి ఛాన్స్ దక్కలేదు.. ఇప్పుడు ఆ నిబంధనను తొలగించాలని చూస్తున్నారు.ఆర్థిక స్థోమత ఉంటే చాలు ఎవరైనా వేలంలో పాల్గొనేలా అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోందట. ఈ వేలంలో పాల్గొనేవారు ముందుగా విలువలో 10% చెల్లించాలని.. ఒకవేళ ప్లాట్ దక్కకపోతే ఆ డబ్బు తిరిగి ఇవ్వరని చెబుతున్నారు. వేలం ద్వారా ప్లాట్ల కేటాయిస్తే కనుక రూ.2-4 వేల కోట్ల ఆదాయం వస్తుందని ఒక అంచనా ఉంది. ఈ డబ్బుతో టౌన్‌షిప్‌లలో మౌలిక సదుపాయాలు కల్పిస్తే.. కొనుగోలు చసిన వారికి కూడా నమ్మకం కలుగుతుంది అంటున్నారు. మరి ఈ ప్లాట్లకు ప్రజల నుంచి ఏ మేరకు స్పందన వస్తుందన్నది చూడాలి. త్వరలోనే మార్గదర్శకాలు విడుదల చేసి ఈ వేలం ప్రక్రియ నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.

# సంపాదకీయం

## విద్యార్థుల వీసాల విలాపం

అగ్రరాజ్యం అమెరికాలో విదేశీ, ముఖ్యంగా భారతీయ విద్యార్థుల భవిష్యత్ అయోమయంలో పడింది. వీసా రద్దు చేయడం, ఒపిటిపై ఆంక్షలు విధించడం, ఫెడరల్ నిధుల కోతలు వంటివి ఆందోళనకు దారితీస్తున్నాయి. తాజాగా విద్యార్థుల వీసాల ఇంటర్వ్యూలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. అమెరికాలోని కొన్ని విశ్వవిద్యాలయాల్లో అమెరికా వ్యతిరేక, హమాస్ అనుకూల భావజాలం పెరిగిపోతోందని, చైనా కమ్యూనిస్టు పార్టీతో కొంతమంది విద్యార్థులకు సంబంధాలు ఉంటున్నాయని ఇలా అనేక ఆరోపణలపై అభ్యర్థుల సోషల్ మీడియా ఖాతాలను అమెరికా ఇమ్మిగ్రేషన్ విభాగం అధికారులు క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. అయితే ఈ పరిశీలనకు అవసరమైన సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసే వరకు వీసాల బుకింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు అమెరికా అధికార యంత్రాంగం ప్రకటించింది. వీసాకు దరఖాస్తు ఫారమైన డిఎస్ 160 ద్వారా 201112 నుంచే సోషల్ మీడియా ఖాతాలను అడుగుతున్నారు. అయితే దరఖాస్తుదారుల ఖాతాలన్నిటినీ వేగంగా తనిఖీ చేసే విధానం ఇంకా లేకపోవడంతో ఎప్పుడు వీసాల ఇంటర్వ్యూలు ఉంటాయో తెలియడం లేదు. అమెరికా యూనివర్శిటీలు ఆగస్ట డిసెంబర్, జనవరి మే సెమిస్టర్లకు రెండుసార్లు ప్రవేశాలు కల్పిస్తాయి. సాధారణంగా భారతీయ విద్యార్థులు ఆగస్ట డిసెంబర్ సెమిస్టర్‌నే ఎంపిక చేసుకుంటారు. దీంతో ఆరునెలల ముందునుంచే వీసా కోసం ప్రయత్నిస్తుంటారు. విద్యార్థులకు ఇచ్చే ఎఫ్1వీసాను నాన్ఇమ్మిగ్రెంట్ వీసా అంటారు. అమెరికాలో పూర్తికాలం విద్యకు ఈ వీసా అవకాశం కల్పిస్తుంది. 2023 లో 1.03 లక్షల మంది భారతీయ విద్యార్థులకు వీసాలు (%ఎఱయిఖం ర్‌బఒవత్‌ం%) అందగా, 202324 లో ఎఫ్1 వీసాలను భారీగా తగ్గించారు. 2024లో మొదటి 9 నెలల్లోనే భారతీయ విద్యార్థులు 38% మందికి అమెరికా వీసాలు తిరస్కరించింది. ఈ ఏడాది తొలి సెమిస్టర్ కోసం దాదాపు 78 వేల మంది వీసా కోసం దరఖాస్తు చేసుకోగా, ఇప్పటివరకు 24 వేల మందికి ఇంటర్వ్యూ తేదీలు వచ్చాయి. కొందరికి ఇంటర్వ్యూలు జరిగాయి. ఇందులో 6 వేలమంది వివిధ కారణాలవల్ల తిరస్కరణకు గురయ్యారు. ఇక 54 వేల మంది ఇంటర్వ్యూ తేదీ కోసం ఎదురు చూస్తున్నారు. అమెరికా అనుసరించే సోషల్ మీడియా వెట్టింగ్ విధానం విదేశీ విద్యార్థుల వీసా ప్రక్రియపై పెను ప్రభావం చూపనుంది. అంతేకాదు అమెరికా యూనివర్శిటీలపై ఆర్థిక భారం కూడా పడుతుంది. భారత్ నుంచి ఏటా 7 లక్షల మంది విదేశీ విద్యకు వెళుతున్నారు. ఇందులో 3 లక్షల మంది అమెరికాకే వెళ్తున్నారు. మన విద్యార్థులు చదువుకోసం ప్రతి ఏటా రూ. లక్ష కోట్లు చెల్లిస్తున్నారని భారత విదేశీ మంత్రిత్వశాఖ తెలియజేసింది. ఏటా భారత్ నుంచి వెళ్లే విద్యార్థుల్లో 40 వేల నుంచి 50 వేల మంది తెలుగువారే ఉండేవారు. అయితే అక్రమ వలసదారులను పట్టుకుని తిరిగి పంపించడం ప్రారంభించాక పార్ట్‌టైమ్ చేస్తున్న భారత విద్యార్థుల సంఖ్య బాగా తగ్గింది. ఏటా వెళ్లే వారిలో 50% అమెరికా చదువులను వాయిదా వేసుకోవలసి వచ్చింది. గత ఏడాది 2.7 లక్షలకు పైగా భారత విద్యార్థులు అమెరికాలో నమోదయ్యారు. దీనివల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థకు 43.8 బిలియన్ డాలర్ల (రూ. 3,73,982 కోట్లు) ఆదాయం సమకూరింది. 202324లో 10 లక్షలకు పైబడిన విదేశీ విద్యార్థుల వల్ల అమెరికాకు దాదాపు 4400 కోట్ల డాలర్ల సంపద సొంతమైంది. 3.78 లక్షల ఉద్యోగాల కల్పన సాధ్యమైంది. అమెరికా వర్శిటీల్లో చదువుకున్న విదేశీయుల్లో చాలా మంది అక్కడే స్టార్టప్‌లు, ఇతర వ్యాపారాలు నెలకొల్పుతూ స్థానిక ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు.

అమెరికాలో చదువుకున్న అంతర్జాతీయ విద్యార్థుల్లో భారతీయులు మొదటి స్థానంలోను, చైనీయులు రెండో స్థానంలోను ఉన్నారు. 2023 24 సంవత్సరంలో చైనా నుంచి 2 లక్షల 70 వేలమంది విద్యార్థులు అమెరికా చదువులకు వెళ్లారు. అమెరికాలో ఉన్న విదేశీ విద్యార్థుల్లో నాలుగోవంతు చైనీయులే ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాల్లో కొత్తగా దరఖాస్తు చేసుకునే విద్యార్థుల వీసా ఇంటర్వ్యూలను తాత్కాలికంగా నిలిపివేయడంపై చైనా స్పందించింది. అంతర్జాతీయ విద్యార్థులతో సహా చైనా విద్యార్థుల చట్టబద్ధమైన హక్కులు, వారి ప్రయోజనాలను కాపాడాలని అమెరికాను కోరింది. ఇరుదేశాల మధ్య విద్యాపరమైన విషయాల్లో ఎలాంటి అడ్డంకులు రాకుండా చూసుకోవాలని సూచించింది. అంతర్జాతీయ విద్యార్థుల అడ్మిషన్ల పైన, వారి ట్యూషన్ ఫీజుల పైన ఆధారపడిన అమెరికా విశ్వవిద్యాలయాలకు ట్రంప్ సర్కారు విధానాల వల్ల ఆర్థిక కష్టాలు మరింత ఎక్కువ కానున్నాయి. ఇటీవలే హార్వర్డ్ వంటి ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలపై ట్రంప్ సర్కారు నిషేధం విధించడం లక్షలాది మంది విద్యార్థుల కలలను చెరిపివేస్తోంది. ఇంతేకాకుండా క్లాసులకు గైర్హాజరైతే వీసాలు రద్దంటూ మరో కఠోర నిర్ణయాన్ని తెరపైకి తీసుకువచ్చారు. ఈ పరిణామాలన్నిటి నేపథ్యంలో అమెరికాలో సగటు భారతీయ విద్యార్థి పరిస్థితి ఏమిటి? అన్న ప్రశ్న ఎదురవుతోంది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న భారతదేశంలో విద్యార్థులు చదువులకోసం విదేశాలకు వెళ్లాల్సిన అవసరం ఉందా? అమెరికా అధ్యక్షుడి సలహా సంఘం మాజీ సభ్యుడైన అజయ్ భుటోరియా తాజా పరిణామాలపై స్పందిస్తూ కొత్తగా దరఖాస్తు చేసుకునే విద్యార్థుల ఇంటర్వ్యూలను అమెరికా నిలిపివేయడం ముఖ్యంగా భారతీయ విద్యార్థులకు ఆందోళన కలిగించే అంశమని వ్యాఖ్యానించారు. ఎంతో మంది భారతీయ విద్యార్థుల చదువుల కలలను భగ్నం చేస్తుందన్నారు.

# కేసీఆర్ పాలన సాఫల్యాలు వైఫల్యాలు



తెలంగాణ రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా 2014 జూన్ 2వ తేదీన ప్రమాణ స్వీకారం చేశారు. ఆ నేపథ్యాన్ని ఒక్కసారి మననం చేసుకుందాం. నిజాం నిరంకుశ పాలన నుండి 1948లో హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనమైనా, 1953లో మద్రాసు నుండి ఆంధ్రరాష్ట్రం విడివడినా, ఉమ్మడి రాష్ట్రంలోని సమస్త వనరులు తరలించ బడతాయన్న తెలంగాణ ప్రాంతీయుల అభిప్రాయాలను కాలరాచిన ఫలితంగా, 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటి నుండి స్వార్ధ రాజకీయ పాలకుల కారణంగా తెలంగాణకు అడుగడుగునా అన్ని రంగాలలో తీరని అన్యాయమే జరిగింది. ఫలితంగా 1852లో నాన్ ముల్కీ గోబ్యాక్, 1969లో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున లేచాయి. రాష్ట్రపతి ఉత్తర్వులు, పెద్ద మనుషుల ఒప్పందాలు, ఆంధ్ర ప్రాంతీయులను ఉద్యోగాలలో వెనక్కు పంపే జీఓ 38, తెలంగాణ ఎన్జీవో పోరాట ఫలితమైన జీవో 610 అమలు కానే లేదు. ఫలితంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే అన్నింటికీ పరిష్కార మార్గమని ప్రత్యామ్నాయం లేదని భావిస్తున్న తరుణంలో, కేసిఆర్ నేతృత్వంలో తెరాస ఉద్యమ పార్టీగా ఆవిర్భవించింది. బాలారిష్టాలు, ఆటుపోట్లకు వెరవక, ఎన్ని అడ్డంకులెదురైనా కేసీఆర్ మాటల్లో "గమ్యాన్ని ముద్దాడే వరకు విశ్రమించని ఉద్యమాన్ని" కేసిఆర్ భుజ స్కంధాలపై మోసారు. సకల జనుల సమ్మె వరకు అనేకానేక ఘట్టాలకు తెర లేపారు. మరణ శాసనం రాసుకునే వరకు వెళ్ళి, జీవితాన్ని ఫణంగా పెట్టి ఆమరణ దీక్షకు పూనుకుని, ఢిల్లీ పెద్దలను కదిలించి, వారిపై ఒత్తిడిని పెంచారు. చివరకు రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్ష నెరవేర్చుటకు కారణ భూతులైనారు. కేసీఆర్ భాష, యాస, వివిధ అంశాలపై ఆయనకు గల సాధికారతలు ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టేలా చేశాయి. ఉద్యమ కాలంలో విశ్రాంత సమయాలను సద్వినియోగ పరుచుకుని, వివిధ రంగాలలో నిష్ణాతులతో కేసీఆర్ అపారమైన అవగాహన పొందారు. వీటిని జోడించి బంగారు తెలంగాణ బాటలో ప్రభుత్వాన్ని నడిపేందుకు కంకణధారియైనారు. ఆమరణ దీక్షా సమయంలో వివిధ సందర్భాలలో రాజీనామాలు చేయించి, ఉప ఎన్నికలను ఆహ్వానించడంలో, ఎందరు అభిప్రాయ బేధాలతో పార్టీని వీడినా వెరవక, ముందుకు సాగిన కేసిఆర్ మొండి వైఖరి, ఏదైనా సాధించగలరనే ప్రబల విశ్వాసం ప్రజలలో కలిగించింది. అందుకే నీళ్ళు, నిధులు, నియామకాలతో సహా కేసీఆర్ నేతృత్వంలో అన్నీ సాధ్యమనే భావన తెలంగాణ వాసుల్లో కలిగింది. అన్ని సమస్యల నుంచి విముక్తి ప్రదాతగా కేసీఆర్ ను ప్రజలు భావించి ఎన్నికలలో తిరుగులేని మద్దతు పలికారు. ఎవరి సాయం అక్కర లేకుండానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంతగా ప్రజలు ఆయనకు మద్దతిచ్చారు. అధికారం "హస్తానికి గతమై తెరాసకు హస్తగతమయ్యాక", ప్రభుత్వాధినేతగా దీర్ఘకాలిక, స్వల్పకాలిక, సామాజిక, వైయక్తిక ప్రాయోజిత కార్యక్రమాలకు అంకుర్పణ చేశారు. తెలంగాణ సెంటిమెంట్ పూర్తి స్థాయిలో అనుకూలించదని తెలిసి, రెండవసారి ఎన్నికల్లో అభివృద్ధి మంత్రం ప్రధానంగా పఠించి, ఆశించిన దానికన్నా, అధిక స్థానాలను కైవసం చేసుకుని, తనకు, తన పార్టీకి రాష్ట్రంలో తిరుగు లేదని నిరూపించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలూ చేపట్టారు. నాణానికి బొమ్మా, బొరుసూ ఉన్నట్లే పాలనకు మరోకోణం కూడా చూడాల్సి ఉంది. ఉద్యమ పార్టీ రాజకీయ పార్టీగా రూపాంతరం చెందగా, అన్ని పార్టీల బాటలోనే తాత్కాలిక అవసరాలు, ప్రయోజనాల కోసం ఉద్యమానికి సంబంధం లేని వారిని పార్టీలో చేర్చుకోవడాలు, అధికారాలు కట్టబెట్టడాలు, తెరాస ఆవిర్భావం నుండి అంకిత భావంతో పనిచేసిన, జెండాలు మోసిన వారికి మింగుడు పడని అంశంగా మారింది. సమర్థత కొలమానం కాకపోగా, కొన్ని నిర్ణయాలు అపాత్రదానాలైనాయి. నీళ్ళు, నిధులు మాట ఎలా ఉన్నా నియామకాల విషయంలో ఆశావహులు చకోరపక్షుల్లా ఎదిరి చూశారు. ఉద్యమ కారులపై కేసులు ఇంకా ఎత్తి వేయబడనే లేదు. ఉద్యమకాల ఆసాంతం రోడుపైకి వచ్చి, పోరాటాలు సాగించిన ప్రైవేటు విద్యాసంస్థలు గడ్డు కాలాన్ని అనుభవిస్తున్నాయి. కేంద్రంతో సమానంగా రాష్ట్ర ఉద్యోగుల వేతనాలు, ఉద్యోగుల పట్ల ఉదాసీన వైఖరి, స్థానిక సంస్థలకు అధికారాల బదలాయింపు, రాజకీయ జోక్యం లేని ధార్మిక పరిషత్ ఏర్పాటు, సింగరేణి డిపెండెంట్ ఉద్యోగాలు, పేదలకు ఇళ్ళు, భూపంపిణీలు, కేజీ టు పీజీ ఉచిత విద్య తదితర ఇంకా కొన్ని అంశాలు పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోలేదు. సెంటిమెంట్ కను మరుగై వేళ.. అభివృద్ధియే కొలమానంగా గత ఎన్నికలకు వెళ్ళి, తిరుగే లేని ఘన విజయం సాధించిన క్రమంలో, కేసీఆర్ పాలన పట్ల ప్రజలకు విశ్వాసం ఇంకా సడల లేదని స్పష్టం అయింది. అయితే ఇటీవలి కాలంలో ప్రతి పక్షాల నేతల నోళ్లు మూయించడం పైనే ఎక్కువ దృష్టి నిలిపారు. స్వంత పార్టీ నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న పాపాన పోలేదు. ప్రజా సంబంధాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ఇష్టా రాజ్యంగా అన్నీ తానై వ్యవహరించారు. ఎన్నికలలో టిక్కెట్ల కేటాయింపులో మితిమీరిన విశ్వాసాన్ని ప్రకటించారు. ఉమ్మడి పాలనకు ఇప్పటికి తేడా లేదనే కొందరి భావనలకు బలం చేకూరేలా చేశారు. పలు వర్గాల ప్రజల అసంతృప్తులను, అసహనాలను, అసమ్మతులను దూరం చేసేందుకు, ప్రజల మద్దతు చేజారి పోకుండా ఉండేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేయలేదు. ఫలితం అధికారాన్ని అలవోకగా కాంగ్రెస్ పార్టీకి అప్పగించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# పలు ప్రత్యేకతల సమాహారం దుగ్గిరాల జీవనయానం




తమ తాత తండ్రుల నాటినుండి నివాసముంటున్న తమ ఆవాస స్థానాలను వదిలి, కేవలం ఒక వ్యక్తి చెప్పిన మాటలను తూ.చా తప్పకుండా పాటించి ఒక నిరసన తెలియ జేయడం కోసం లక్ష్య సాధన ధ్యేయంగా గ్రామాలనే వదిలి వెళ్ళిన ఉదంతం చరిత్రలో ఎక్కడా జరిగి ఉండదు. భారత స్వాతంత్ర్యోద్యమ సమయంలో ఒక అరుదైన స్ఫూర్తిదాయకమైన సంఘటన తెలుగు నేలపై జరిగింది. ఒకరు కాదు ఇద్దరు కాదు, పదులు కాదు వందలు కాదు, రెండు గ్రామాలకు చెందిన పదిహేడు వేల మంది ఆ సంఘటనలో స్వగ్రామాలు వదిలి సరి హద్దులు దాటి బయట సంవత్సర కాలంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ లక్ష్యం కోసం జీవితాలు గడపాలంటే అది సామాన్యమైన విషయం కాదు. అలా వేలాది మంది అభిమానాన్ని చూరగొని వారిని సంఘటితంగా ఒక్కటిగా నిలిపిన ఘనత ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు, తెలుగు వాడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య దక్కుతుంది. 1919 లో బ్రిటిష్ ప్రభుత్వం చీరాల, పేరాల రెండు గ్రామాలను కలిపి మునిసిపాలిటీగా విలీనం చేసినపుడు, అధిక పన్నులు చెల్లించడానికి వ్యతిరేకంగా జరిగిన సహాయ నిరాకరణోద్యమానికి గోపాల కృష్ణయ్య నాయకుడు. ఇది స్వాతంత్ర్య పోరాటంలో ఒక ముఖ్యమైన గాంధీజీ సందర్శించి అభినందించిన చీరాల పేరాల సమరం సుప్రసిద్ధం, ముఖ్య ఘట్టం. స్వాతంత్ర్య సమర యోధుల్లో ప్రముఖుడు దుగ్గిరాల గోపాల కృష్ణయ్య (జూన్ 2, 1889 – జూన్ 10, 1928) ఆయన గొప్ప నాయకుడు, సాహసికుడు, వక్త, కవి, గాయకుడు. ఆంధ్ర రత్న బిరుదు బిరుదాంకితుడు. కృష్ణా జిల్లా, పెనుగంచిప్రోలు గ్రామంలో 1889 జూన్ 2 న దుగ్గిరాల గోపాల కృష్ణయ్య జన్మించారు. ఆయన పుట్టిన మూడవ రోజునే తల్లి సీతమ్మ, మూడో ఏట తండ్రి కోదండ రామస్వామి మరణించారు. అప్పటినుండి పినతండ్రి, నాయనమ్మల సంరక్షణలో పెరిగారు. కూచిపూడిలోను, గుంటూరులోను ప్రాథమిక విద్య జరిగింది. హైస్కూలులో చదివే సమయంలోనే 'జాతీయ నాట్య మండలి' స్థాపించి సంగీత, నాటక కార్యక్రమాలు నిర్వహించారు. అయితే చదువుపై అంత శ్రద్ధ చూపక పోవడం చేత మెట్రిక్యులేషనులో తప్పారు. తరువాత బాపట్ల లో చదివి ఉత్తీర్ణుడయ్యారు. నడింపల్లి వెంకట లక్ష్మీ నరసింహారావు అనే ఒక మిత్రుని సాయంతో 1911లో స్కాట్లండు లోని ఎడింబరో విశ్వ విద్యాలయంలో ఎం.ఎ. చదివారు. తరువాత ఆనంద కుమార స్వామితో కలసి కొంతకాలం పని చేశారు. 1916లో తిరిగి భారతదేశం వచ్చిన దుగ్గిరాల, నాటి జాతీయ ఉద్యమానికి కేంద్రంగా వున్న బందరులోని జాతీయ కళాశాలలో ఉద్యోగంలో చేరారు. ఆ సమయంలో నందికేశ్వరుడు రచించిన 'అభినయ దర్పణం' అనే గ్రంథాన్ని "%ఱప్రవ వీఱతీతీశీ శీట +వర్‌బతీవ%," అన్న పేరుతో సంస్కృతం నుండి ఆంగ్లంలోకి అనువదించారు. ఇది 1917లో 'కేంబ్రిడ్జ్ – హార్వర్డ్ యూనివర్శిటీ ప్రెస్' వారిచే ప్రచురించ బడడం విశేషం. 1920లో మహానందిలో జరిగిన ఆంధ్రమహాసభకు అధ్యక్షుడిగా ఒక అంగవస్త్రం, ఒక కండువా, మెడలో రుద్రాక్షమాలతో ప్రత్యక్షమయ్యారు. నాటి నుండి దాదాపుగా ఆయన జీవితం శ్రీరామచంద్రునికే అంకితమన్న రీతిలో సాగింది. 1921 లో గుంటూరులో ఒక సభలో "ఆంధ్ర రత్న" అన్న బిరుదుతో ఆయనను సత్కరించారు. 1921లో బెజవాడ కాంగ్రెస్ సమావేశాలను దుగ్గిరాల తయారు చేసిన వెయ్యిమంది ఎర్రని చొక్కా కుంకుమ బొట్టు ధరించిన ఆ రామదండు సేవా దళమే విజయవంతం చేశారు. రామదండు దుగ్గిరాలకు నమ్మిన బంట్లుగా మిగిలారు. ఆయనలోని ప్రతిభకు అలిండియా కాంగ్రెస్ కార్యదర్శి పదవి దక్కింది. ఆ పదవి దక్కించుకున్న అతి పిన్న వయస్కుడు, తొలి ఆంధ్రుడు ఆయనే. జాతీయ కాంగ్రెస్ ఆఫీసును విజయ వాడలో పెట్టించింది దుగ్గిరాల గోపాలకృష్ణయ్యే. కుటిల రాజకీయ నేతల మధ్య ఇముడలేక, 1923 తర్వాత రాజకీయాలు తనకు వద్దని దూరంగా జరిగారు. తాను వ్యక్తిగా కొత్త జీవితానికి శ్రీకారం చుట్టారు. తెలుగు నాట జానపద కళా రూపాల పునరుద్ధరణకు, గ్రంథాలయాల వ్యాప్తికి గోపాల కృష్ణయ్య ఇతోధికంగా కృషి చేశారు. ఆయన ప్రచారం చేసిన జానపద కళారీతులు – తోలు బొమ్మలాట, జముకుల కథ, బుర్రకథ, వీధి నాటకాలు, సాము గరిడీలు, గొల్ల కలాపం, బుట్ట బొమ్మలు, కీలు గుర్రాలు, వాలకాలు, గోసంగి, గురవయ్యలు, సరదా కథ, కిన్నెర కథ, కొమ్ము బూర, జోడు మద్దెల, పల్లె సుద్దులు, తూర్పు భాగోతం, చుట్టు కాముడు, పిచ్చికుంట్లవాళ్ళ కథ, సాధనా శూరులు, పలనాటి వీర విద్యావంతులు తదితరాలు ఉన్నాయి. 'సాధన' అనే ఇంగ్లీషు పత్రిక, 'రామదండు అనే తెలుగు పత్రికలు నడిపారు. కాంగ్రెస్ వారి అవలక్షణాలను నాడే ఎత్తి చూపిన పత్రికలు అవి. అటువంటి పత్రికలను మూతపడే వరకు ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు శ్రమించారు. వ్యక్తుల్లో ఇంత సంకుచిత భావం, ఈర్ష్యా ద్వేషాలు వుంటాయని దుగ్గిరాల భావించలేదు. అటువంటి నాయకుల మధ్య కలిసి పని చేయటం కన్నా రామభక్తుడిగా శేష జీవితం గడపటం మంచిదను కున్నారు. తన భార్య ఆభరణాలు, వెండికంచం అమ్మిన డబ్బులతో కోదండ రామాలయం, రామలింగే శ్వర ఆలయం నిర్మాణం చేపట్టాలని భావించి పునాదుల వరకు నిర్మించారు. తన యావదాస్తి ఆ దేవాలయాలకే చెందాలని బహిరంగ వీలునామా రాసి ఆంధ్ర పత్రికలో ప్రకటించారు. గుంటూరులో చిన్న ఇంట్లో మకాం మారగా అప్పటికే ఆయనకు క్షయవ్యాధి సోకింది. సొంత ఇంటిలో కన్ను మూయాలన్న కోరికతోనే గుంటూరులో ఊరికి చివరిలో చిన్న ఇల్లు నిర్మించే యత్నం చేశారు. కిటికీలు, తలుపులు కాకుండానే అంత్య కాలం అందులో గడపాలని గృహ ప్రవేశ తంతు ముగించారు. తనకు అన్నింటికీ ఆ రాముడే దిక్కు. అన్నీ రామలీలలే అని చెప్పుకున్నారు దుగ్గిరాల. 28 మే, 1928న గృహప్రవేశం చేసి చుట్టూ వున్న పేదలకు అన్నదానం చేశారు. తన జీవితం అయి పోయిందని ఆయనకు అర్థమై, జూన్ 10న వైద్యుడు చూసి పరవాలేదని చెప్పినా దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నమ్మలేదు. ఆ రాత్రి తన మంచం పక్కన ఒక చాప పరచి వుంచమని కోరారు. రాత్రి పదిగంటల వేళ బాగా దగ్గుతూ, తనను మంచంమీద నుండి చాపమీదికి మార్చమన్నారు. అలా చాపమీద పరుండి తన ఇష్ట దైవమైన రాముని స్మరిస్తూ రాత్రి 10.45 సమయంలో ప్రాణం వదిలారు దుగ్గిరాల. ఆంధ్రరత్న బ్రతికింది కేవలం నాలుగు పదుల లోపే అయినా, విలువలతో కూడిన నిస్వార్థ సేవా నిరతికి ప్రతిరూపమైన దుగ్గిరాల జీవితం ఎందరికో ఆదర్శం. జూన్ 10, 1928 లో గోపాలకృష్ణయ్య మరణించారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద బ్యాంకు ఎస్ బి ఐ

'భారతీయ స్టేట్ బ్యాంకు లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత దేశం లోనే అతిపెద్ద బ్యాంకు. బ్రాంచీల సంఖ్య, పనిచేయు సిబ్బంది ప్రకారం ఇది ప్రపంచంలోనే అతిపెద్ద బ్యాంకు. 1806లో కోల్‌కతలో స్థాపించ బడిన ఈ బ్యాంకు భారత ఉపఖండం లోనే అతి పురాతనమైన బ్యాంకులలో ఒకటి. ఈ బ్యాంకు దేశీయ, అంతర్జా తీయ, ప్రవాస భారతీయ సేవలను అందిస్తుంది. 1955లో భారత ప్రభుత్వము ఈ బ్యాంకును జాతీయం చేసి తన అధీనం లోకి తీసుకుంది. ఇటీవల కాలంలో స్టేట్ బ్యాంకు రెండు ప్రధాన చర్యలను చేపట్టింది... పనిచేయు సిబ్బంది సంఖ్యను కుదించడం, రెండవది కంప్యూటరీకరణ.

స్టేట్ బ్యాంకు 21 జూన్, 1806న కలకత్తా బ్యాంకు స్థాపన గావించగా, 21 జనవరి, 1809న బ్యాంక్ ఆఫ్ బెంగాల్ గా మార్పు చేశారు. 15 ఏప్రిల్, 1840న బ్యాంక్ ఆఫ్ బాంబే స్థాపన, 11 జూలై, 1843న బ్యాంక్ ఆఫ్ మద్రాస్ స్థాపన గావించారు. 27 జనవరి, 1921న మూడు బ్యాంకులను కలిపి ఇంపీరి యల్ బ్యాంకుగా మార్పు గావించారు. గోరేవాలా కమిటీ సిఫార్సు మేరకు ఇంపీరియల్ బ్యాంక్ 1955లో జాతీయం చేయబడింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా పేరు మార్చబడింది. 11 జూలై, 1955న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపన (జాతీయం చేయబడిన తొలి బ్యాంకు), 1959లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుబంధ బ్యాంకుల చట్టం జారీ కాగా 8 పూర్వపు రాష్ట్ర అనుబంధ బ్యాంకులను వాటి శాఖలను తన అధీనంలోకి తెచ్చుకుంది. 1980 కేరళలో బ్యాంక్ ఆఫ్ కొచ్చిన్ ఆర్థిక ఇబ్బందిలో ఉన్నప్పుడు దానిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విలీనం చేశారు. 29 జూన్, 2007న స్టేట్ బాంకులో ఉన్న మొత్తం రిజర్వ్ బ్యాంకు షేర్ హెూల్డింగ్ ను స్వాధీనం చేసుకుంది. భారతీయ స్టేట్ బ్యాంకుకు గతంలో 7 అనుబంధ బ్యాంకులు ఉండేవి. అవన్నీ సాధారణంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ... అనే పేరుతో ప్రారంభమై చివరన ఆయా బ్యాంకుల ప్రధాన స్థావరం ఉన్న నగరాల పేర్లతో అంతమౌతుంది. ఇవి 1959లో జాతీయం చేయడానికి ముందు ఆయా సంస్థాన రాజ్యాలకు చెందినవి. మొదటి పంచవర్ష ప్రణాళికలో గ్రామీణాభివృద్ధి లక్ష్యాన్ని సాధించుటకు ప్రభుత్వం ఈ బ్యాంకులన్నింటినీ కల్పి స్టేట్ బ్యాంక్ గా మార్పు చేసింది. ఈ బ్యాంకులన్నింటికీ కల్పి ఒకే లోగో ఉంటుంది. స్టేట్ బ్యాంక్ ను ఇవన్నీ మాతృ సంస్థగా పరిగణిస్తాయి. 2008 లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర, 2009 లో స్టేట్ బ్యాంక్ ఇండోర్ మాతృసంస్థ లో విలీనం అయ్యాయి. మిగిలిన 5 అనుబంధ బ్యాంకులు...

స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనూర్ %డ% జైపూర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాలా, స్టేట్ బ్యాంకు ఆఫ్ సౌరాష్ట్ర, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ట్రావెంకోర్ 2016 లో విలీనం అయ్యాయి. విదేశాలలో ...ఆస్ట్రేలియా, ఇజ్రాయెల్, ఆస్ట్రేలియా, బహరేన్, బంగ్లాదేశ్, బెల్జియం, కెనడా, దుబాయ్, ఫ్రాన్స్, జర్మనీ, హాంగ్‌కాంగ్, ఇజ్రాయెల్, జపాన్, చైనా, మాల్దీవులు, సింగపూర్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, ఓమన్, బహమాస్, ఇంగ్లాండు, అమెరికా లాంటి దేశాలలో ఎస్ బి ఐ సేవలు అందిస్తున్నది. విలీనం తర్వాత ఎస్ బి ఐ సంస్థ క్రింద ఇప్పుడు 23000 కంటే ఎక్కువ




శాఖలను, 2,70,000 కంటే ఎక్కువ మంది ఉద్యోగులను కలిగి ఉంది. ఎస్‌బీఐ డిపాజిట్ కూడా 26 లక్షల కోట్లకు పెరిగింది. ముంబై ప్రధాన కార్యాలయం ద్వారా? స్టేట్ బ్యాంకు 36 రాష్ట్రాలు/కేంద్రం పాలిత ప్రాంతాలలో 29236 శాఖలను కలిగి ఉంది. 63వేల ఎ టి ఎం ల సౌకర్యంతో 316,021.20 కోట్ల ఆదాయాన్ని కలిగి ఉంది. ప్రత్యక్షంగా నే గాక ఆన్ లైన్ ద్వారా సమర్థ వంతంగా సేవలను అందిస్తోంది. విలీనం ప్రపంచంలోనే అతిపెద్ద ఆస్తి పరిమాణం కలిగిన బ్యాంక్‌గా అవతరించడంలో సహాయ పడింది.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# భరత్ పూర్వ విద్యార్థికి ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ లో 55ర్యాంక్



మధిర జూన్ 1 (వుదయం ప్రతినిధి) ఎన్టీఆర్ జిల్లా రామిరెడ్డిపల్లికి చెందిన ఆలపాటి శ్రీనివాస రావు గారి కుమారుడు ఆలపాటిగోపీనాథ్ ఓసి క్యాటగిరిలో 55 వ ర్యాంకు సాధించి ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్ కు ఎన్నికయ్యాడు . త్వరలో ముస్సోరి మరియు డెహ్రాడూన్ లో ట్రైనింగ్ప్రా రంభమవుతుందని తెలిపారు. మధిర భరత్ విద్యానికేతన్ లో ఒకటి నుంచి 10వ తరగతి వరకు విద్యాభ్యాసం చేసి ఆల్ ఇండియా లెవెల్ ర్యాంకు సాధించినందుకు భరత్ విద్యా సంస్థల డైరెక్టర్ శీలంవెంకటరెడ్డి ప్రత్యేకంగా అభినందించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా గోపీనాథ్ ను అతని సోదరి భరత్, శీలం పుల్లారెడ్డి విద్యాసంస్థల్లో ర్యాంకర్ ఆలపాటి తేజ, వారి బావ పాటిబండ్ల సిధార్థ,పాఠశాల హెచ్ఎం జ్. కోటేశ్వరరావు, ఐఐటీ డీన్ కటికల రవీంద్ర రెడ్డి, కరెస్పాండంట్, శీలం విద్యాలతా మేడం అభినందనలు తెలియ జేశారు.

## భూధార్ ఉంటేనే కేంద్ర పథకాల వర్తింపు...

### ప్రశాంత్ కుమార్ పర్వతగిరి మండల వ్యవసాయ అధికారి...



పర్వతగిరి, జూన్ 01 ( వృదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ భూధార్ కార్డు ఉంటేనే వ్యవసాయ పరంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వర్తించను న్నాయి. ఆ మేరకు తప్పనిసరిగా భూధార్ గుర్తింపు కార్డు పొందాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు పర్వతగిరి మండలంలో వ్యవసాయ విస్తీర్ణాధికారులు రైతు వేదికలు, గ్రామాలకు వెళ్లి భూముల వివరాలను నమోదు చేస్తున్నారు. భూధార్ ఉంటేనే కేంద్ర పథకాల వర్తింపు పర్వతగిరి మండలం లో ఏఈఓ లు రైతుల భూముల వివరాలు సేకరిస్తున్నారు.ఆధార్ మాదిరిగా రైతులకు భూధార్ కార్డులు ఇవ్వడం జరుగుతుంది కావున రైతులందరూ సద్వినియోగం చేసుకోగలరని మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్ తెలిపారు.

# నాణ్యమైన విత్తనం లాభసాటి వ్యవసాయానికి సోపానంబి

### కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కోట శివకృష్ణ

బెల్లంపల్లి, జూన్1 (వుదయం ప్రతినిధి) ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ, తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో పంటల సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ వర్సిటీ ఈ సంవత్సరం 'నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం' అనే ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిందని, దానిలో భాగంగా గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తన పంపిణీ కార్యక్రమాన్ని ఎంపిక చేసిన రైతులకు కొద్ది మొత్తంలో పంపిణీ చేయబోతున్నామని కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కోట శివకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో వ్యవసాయ పరిశోధన



స్థానాల ద్వారా ఉత్పత్తి చేయబడిన నాణ్యమైన విత్తనాన్ని ఎంపిక చేయబడిన ముగ్గురు నుండి ఐదుగురు అభ్యుదయ రైతులకు అందజేయబడుతుందని, ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సూచన మేరకు జూన్ 2వ తేదీన ఈ వినూత్న కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించబడుతుందని తెలిపారు. ఈ నాణ్యమైన విత్తనాన్ని రైతులు సాగు చేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తియైన విత్తనాన్ని తోటి రైతు సోదరులకి తక్కువ ధరకే అందజేయాలని, ఎంపిక చేయబడిన రైతులకు విత్తనోత్పత్తి పై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారుల ద్వారా సలహాలు, సూచనలు ఇవ్వడం ద్వారా రానున్న రెండు మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామాన విత్తన స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం విత్తన భద్రతలో దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నదే ముఖ్య ఆశయమని తెలిపారు. కావున రైతు సోదరులు కార్యక్రమం ఉద్దేశ్యాన్ని గుర్తించి సహకరించాలని కోరుకున్నారు.

# వృద్ధులకు ప్రత్యేక వైద్య సేవలు...

### సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్



జగిత్యాల జూన్ 01(వృదయం ప్రతినిధి) వయో వృద్ధులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేలా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు చర్యలు చేపట్టడంపై తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు ఆదివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో వృద్ధులకు ప్రత్యేక వైద్య సేవల పై సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో 1లక్షా 8 వేల 396 మంది వయోవృద్ధులున్నారని తమ అసోసియేషన్ సర్వేలో తేలిందన్నారు అయితే వయోవృద్ధులు కుటుంబ సమస్యలతో పాటు వివిధ కారణాలతో ఒత్తిడులకు గురవుతున్నారని ఈ నేపథ్యంలో వారికి ఉపశమనం కలిగించడానికి తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.నర్సింహా రావు వినతిపత్రం పై ప్రభుత్వం స్పందించి ఒకే చోట వివిధ వ్యాధులకు చికిత్స అందేలా రాష్ట్రంలోని 34 ప్రభుత్వ భోదనాస్పత్రుల్లో వయోధికులకి చికిత్స వార్డులు ఏర్పాటు చేశారన్నారు ఈ వార్డుల్లో జనరల్ మెడిసిన్ సర్జరీ నేత్ర చెవి ముక్కు దంత గొంతు మానసిక నరాలకి సంబంధించిన దీర్ఘకాలిక వ్యాధులకి ఇన్ పేషంట్లుగా చికిత్స అందిస్తారని తెలిపారు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో వయోవృద్ధులకు ప్రత్యేక చికిత్స వార్డు ఏర్పాటు చేశారని వివరించారు ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కోశాధికారి వేల్ముల ప్రకాష్ రావు ఉపాధ్యక్షులు పి హన్మంత రెడ్డి ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి అశోక్ రావు నారాయణ నాయిని సంజీవ రావు కండ్లే గంగాదర్ పబ్బా శివానందం బి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ...

### ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల జూన్ 01(వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 29వ వార్డులో ఈద్గా వద్ద 15 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి దగ్గులమ్మ ఆలయం దగ్గర 21 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణ అభివృధి నా లక్ష్యం అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండతో జగిత్యాల సమగ్ర అభివృద్ధి కృషి చేస్తానన్నారు జగిత్యాల పట్టణంలో రహదారులు పార్కులు మార్కెట్ లు ఓపెన్ జిమ్ లు డివైడర్ లు విద్య వైద్యం అభివృద్ధి చేశానని



గాంధీనగర్ నుండి చలిగల్ వరకు 18 కోట్ల తో బ్లాక్ స్పాట్ రోడ్డు మంజూరు చేయడం జరిగిందన్నారు 29 వ వార్డులో దాదాపు 1 కోటి 50 లక్షలతో పనులు చేశానని 1 కిమీ మేర యావర్ రోడ్డు విస్తరణ చేపట్టామన్నారు త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు కేంద్ర మంత్రులను సైతం కలవడం జరిగిందని ముదిరాజ్ లు ముస్లింలు ఉండే ప్రాంతం ఐకమత్యంతో ఉండే ప్రాంతం 29వ వార్డు అన్నారు రానున్న రోజుల్లో పట్టణం అభివృద్ధి కి చేస్తానని రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం కావాలని అభివృద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన డిఈ వరుణ్ ఏఈ శరన్ మాజీ కౌన్సిలర్ పంబాల రాము బాలే శంకర్ దుమాల రాజ్ కుమార్ మాజీ కౌన్సిలర్ తోట మల్లికార్జున్ రజాక్ ముకీద్ కుసర్ పటేల్ జనపురం రాజేందర్ జంగిలి బాబు లింగం భీమయ్య పెద్దక్క నర్సవ్వ లచ్చక జయ రమ్య గంగు గిరి మహేష్ రవి శంకర్ రాజు మాజీ కౌన్సిలర్లు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఊర్కొండపేట విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు

### -ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పాలభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



ఊర్కొండ న్యూస్ 01 (వుదయం ప్రతినిధి) ఊర్కొండ : మండల పరిధిలోని ఊరుకొండ పేట గ్రామంలో నిరంతరం విద్యుత్ కోతలతో, గ్రామస్తులు, రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో అడిగిన వెంటనే విద్యుత్ సబ్ స్టేషన్ ను మంజూరు చేయించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి గారికి ఆదివారం గ్రామ బస్టాండ్ ఆవరణంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ సబ్ష్టేషన్ను మంజూరు చేయించినందుకు కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలియజేశారు.

# కొక్కిరాల సత్యపాల్ రావు కే ఐఎన్టీయూసీ సంపూర్ణ మద్దతు:

### రాష్ట్ర కనీస వేతనాల బోర్డు చెర్మన్, ఐఎన్ టీ యూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్



బెల్లంపల్లి, జూన్1 (వుదయం ప్రతినిధి) కాసిపేట మండలంలోని దేవాపూర్ ఓరియంట్ కర్మాగారం గుర్తింపు సంఘం ఎన్నికలో ఐఎన్ టి యూసీ సంపూర్ణ మద్దతు (ఓరియంట్ సిమెంట్ స్టాఫ్ %డ% వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ రి నెం 2131 )తమ అభ్యర్థిగా కొక్కిరాల సత్యపాల్ రావు బరిలో ఉంటున్నారని రాష్ట్ర కనీస వేతనాల బోర్డు చైర్మన్ ఐఎన్ టియూసీసెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో తన తండ్రి కూడా తమ అనుబంధ గుర్తింపు ఐన్టియూసి సంఘంతోనే స్వర్గీయ కొక్కిరాల రఘుపతి రావు విజయం సాధించారని గుర్తు చేశారు. తమ అనుబంధ సంఘం పూర్తిగా కొక్కిరాల సత్యపాల్ రావు కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ఆయన తెలిపారు.

## ఏఎస్ఐ కి తెలంగాణ పోలీసు సేవా పథకం



కోరుట్ల జూన్ 01(వుదయం ప్రతినిధి) కోరుట్ల పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న ఎం సత్తయ్య హోం మంత్రిత్వ శాఖ అందజేసే తెలంగాణ పోలీస్ సేవా పథకానికి ఎంపికయ్యారు పోలీసు విధుల నిర్వహణలో చక్కని ప్రతిభ చూపి విశిష్ట సేవలు అందించిన వారికి పోలీస్ సేవా పథకం అందిస్తున్నారు ఈ క్రమంలో కోరుట్ల పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న సత్తయ్య కు పోలీసు సేవా పథకం రావడంతో మెట్పల్లి డిఎస్పి అడ్లూరి రాములు కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ తోటి సిబ్బంది ఆయనను అభినందించారు

# ఉచిత నేత్ర వైద్య శిబిరం...

### ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల జూన్ 01(వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ పావని కంటి ఆసుపత్రిలో ఆపి రోటరీ క్లబ్ జగిత్యాల ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 19 మంది నిరుపేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఉచిత కంటి అద్దాలు మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ నాయకులు బిట్ల నర్సయ్య కూతురు రాజేష్ పరశురాం గౌడ్ యంఏ ఆరిఫ్ ఏనుగుల రాజు తదితరులు పాల్గొన్నారు

# పెట్రోల్ బంక్ ప్రారంభం...

### టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు



మెట్ పల్లి జూన్ 01 (వుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో పిట్టల వెంకటేష్ భారత్ పెట్రోల్ బంక్ రీఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించిన టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు తోపాటు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబొద్దీన్ పాషా కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొడిమ్యాల దీపక్ రాజ్ నియోజవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ అమ్ముల పవన్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్ మాజీ ఎంపిటిసి తిమ్మని రాములు వెంకటగిరి బైండ్ల శ్రీకాంత్ ఎండి జాఫర్ సల్ల సునీల్ తోగిటి నాగరాజు పరుశురాం ఆవుల రజినీకాంత్ కనుక దినేష్ రెబ్బాస్ మల్లేష్ రమేష్ మొగిలి రాజేందర్ నల్లపోతురాజు శ్రీకాంత్ జగన్ గుండాల సాగర్ గజ్జి రవి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# "ఆకారం గ్రామంలో" పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తుంగతుర్తి/ శాలిగౌరారం, జూన్ 1, (వుదయం ప్రతినిధి): నల్లగొండ జిల్లా,శాలిగౌరారం మండల పరిధిలోని ఆకారం గ్రామంలో 1999-2000 సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ (25 సంవత్సరాల) ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పూర్వ ఉపాధ్యాయులు గంటా వెంకట్ రెడ్డి ,కందాల జానకి రెడ్డి , కనకాచారి , రవీందర్ , వేంకటాచారి , ఫౌజియా మేడం, శోభ మేడం, కోటయ్య గార్లు ఈ కార్యక్రమానికి హాజరై వారి ఎంతో విలువైన అనుభవాలను మాతో పంచుకోవడం జరిగింది. పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా శాలువా, మెమోంటో తో ఘనంగా



సత్కరించారు. పూర్వ విద్యార్థులు అందరూ హాజరై చిన్ననాటి జ్ఞాపకాలను ఒకరికొకరు పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుక్కడపు శ్రీనివాసు, బడేటి రవి, మర్రిపల్లి సింహాద్రి,పెద్ది సైదులు, సుంకరి సైదులు, కుక్కడపు రవీందర్, వలిశేటి సైదులు, వలిశేటి సంపత్, శ్రీరంగం రవి, తీరుపారి రాంమూర్తి, నిమ్మనగోటి వెంకన్న, తిప్పని సైదులు,అక్కలి వెంకన్న, పొడిచేటి నాగరాజు, మర్రిపల్లి సైదులు, జిలకర సైదులు, గద్దపాటి అయిలయ్య, గోదాసు సత్యనారాయణ, ఆకారపు సురేష్, రావుల అంతయ్య, తొగరపెల్లి యాదగిరి,అంకిరెడ్డి ఉమా మహేశ్వరి, వలిశేటి కవిత,కారె సునిత, నల్లపు అనూష,శనిగ శోభ, అయితగోని సైదమ్మ, పడిగిమర్రి శ్రీ వాణి, సుంకరి ఆండాలు,అబ్బగోని రేణుక, తవిటి సవిత, ప్రజ్ఞపురం ధనమ్మ పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ రైతులకు మోదీ షాక్...

**క్రూడ్ ఆయిల్ దిగుమతి సుంకం భారీగా తగ్గించిన కేంద్రం...**
**27.5 శాతం నుంచి 17.5 శాతానికి తగ్గించిన వైనం**
**సుంకం తగ్గింపుతో ఆయిల్‌పామ్ రైతులకు తీవ్ర నష్టం...**
**టన్నుకు సుమారు 3-4వేల వరకు ధర తగ్గే అవకాశం**
**ఓ వైపు పామాయిల్ సాగు ప్రోత్సహించాలంటూనే**
**మరోవైపు రైతుల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం.....**

పర్వతగిరి, జూన్ 01 ( వృదయం ప్రతినిధి ): ఆయిల్‌పామ్ రైతులకు కేంద్రం షాకిచ్చింది. సుంకం తగ్గింపు రూపంలో వారి నెత్తిన పిడుగు వేసింది. ప్రస్తుతం 27.5 శాతంగా ఉన్న ముడి పామాయిల్ దిగుమతి సుంకాన్ని 10 శాతం తగ్గించింది. ఫలితంగా దేశంలోకి పామాయిల్‌తో పాటు ఇతర నూనెల దిగుమతులు పెరిగి, స్థానిక రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నదని ఉద్యాన నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. రైతుల ఇబ్బందులను పట్టించుకోకుండా సుంకాలను తగ్గించడంపై మండిపడుతున్నారు. క్రూడాయిల్ దిగుమతులపై గతంలో 5 శాతం సుంకం మాత్రమే ఉండటంతో దేశీయ ఆయిల్‌పామ్ రైతులు ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొన్నారు. దీంతో సుంకం పెంచాల్సిందేనంటూ రైతులతోపాటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సైతం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చాయి. దీంతో దిగొచ్చిన కేంద్ర ప్రభుత్వం ఆరు నెలల క్రితం సుంకాన్ని 5శాతం నుంచి 27.5 శాతానికి పెంచింది. తాజాగా, ఇప్పుడు 10 శాతం తగ్గించినందున, పర్వతగిరి మండలంలోని పర్వతగిరి, వడ్లకొండ, గోపనపల్లి, కొంకపాక, చౌటపల్లి, ఏనుగల్లు చింత నెక్కొండ,కల్లెడ,బూరుమడ్ల, అన్నారం గ్రామాల రైతులు ఆయిల్‌పామ్ తోటలు వేసిన వారు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

**ఆయిల్‌పామ్ రైతులపై కేంద్ర ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని...**



అవలంబిస్తున్నదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఓవైపు పామాయిల్ ఉత్పత్తిలో దేశం స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతో 'మిషన్ ఆయిల్‌పామ్' పేరుతో ప్రత్యేక పథకాన్ని అమలు చేస్తున్నది. ఇందులో భాగంగానే తెలంగాణ ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తున్నది. వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ సాగు చేయడం వల్ల అధిక ఆదాయం పొందవచ్చనే అవగాహనను రైతుల్లో కల్పిస్తున్నది. ఇందులో భాగంగానే 'మిషన్ ఆయిల్‌పామ్'లో భాగంగా పర్వతగిరి మండలంలో సుమారు 1200 ఎకరాలకు ఆయిల్‌పామ్ సాగు విస్తరించింది. ఈ పరిస్థితుల్లో కేంద్రం తీసుకున్న నిర్ణయం రైతులను ఆందోళనకు గురిచేస్తున్నది. క్రూడ్ ఆయిల్ దిగుమతులపై సుంకాన్ని తగ్గించడంతో వినియోగదారులకు స్వల్ప ఊరట లభించనుంది. ఇందులో భాగంగానే పామాయిల్ లీటర్ ప్యాకెట్‌పై రూ. 8 వరకు, సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్‌పై రూ. 10 వరకు ధర తగ్గే అవకాశం ఉన్నది.

## నేడు పర్వతగిరి మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యములో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరు కావాలని పిలుపిచ్చిన....

### ఎర్రబెల్లి రాజేశ్వరరావు పర్వతగిరి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు.....



పర్వతగిరి, జూన్ 01( వృదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా పర్వతగిరి మండల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ మండల టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జూన్ 02 రోజున ఉదయం 09.30 గం,,లకు అంబేద్కర్ సెంటర్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపబడును,ఈ సందర్భంగా జాతీయ జెండా,పార్టీ జెండా ఆవిష్కరించబడునని,కావున గ్రామపార్టీ అధ్యక్షా కార్యదర్శులు,మాజీసర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, పర్వతగిరి సొసైటీ అధ్యక్షులు,పార్టీ శ్రేణులు మో,,వారు సకాలములో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## జిల్లావ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

### నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట టౌన్ జూన్1(వుదయం ప్రతినిధి) శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్, జూన్ నెల 30 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే



విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ యాక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

## ఎమ్మెల్యే చే ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణీ



నారాయణపేట టౌన్ జూన్1(వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పేదవారికి సొంత ఇంటి కలను నిజం చేస్తూ పట్టణంలో వివిధ వార్డులలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో భాగంగా పట్టణానికి మంజూరైన 306 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక మెట్రో గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నారాయణపేట శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం.పర్ణిక రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డిలు ఇండ్ల మంజూరి అయినా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందిస్తారని నారాయణపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి.సలీం ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఇరవైరెండో వార్డ్ లోని దూల్ పేట గణేష్ మందిర్ దగ్గర ఇందిరమ్మ ఇంటి నిర్మాణం భూమి పూజ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఇండ్లు మంజూరు అయినా లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఇంటి ముట్టడి.

## సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేత



జూన్ 1 దమ్మపేట, (వుదయం ప్రతినిధి ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లోని గండిగులపల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఇంటి ముట్టడికి సిపిఐ పార్టీ పిలుపునివ్వడంతో ఆదివారం ఉదయం సుమారు వందమంది సిపిఐ పార్టీ సభ్యులు ముట్టడించి ఎమ్మెల్యేకు సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వటం జరిగింది,ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుంకిపాక ధర్మ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మండల కేంద్రానికి సమీపంలోని మల్లారం గ్రామ శివారులో సుమారు 120 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి గత ప్రభుత్వం వారికి అన్ని విధాల ఆదుకొని డబుల్ బెడ్రూమ్ ఇల్లు కరెంటు కల్పిస్తామని కాలం వెళ్ళబుచ్చింది , తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల రిత్య ప్రస్తుతం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఎమ్మెల్యేగా గెలవడంతో తమ సమస్యలకు పరిష్కారం జరుగుతుందని అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు సంతోషించారు కానీ ఎన్ని రోజులైనా పరిష్కారం లభించకపోవడంతో నివాసం ఉంటున్న కుటుంబాలు విష సర్పాల మధ్య తాగునీరు లేక సరైన రవాణా మార్గం లేక కరెంటు లేక చీకటి లో మగ్గి పోవటంతో ఓపిక నశించి న ప్రజలు ఆదివారం ఉదయం ఎమ్మెల్యే తో తమ సమస్యలను వివరించడం జరిగింది, సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంటనే రెండు మూడు రోజుల్లో రెవెన్యూ అధికారులను విచారణ నిమిత్తం నివాసం ఉంటున్న ప్రదేశానికి పంపిస్తానని అనంతరం విద్యుత్ రవాణా సౌకర్యం మరియు తాగునీరు అందేటట్లు చూస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శిలు బత్తుల సాయి, యార్లగడ్డ మణికంఠ దొంగ లక్ష్మీనారాయణ, ఎస్.కె జాన్ బి, నక్క నాగమణి, వీరస్వామి, వెంకన్న, రాము, బుల్లెమ్మ, కృష్ణవేణి,సోములు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి

## –నివాళులర్పించిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



హైదరాబాద్ జూన్ 01: (వుదయం ప్రతినిధి) సీనియర్ జర్నలిస్టు,పాత్రికేయం దినపత్రిక ఎడిటర్ పెంటూకర్ శ్రీనివాస్ అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. దాదాపు పాతికేళ్ళుగా జర్నలిస్టుగా వివిధ పత్రికల్లో పని చేసిన శ్రీనివాస్ గత కొంతకాలంగా సొంత పత్రికను నడుపుతున్నారు. శ్రీనివాస్ వయసు 54 సంవత్సరాలు. ఆయనకు భార్య, ఇద్దరు కూతుళ్లు. శ్రీనివాస్ కు మృతికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సంతాపం తెలియజేస్తూ నివాళులర్పించారు. ఆదివారం మల్కాజిగిరిలోని గౌతం నగర్ గల ఆయన నివాసం వద్ద శ్రీనివాస్ బౌతిక కాయంపై పుష్ప గుచ్చం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య శ్రీనివాస్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. జర్నలిస్టుగా ఎంతో నైపుణ్యంతో చురుగ్గా పనిచేస్తున్న శ్రీనివాస్ ఆరు నెలల క్రితం హఠాత్తుగా స్పృహ కోల్పోయి పడిపోయారు. రక్తహీనత కరణంగా శ్రీనివాస్ అనారోగ్యం క్షణించిందని, వైద్య చికిత్సలు చేయించినప్పటికీ ఆయన ఆరోగ్యం మెరుగుపడలేదని,నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గత రాత్రి చనిపోయారని కుటుంబసభ్యులు చెప్పారు. జర్నలిజమే ఊపిరిగా అదే వృత్తిని నమ్ముకుని దాదాపు పాతిళ్లుగా వివిధ పత్రికల్లో పని చేసి, ప్రస్తుతం తన సొంత పత్రిక 'పాత్రికేయం' దిన పత్రికను నడుపుతున్నారు. శ్రీనివాస్ అనారోగ్యానికి గురై చనిపోవడం బాధాకరమని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పేర్కొన్నారు. పాతికేళ్ళుగా కలాన్ని నమ్ముకొని జర్నలిస్టుగానే కొనసాగిన శ్రీనివాస్ జీవితంల అనేక కష్టాలమయం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తన వృత్తిని, సొంత పత్రికను నిరంతరంగా కొనసాగిస్తూ సమాజానికి సేవలందించారని మామిడి సోమయ్య తెలిపారు. శ్రీనివాస్ అకాల మరణం చాలా బాధాకరని పేర్కొంటూ, ఆయన మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మామిడి సోమయ్యతో పాటు జర్నలిస్టులు పద్మారావు,యువశక్తి కృష్ణారెడ్డి, న్యూస్ భూమ్ మూర్తి, తెలుగు భావుట సత్యం, జగదీశ్వర్ రెడ్డి తదితరులు శ్రీనివాస్ బౌతిక కాయానికి నివాళులర్పించారు.లి శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి పాతికేళ్ళుగా జర్నలిస్టుగా పని చేసి అనారోగ్యంతో చనిపోయిన శ్రీనివాస్ కుటుంబ ఆర్థిక పరిస్థితి దయనీయమని, అతని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య కోరారు. చాలాకాలం వివిధ పత్రికల్లో పని చేసి సొంత పత్రికను నడుపుతున్న శ్రీనివాస్ ఇన్నేళ్ళు ఏమీ సంపాదించుకోలేదని, పైగా పత్రిక నిర్వహణ కోసం తన సొంతింటిని అమ్ముకుని అద్దె ఇంట్లో ఉంటున్నారని తెలిపారు. సమాజం కోసం జర్నలిస్టుగా అంకిత భావంతో పని చేసిన శ్రీనివాస్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని ఆయన కోరారు.

# శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన కురువెళ్ల కృష్ణ



మధిర జూన్ 1 (వుదయం ప్రతినిధి) :మధిర మున్సిపాలిటీ పరిధిలో గల శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులుగా ఆదివారం నాడు ఏకగ్రీవంగా కురువెళ్ల కృష్ణ ని ఎన్నుకోవడం జరిగింది. గత నాలుగు సంవత్సరాల నుంచి కూడా ఎన్నో రకాలుగా కళ్యాణమండపంను తీర్చిదిద్ది, వలు అభివృద్ధి కార్యక్రమాలను చేస్తూ, పాత బకాయిలను తీరుస్తూ, కళ్యాణ మండపాన్ని అభివృద్ధి చేసిన కురువెళ్ళ కృష్ణకు పలువురు ఆర్యవైశ్యలు మద్దతు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండవ అధ్యక్షుడిగా కురువెళ్ళ కృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం వలన కళ్యాణ మండపం అభివృద్ధి చెందుతుందని ఆర్యవైశ్యులు పేర్కొన్నారు. అలాగే పలు ఆర్యవైశ్యలు, మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘాలు, వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్, పలు సంఘాల ఆర్యవైశ్యలు అధ్యక్షులు అయిన కురువెళ్ళ కృష్ణ కి అభినందనలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మధిర పట్టణ మండల ఆర్యవైశ్యులు రంగా వెంకటేశ్వర్లు, ఇరుకుళ్ళ లక్ష్మీనరసింహారావు, వనమా సూరి, రంగా హనుమంతరావు, మిరియాల వెంకటరమణ గుప్తా, చారు గుండ్ల నరసింహమూర్తి, వనమా కిరణ్ కుమార్, ఇరుకుళ్ళ సురేష్, పల్లపోతు వెంకటేశ్వరావు, రంగా అప్పారావు,కుంచం కృష్ణారావు, కుంచం మల్లేశ్వరి, పల్ల పోతు ప్రసాదరావు, మహంకాళి వెంకట శ్రీనివాస రావు, కాజా శ్రీనివాసరావు, మైలవరపు వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రధాన కార్యదర్శి నాళ్ళ శ్రీనివాసరావు వలువురు ఆర్యవైశ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు

# మున్నూరు కాపుల వనభోజనం... ఆత్మీయ సమ్మేళనం



మెట్ పల్లి జూన్ 01(వుదయం విలేఖరి) ప్రతి యేటా గోల్ హనుమాన్ మున్నూరు కాపు పటేల్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే పోచమ్మ పండుగ వనభోజనాలను సంఘ సభ్యులు నిర్వహించుకున్నారు ఉదయం మీకు జామున సభ్యులందరూ డప్పు చప్పులతో పోచమ్మ తల్లి వద్దకు ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లి బోనం సమర్పించి గ్రామ ప్రజలందరూ చల్లగా ఉండాలని పాడిపంటలు బాగా పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని వేడుకున్నారు సభ్యులందరూ పిల్లాపాపలు కుటుంబ సభ్యులందరూ ఒక దగ్గరకు చేరి పూజలు చేసి సామూహిక భోజనాలు చేసి ఆడి పాడారు ఈకార్యక్రమంలో సంఘ సభ్యులందరూ కుటుంబ సభ్యులతో సహా పాల్గొన్నారు

# దండబత్తుల వారి నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో

## పాల్గొన్న ఎమ్మెల్యే జారే



జూన్ 1 అశ్వరావుపేట,(వుదయం ప్రతినిధి): అశ్వారావుపేట మండలం అశ్వరావుపేట మున్సిపాలిటీ లో , దండబత్తుల రమేష్ అంజిత దంపతుల కుమార్తె మోక్షితసాయి నూతన వస్త్రాలంకరణ వేడుకలలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి, మొద్దులగూడెం ఏకుల పోతమ్మ గుడివద్ద జాలిపతి మోహన్ రావు మనవడు,మనవరాలు నూతన వస్త్రాలంకరణ వేడుకలలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ కూలీలకు మంత్రి తుమ్మల తీపి కబురు



జూన్ 1 దమ్మపేట, (వుదయం ప్రతినిధి ): పామాయిల్ ఫైబర్ హార్వెస్టర్స్ కు 50% రాయితీ హార్టికల్చర్ ద్వారా దరఖాస్తు చేయాలన్న మంత్రి పామాయిల్ కూలీలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు తీపి కబురు అందించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలానికి చెందిన పామాయిల్ కూలీలు ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గండుగులపల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. పామాయిల్ గెలలు కోసేందుకు అవసరమైన ఫైబర్ హార్వెస్టర్ గడల కోసం విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సానుకూలంగా స్పందిస్తూ హార్టికల్చర్ శాఖ ద్వారా దరఖాస్తు చేస్తే 50 శాతం రాయితీపై గడలు(పామాయిల్ ఫైబర్ హార్వెస్టర్స్) అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పామాయిల్ కూలీలు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ వైస్ ఛైర్మన్ కొయ్యల అచ్యుతరావు, కాసాని నాగప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా వాణి రద్దు.

జగిత్యాల జూన్ 01(వుదయం ప్రతినిధి) జగిత్యాల కలెక్టరేట్ లో తేదీ 2 6 2025 సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని విజ్ఞప్తి చేశారు తెలంగాణ ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించుటకు ప్రభుత్వ ఆదేశంలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో వెల్లడించారు

# డాక్టర్ రాంబాబు లేని లోటు పూడ్చలేనిది

## బిజెపి వి హెచ్ పి నాయకులు



నారాయణపేటటౌన్ జూన్1(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా వి ఎచ్ పి అధ్యక్షుడు డాక్టర్ రాంబాబు లేని లోటు పూడ్చలేనిదని బిజెపి,వి ఎచ్ పి నాయకులు పేర్కొన్నారు.డాక్టర్ రాంబాబు దశదిన ఖర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా కోశాధికారి సిద్ధి వెంకట్ రాములు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ రాంబాబు మృతితో హైందవ సమాజం పెద్దదిక్కు కోల్పోయిందని అన్నారు. అనతి కాలంలోనే రాంబాబు హైందవ సమాజం జాగృతి కోసం ఎంతో కృషి చేశారని అన్నారు.ఆయన ఆశయా లను కొనసాగించాలని పిలుపు నిచ్చారు.కుటుంబ సభ్యులకు దైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో వి ఎచ్ పి నేత కన్న శివకుమార్, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు కృష్ణ,మాజీ కౌన్సిలర్ గోపాల్ యాదవ్, ప్రభంజన్, మోహన్,హన్మంతు,రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ డి ఏ లు ప్రకటించాలి



నారాయణపేటటౌన్ జూన్1(వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభ సందర్భంగా ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న కరువు భత్యం (డిఏ) ప్రభుత్వం ప్రకటించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేర్ కృష్ణారెడ్డి,నరసింహ డిమాండ్ చేశారు.గతంలో ఎన్నడు లేని విధంగా ఇప్పటికే ఐదు డిఏలు పెండింగ్ లో ఉన్నాయని తెలియజేశారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగుల డిఏ ప్రకటించాలని వారు ఈ సందర్భంగా కోరారు

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేటటౌన్ జూన్1(వుదయం ప్రతినిధి) ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమము రెండవ తేదీనాడు రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.జూన్ 2 న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నందున, సోమవారం నిర్వహించవలసిన ప్రజావాణి కార్యక్రమమును రద్దు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

# పోలీస్ శాఖలో విశేష సేవ అందించిన పోలీస్ అధికారులకు పథకాలు.

## రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలీస్ పథకాలను అందుకున్న జిల్లా పోలీసులు...
## పోలీస్ పథకాలకు ఎంపికైన పోలీసులకు అభినందనలు...
## జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్



జగిత్యాల జూన్ 01(వుదయం ప్రతినిధి) పోలీస్ శాఖ లో విశేషమైన సేవలు అందించినందుకు రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలీస్ పథకాలకు ఎంపికైన పోలీసు సిబ్బందిని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అభినందించారు విధి నిర్వహణలో భాగంగా కష్టించి పనిచేసే వారికి గుర్తింపు వస్తుందన్నారు రానున్న రోజుల్లో కూడా ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించి విధి నిర్వహణలో నిజాయితీని కనబరుస్తూ మరెన్నో పథకాలు అందుకోవాలని ఆకాంక్షించారు లిఉత్తమ సేవా పథకాలకు ఎంపికైన పోలీసులులి జగిత్యాల జిల్లా ఆర్మ్డ్ రిజరు ఏఆర్ ఎస్ఐ రామస్వామి జగిత్యాల జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఏ ఎస్ ఐ శ్రీనివాస్ లో ఉత్తమ సేవా పథకాలకు ఎంపికయ్యారు లిసేవా పథకాలకు ఎంపికైన పోలీసులులిమెట్పల్లి పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐలుగా విధులు నిర్వహిస్తున్న ఎండి జమీల్ అహ్మద్ జి నర్సింహారెడ్డి జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న ఎస్ బిక్షపతి కోరుట్ల పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎం సత్తయ్య జగిత్యాల జిల్లా ఆర్మ్డ్ రిజర్వు ఏఆర్ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎస్ శ్రీనివాస్ మల్యాల పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సీఎం మల్లారెడ్డి కథలాపూర్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్లుగా విధులు నిర్వహిస్తున్న నీల్యానాయక్ డి శ్రీనివాస్ మల్యాల పోలీస్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న జి రవి మేడిపల్లి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ ఇలియాస్ అహ్మద్ జగిత్యాల ఆర్మ్డ్ రిజర్వ్ ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్ నాగన్న జి మల్లారెడ్డి గొల్లపల్లి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కే రాజమౌళి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్ మనోభా మెట్పల్లి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బి ప్రకాష్ లు సేవా పథకాలకు ఎంపికయ్యారు

# విచ్చలవిడిగా మట్టి మాఫియా మౌనం పాటిస్తున్న అధికార యంత్రాంగం



పెద్దపల్లి జిల్లా:జూన్ 1,(వుదయం): కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామ చెరువు లో నుంచి మట్టిని తవ్వి తరలిస్తున్న మట్టి మాఫియా తిరుగులేని రీతిలో బీభత్సం సృష్టిస్తోంది. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు ట్రాక్టర్లు, లారీలు మట్టిని తరలిస్తున్నాయి. ఈ కార్యకలాపాలపై మైనింగ్ అధికారులు, మరియు రెవెన్యూ తాసిల్దార్ అధికారులు మౌనం వీడకుండా ఉండటంపై స్థానికుల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.స్థానికుల సమాచారం ప్రకారం, ఈ మాఫియాను సుమారు 15 మంది కలసి నడుపుతున్నారు. గ్రామస్తులు మట్టి తరలింపును అడ్డుకునే యత్నం. పర్మిషన్ ఉంది సరే
“ఒక్కో ట్రిప్పుకు రూ. 2,700 వసూలు చేస్తున్నారు. కానీ ఇది ఏ వాహనాని కి సంబంధించింది? 25, 30, 40, టన్నుల లారీకా? ఏ లారీకి? 12 టైర్ల 16 టైర్ల 18 టైర్ల వాహనమా? ఈ విషయంలో అధికారుల వద్ద ఎలాంటి స్పష్టత లేదు. రెవెన్యూ, మైనింగ్, పోలీస్ శాఖలు చూస్తూ ఉండిపోవడాన్ని బట్టి, మామూలు మత్తులో మునిగి పోయారా అన్న అనుమానం కలుగుతోంది,” అని ప్రజలు మందు పడుతున్నారు.ఇక, ఇంటి నిర్మాణం కోసం కొంత మట్టి తీసుకెళితే మైనింగ్ అధికారులు, తహసీల్దార్, ఆర్,ఐ,లు కలెక్టర్ ఆదేశాలంటూ వచ్చి ప్రజలను బెదిరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటుక తయారీ పరిశ్రమల్లో మైనర్ కూలీలను దాదాపు బానిసలుగా పని చేస్తున్నారు. వారికి మరుగుదొడ్లు, శుద్ధమైన త్రాగునీరు, సురక్షిత పని వాతావరణం వంటి ప్రాథమిక సౌకర్యాలు అందడం లేదు.అధికారుల నిర్లక్ష్యం, ప్రభుత్వ వ్యవస్థల మౌన స్పందనలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. స్థానికులు ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.


# పేదింటి యువతి పెళ్లికి ఆర్థిక సాయం అందించిన గాయత్రి ఫౌండేషన్



బెల్లంపల్లి, జూన్1 వుదయం ప్రతినిది) బెల్లంపల్లి మండలం చాకేపల్లి గ్రామానికి చెందిన ఇప్ప భూమక్క నరసయ్య ల కూతురు రోజా వివాహం సందర్భంగా ఆ పేదింటి యువతి పెళ్లికి గాయత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంబాల నర్సయ్య క్వింటాలు సన్నబియ్యం అందించి సేవాగుణం చాటుకున్నారు. గాయత్రి ఫౌండేషన్ సేవలను అభినందిస్తూ భూమక్క లక్షయ్య కుటుంబ సభ్యులతో పాటు పలువురు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాజేశ్వరి , కంబాల రామచందర్, కంబాల మల్లేష్, కంబాల చందు తదితరులు పాల్గొంటారు

# ఖఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున వెంటనే రైతుల బ్యాంకు ఖాతాలలో రైతు భరోసా డబ్బులు జమ చేయాలి.

## జూన్ 3 వ తేదీన కలెక్టర్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి...
## రైతు సంఘం మండల నాయకులు పోడేటి దయాకర్..



పర్వతగిరి, జూన్ 01 ( వృదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో మండల రైతు సంఘం నాయకులు పోడేటి.దయాకర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున వెంటనే రైతుల బ్యాంకు ఖాతాలలో రైతు భరోసా డబ్బులు జమ చేయాలని జూన్ మూడవ తేదీన కలెక్టర్ ముందు జరిగే ధర్నాను జయప్రదం రైతులు చేయులని పిలుపునిచ్చారు రైతాంగం యెడల రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్య ధరణితో వ్యవహరిస్తున్నదని అన్నారు ఎన్నికలకు ముందు ఎకరానికి 15,000 రూపాయలు రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి దానిని 12 వేల కుదించి గత సంవత్సరం ఖరీఫ్ సీజన్ డబ్బులు జమ చేయకపోవడమే కాక రబ్బీ డబ్బులు సీజన్లో కూడా డబ్బులు రైతులకు పూర్తిస్థాయిలో జమ చేయలేదని విమర్శించారు గత సంవత్సరం జిల్లాలో277,484 ఎకరాలు సాగుచేసిన 1,63,831 మంది రైతులు రైతు భరోసా కు అర్హులుగాగుర్తించగా వారికి 166,49,04,,000 జమ చేయాలి కానీ 2,02,316 ఎకరాలు సాగుచేసిన 1,41,362 మంది రైతులకు మాత్రమే 121,39,00,000 రూపాయలు మాత్రమే జమ చేసినారు ఇంకా 75,168 ఎకరాలు సాగుచేసిన 22 వేల 469 రైతులకు ఇప్పటికీ జమ కాలేదు ఈ సంవత్సరం నైరుతి పవనాలు ముందే రావడంతో రైతులు విత్తనాలు వేసే కార్యక్రమం ప్రారంభించారు రైతులు విత్తనాలకు ఇతర పెట్టుబడులకు ఉపయోగపడే విధంగా ఇంతకుముందు రైతుబంధు రైతుల అకౌంట్లో ముందే జమ అయ్యేది కానీ రాష్ట్ర ప్రభుత్వం నేటి కూడా రైతు భరోసా గురించి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లుగా కనిపించడం లేదు కావున వెంటనే రైతు భరోసా డబ్బులు రైతుల బ్యాంకు అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు రైతుల ఏడల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్న ప్రభుత్వం తన పద్ధతి మార్చుకోవాలని రైతాంగానికి ఎలాంటి ఆంక్షలు లేకుండా మిగతా వారి కూడా రెండు లక్షలావరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా పంటలకు బోనసిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారు కానీ ఒక సన్నధాన్యానికి మాత్రమే కొంతమంది రైతులకు బోనస్ గత సంవత్సరం ఇచ్చినారు అదేవిధంగా ప్రతి మొక్కజొన్న లాంటి పంటలకు బోనస్ ఇస్తామని చెప్పిన హామీని మర్చిపోయినట్లుగా కనిపిస్తుంది ప్రభుత్వం రైతాంగం ఎడల తన విధానాన్ని సమీక్షించుకొని రైతులకు ఇచ్చిన మొత్తం హామీలను నేటికైనా అమలు చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మాదాసి ఆకు జిల్లా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీ పై సీఎం ప్రకటన చెయ్యాలి: కునూరు సంజయ్ దాస్ గౌడ్



నల్గొండ జూన్ 01(వుదయం ప్రతినిధి): రేపు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉ ద్యమకారులకు ఎన్నికల హామీల భాగంలో ఇచ్చిన వాగ్దానాలను ఎప్పటి వరకుఅమలు చేస్తారో స్పష్టమైన ప్రకటన ను చేయాలని రాష్ట్ర తెలంగాణ మలిదశ ఉ ద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా అది కార్యరూపం రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలలో తెలంగాణ అమరవీర కుటుంబాలకు,ఉద్యమకారులకు ప్రత్యేక కోటా ఏర్పాటు చేయాలని సందర్భంగా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ కుటుంబాలకు, తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడి కేసులు నమోదయి జైలు జీవితం గడిపిన ఉద్యమకారులకు ప్రత్యేక రాష్ట్ర సాధాకులుగా, పోరాట యోధులుగా గుర్తించి పదివేల రూపాయల పెన్షన్ ఇచ్చేటట్టు రేపు జరిగే ఆవిర్భావ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేయాలని తెలంగాణ ఉద్యమకారులు తరఫున డిమాండ్ చేస్తున్నాం.

# కొక్కిరాల సత్యపాల్ రావు కే ఐఎన్టీ యూసీ సంపూర్ణ మద్దతు

## రాష్ట్ర కనీస వేతనాల బోర్డు చెర్మన్ ఐఎన్ టీ యూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్



కాసిపేట జూన్ 1 (వుదయం విలేకరి) కాసిపేట మండలంలోని దేవాపూర్ ఓరియంట్ కర్మాగారం గుర్తింపు సంఘం ఎన్నికలో ఐఎన్ టి యూసీ సంపూర్ణ మద్దతు (ఓరియంట్ సిమెంట్ స్టాఫ్ %ఢ% వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ రి నెం 2131 )తమ అభ్యర్థిగా కొక్కిరాల సత్యపాల్ రావు బరిలో ఉ ంటున్నారని రాష్ట్ర కనీస వేతనాల బోర్డు చైర్మన్ ఐఎన్ టియూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో తన తండ్రి కూడా తమ అనుబంధ గుర్తింపు ఐన్టియూసి సంఘంతోనే స్వర్గీయ కొక్కిరాల రఘుపతి రావు విజయం సాధించారని గుర్తు చేశారు. తమ అనుబంధ సంఘం పూర్తిగా కొక్కిరాల సత్యపాల్ రావు కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ఆయన తెలిపారు.

# విద్యార్థినులకు నైపుణ్యాలను నేర్పించడం కళాశాల ఉద్దేశం

## – ప్రొఫెసర్ చంద్ర మౌళి



హనుమకొండ, జూన్ 01(వుదయం జిల్లా ప్రతినిధి) : పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండలో ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి చంద్రమౌళి మాట్లాడుతూ దోస్త్ 2025 డిగ్రీ అడ్మిషన్స్ కు సంబంధించి మొదటి విడతలో సీటు పొందిన విద్యార్థులు జూన్ 6వ తారీకు లోపు ప్రతి ఒక్కరూ విధిగా సెల్ఫ్ రిపోర్ట్ చేయవలసిందిగా కోరడం జరిగింది. రెండవ విడతలో అప్లికేషన్ పెట్టుకోవాలనుకునే విద్యార్థులకు చివరి తేదీ 8 జూన్ అని తెలుపడం జరిగింది. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించినటువంటి విద్యార్థులు డిగ్రీలో అడ్మిషన్ పొందాలి అంటే తప్పనిసరిగా దోస్తు ద్వారానే అడ్మిషన్ తీసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది.

పింగిళి ప్రభుత్వ కళాశాల (అటానమస్) ముఖ్యంగా రాష్ట్రంలో విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న కళాశాలలో పింగిళి కళాశాల హనుమకొండ ఒకటి. అంతేకాక ప్రస్తుత కాలానికి అనుగుణంగా ఉండే కొత్త కోర్స్ లను కూడా ఈ సంవత్సరం కళాశాలలో ప్రవేశపెట్టడం జరిగింది. కళాశాలలో అన్ని అర్హతలు ఉన్నటువంటి అధ్యాపకులచే బోధన జరుగుతుంది. కళాశాలలో, , ఎన్ సి సి, ఎన్ యస్ యస్, స్పోర్ట్స్ మరియు అన్ని రంగాలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. విద్యార్థినులకు నైపుణ్యాలను నేర్పించడం కళాశాల యొక్కా ముఖ్య ఉద్దేశం. కాబట్టి ఇంటర్ పాస్ అయినా ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాల్సిందిగా ప్రిన్సిపల్ కోరారు.

# కొక్కిరాల సత్య పాల్ రావు మద్దతుగా దేవాపూర్ లో భారీ బైక్ ర్యాలీ



బెల్లంపల్లి, మే1 (వుదయం ప్రతినిధి) దేవపూర్ సిమెంట్ కంపెనీ లో జరగబోయే యూనియన్ ఎన్నికల్లో కొక్కిరాల సత్య పాల్ రావు చిట్టిబాబు యూనియన్ కీ మద్దతుగా పార్టీలకు అతీతంగా కార్మికులు, ఆదివాసీ సోదరులు తెలంగాణ ఓరియంట్ స్టాఫ్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రిజిస్ట్రేషన్ నంబర్ 0090-005-డీసీల్ – ఏడిబి అధ్యక్షులు కాల్వ సతీష్ రెడ్డి ఓరియంట్ సిమెంట్ కంపెనీ కార్మిక నాయకులు బొల్లు రమణ రెడ్డి గారు గ్రామ పటేల్స్, ఆదివాసీ సంఘాల నాయకులు ముందుగా దేవాపూర్ లోని కొమరం విగ్రహానికి పూలమాలలు సమర్పించి భారీ ఎత్తున బైక్ ర్యాలీ ఓసీసీ కాలనీ, నట్టు పటేల్ గూడెం, అచ్యుత్ రావు గూడెం, పెద్దగూడెం, గొల్లవాడ, రాంపూర్, పిసి రోడ్, మద్దిమడ, గ్రామాల్లో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ లో కార్మికులు, కార్యకర్తలు వివిధ కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే



లక్సెట్టిపేట, జూన్ 01 (వుదయం ప్రతినిధి): ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆదివారం ఎస్ పి ఆర్ ఫంక్షన్ హాల్ లో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నిరుపేదల కళ్ళల్లో ఆనందం చూడడం ప్రజా సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను విడతల వారిగ ఎంపిక చేస్తున్నామన్నారు. ప్రతీ ఒక్క అర్హులైన లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే భాద్యత నాది , ఎవరూ కూడ ఆధర్య పడవద్దు అన్నారు. కార్యకర్తలు అంతా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అసలైన లబ్ధిదారులకు చేరేలా కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కూమర్, పూర్ణచేందర్ రావు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, పట్టణ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి ఆరిఫ్, మండల అధ్యక్షులు పింగళి రమేష్, మాజీ కౌన్సిలర్ రాందేని వెంకటేష్, నవాబ్ ఖాన్, గుత్తికొండ శ్రీధర్, సయ్యద్ హాజీ, బొప్పు సుమన్, వెంకటే స్వామి గౌడ్, బుద్దె దేవా, అమీర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 3 నుంచి మండలంలో భూ భారతి రెవిన్యూ సదస్సులు



మధిర, జూన్ 1 (వుదయం ప్రతినిధి) జూన్ 3 నుంచి 18వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు జరుగుతాయని ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి కొత్త ఆర్వోఆర్ 2025 చట్టం అమలులో భాగంగా ఈ నెల 3 నుంచి 24 వరకు గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నాము. గ్రామాల వారిగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ సదస్సులు జరుగుతాయి. రెవిన్యూశాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ సదస్సులలో రైతుల తమ భూ సమస్యలను దరఖాస్తుల రూపంలో రెవిన్యూ అధికారులకు నేరుగా అందించాలి. సమస్యలను విచారించి, వాటిని ఆన్లైన్ లో నమోదు చేసి ఖచ్చితమైన సమచారాన్ని ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో సాదాబైనామాలు పరిష్కరించేందుకు, 2014 జూన్ 2కు ముందు భూమిని కొనుగోలు చేసి, 2020 అక్టోబర్ 12 నుంచి 2020 నవంబర్ 10 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారి అభ్యర్థనలకు ఈ సదస్సుల్లో పరిష్కారం లభించనుంది. భూ సరిహద్దు, విస్తీర్ణ మార్పులు, పేర్ల సవరణలు చేయించుకునేందుకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. రెవిన్యూ సదస్సుల వివరాలు ఈ దిగువ తెలిపిన విధంగా మండలంలోని ఆయా గ్రామాల రైతువేధికల్లో,పంచాయితీ కార్యాలయాల్లో నిర్వహించబడును. జూన్ 3న జలిముడి,మల్లారం.రొంపిమళ్ల.

జూన్ 4 న ఎండపల్లి, సిరిపురం

జూన్ 5న వంగవీటి,మునగాల

జూన్ 6 న ఆత్కూర్, మాటూరు

జూన్ 9 న నాగవరప్పాడు, సిద్దినేనిగూడెం, జూన్ 10 న నక్కల గర్బు, దిగుడుపాడు,జూన్ 11 న మధిర, ఇల్లెందులపాడుజూన్ 12 న తొండల గోపవరం , తోర్లపాడు,జూన్ 13 న అంబారుపేట, నిదానపురం,జూన్ 16 న,రాయపట్నం, ఇల్లూరు,జూన్ 17 న,చిలుకూరు,ఖమ్మంపాడు జూన్ 18 న మడుపల్లి, దెందుకూరు. ఈ విషయాన్ని గమనించి రైతులు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోగలరు అని మధిర తాహసిల్దార్ కార్యాలయం నందు ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాహసిల్దార్ రాళ్లబండి రాంబాబు విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

# కొత్తగూడెం ఏరియా జికేఓసి లో ఘనంగా వన మహోత్సవము

**వన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటిన సింగరేణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం (ఐఆర్ఎస్)**

**జలసింధువు నీటి బిందువు నూతన కార్యక్రమాన్ని ప్రారంభించిన చైర్మన్ బలరాం నాయక్ (ఐఆర్ఎస్)**



భద్రాద్రి కొత్తగూడెం జూన్ 01 ( వుదయం ప్రతినిధి ):సింగరేణి వ్యాప్తంగా తలపెట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా జూన్ 1 ఆదివారం కొత్తగూడెం ఏరియా లోని జికేఓసిలో గల దంప్ యార్డ్ పై వనమహోత్సవం వైబోవంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి సంస్థ చైర్మన్ %ఢ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం (ఐఆర్ఎస్) పాల్గొన్నారు. ముందుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు వారికి పుష్పగుచ్చాన్ని ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ మొక్కలు నాటడంలో ముందు వరుసలో ఉంటుందని బొగ్గు ఉత్పత్తిలో భాగంగా సింగరేణి సంస్థ తప్పక మొక్కలు/చెట్లను నాటాలని అలాగే చుట్టుపక్కల ప్రభావిత ప్రాంతాల వారికి కూడా మొక్కలను నాటి వాటిని పరిరక్షించేలా ప్రోత్సహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వారు ఇప్పటివరకు 19,000 పైచిలుకు మొక్కలను నాటడం జరిగిందని ఈ కార్యక్రమంలో 300 మొక్కలను నాటుతానని తెలియజేశారు. ప్రతి ఉద్యోగి మొక్కను నాటడం బాధ్యతగా స్వీకరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం వలన వాతావరణ సమతుల్యమై ప్రకృతి విపత్తులు సంభవించకుండా ఉంటాయని తెలియజేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ వనమహోత్సవములో భాగంగా కొత్తగూడెం ఏరియా కు నిర్దేశించిన 85 హెక్టార్లలో 3.5లక్షల మొక్కలు నాటాడానికి ప్రణాళికలు చేస్తున్నామని,దానిలో భాగముగా ఆదివారం ఓసి నందు 01 హెక్టార్లలో దాదాపు 500 మొక్కల మొక్కలను నాటడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం చైర్మన్ నూతనంగా ప్రారంభించిన జల సిందువు– నీటి బిందువు కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం ఏరియాకు ఎనిమిది కుంట చెరువులను తీయాలని నిర్దేశించారు, అందులో భాగంగా ఆ నిర్మాణ పనులు అన్ని పూర్తయ్యాయని జిఎం తెలియజేశారు, జీకే ఓసి లోని నిర్మించిన కుంటచెరువుని చైర్మన్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు డైరెక్టర్ ఆపరేషన్ ఎల్.వి సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ ఆన్ ప్లానింగ్ అండ్ పా కొప్పుల వెంకటేశ్వర్లు, ఫారెస్ట్రీ అండ్ ఎన్విరాన్మెంట్ అడ్వైజర్ మోహన్ చంద్ర పర్జిన్, కొత్తగూడెం ఏరియా జిఎం ఎం షాలెం రాజు, జిఎం ఎన్విరాన్మెంట్ బి సైదులు, ప్రాజెక్ట్ ఆఫీసర్ జీకే ఓ సి ఎం శ్రీ రమేష్, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, కొత్తగూడెం ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి జే గట్టయ్య, కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కొత్తగూడం ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు ఎం వి నరసింహారావు, ఎస్ఓ టు జిఎం జీవి కోటి రెడ్డి,ఏజిఎం (సివిల్) సి హెచ్. రామకృష్ణ, ఏజిఎం ( ఫైనాన్స్) కె. హన సుమలత, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్. యోహాన్, ఎన్ ఓ ఎం ఎన్విరాన్మెంట్ టి.సత్యనారాయణ, ఫారెస్ట్ మేనేజర్ హరినారాయణ, జికేఓసి మేనేజర్ రామచంద్ర మురళి, ఐటి మేనేజర్ శేషశ్రీ, జికేఓసి అధికారులు, ఇతర నాయకులు , సూపర్వైసర్లు, ఉ ద్యోగులు, ఎస్ఎన్పిసి సిబ్బంది డిఎల్ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్ మునీ ర్ కు ఘన నివాళులు



కాసిపేట జూన్ 1 (వుదయం విలేకరి) సీనియర్ జర్నలిస్ట్ మునీర్ కు కాసిపేట మండల ప్రెస్ క్లబ్ లో ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్టులు నివాళి అర్పించారు. ఆయన మృతికి సంతాపంగా ఆదివారం ఉదయం మండల కేంద్రంలోనీ ప్రెస్ క్లబ్ లో నివాళి అర్పించారు. సమాజంలో చైతన్యం కోసం జర్నలిస్ట్ మునీర్ కృషి చేశారని కొనియాడారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ హెచ్ రవీందర్, ఏ లింగస్వామి, ఎస్ డి నాజీర్ తెలంగాణ కళాకారుడు సుందిళ్ల రాజయ్య, సామాజిక ప్రజా స్పందన వేదిక కన్వీనర్ సిలోజు మురళి, జేఏసీ కన్వీనర్ చిన్న భీమయ్య, మాజీ జెడ్పిటిసి రైతు సత్తయ్య, వాసుదేవ్, దాసరి రాజయ్య, పాల్గొన్నారు

# తెలంగాణ మోటర్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం. ఎన్నిక



జూన్ 1 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం, దమ్మపేట శివారు రావు హరిబాబు పామాయిల్ తోటలో, ఈ. కిరణ్ బాబు (చిన్ని )గౌరవ అధ్యక్షులు, సమక్షంలో తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ దమ్మపేట మరియు మందలపల్లి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా గత యూనియన్ సభ్యుల లోనుండి చేర్పులు చేయడం జరిగింది నూతన అధ్యక్షులుగా, ఎస్కే మస్తాన్, ఉపాధ్యక్షులుగా ఆర్ లోకేష్, కార్యదర్శులుగా ఆర్ నవీన్, వై మణికంఠ, కోశాధికారిగా ఎన్ పాండు, సలహాదారిగా,ఎస్కే రహీం, కే శ్రీనివాసచార్యులను ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ సభ్యులు మరియు కార్యవర్గం పలు సమస్యల మీద చర్చించుకోవడం జరిగింది. అధ్యక్షులు ఎస్కే మస్తాన్, కార్యదర్శి మణికంఠ, మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా చేతివృత్తులు పనిచేసుకునే వారి బ్రతుకులు మారడం లేదని ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయ సహకారాలు అందడం లేదని అలాగే సమస్యలు పరిష్కారం అవడం లేదు. అని అన్నారు అదేవిధంగా మా వర్కర్లు ఎన్నోసార్లు ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లి మా సమస్యలు విన్నవించుకున్నా.మాకంటూ ఒక షెల్టర్ లేదు మా యూనియన్ మీటింగ్ జరిగించాలంటే, చెట్ల కింద పుట్ల కింద జరిపించుకోవాల్సిన పరిస్థితి ఉందని, అలాగే ఈ యూనియన్ సభ్యులలో చాలామంది ప్లాట్ఫారం మీద వాళ్ళ జీవనోపాధిని కొనసాగిస్తున్నారని, ఇటువంటి వారికి ప్రభుత్వం నుండి ఎక్కడైనా వారికి చోటు కల్పించి మా యూనియన్ ఆఫీసుకు స్థలం ఇప్పించి మా సమస్యలు తీర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ యూనియన్ లో పలు రకాలు చేతివృత్తుల వారు ఉన్నారు. కావున మా యందు దయవుంచి బ్యాంకుల ద్వారా సబ్సిడీపై లోన్లు మంజూరు చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో దమ్మపేట మరియు మందలపల్లి మోటార్ వర్కర్స్ పాల్గొనడం జరిగింది

# ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సర్వ సాధారణమే



నాగర్ కర్నూల్ జూన్ 01(వుదయం ప్రతినిధి) ప్రభుత్వ ఉద్యోగంలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సర్వ సాధారణమేనని, శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని తోటి ఉద్యోగస్తులు, కుటుంబ సభ్యులు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన పదవి విరమణ కార్యక్రమానికి తోటి మిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు హాజరయ్యారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ లక్ష్మణ్ డిప్యూటీ డైరెక్టర్ గా పదవి బాధ్యత చేపట్టడం జరిగిందని అనంతరం గౌరవపదంగా పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ఆయన ప్రభుత్వ ఉద్యోగంలో 36 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా విశేష సేవలు అందిస్తూ ప్రతి ఉద్యోగికి ఆదర్శంగా నిలుస్తూ తన అనుభవాలను తోటి ఉద్యోగులకు సలహాలు సూచనలు ఇస్తూ ఎంతోమంది మననల్లు పొందుతూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న లక్ష్మన్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని వారు కోరారు. అలాంటి ఉద్యోగి నేడు పదవి విరమణ పొందడం చాలా బాధాకరమైన విషయమని తెలిసిన కానీ ప్రభుత్వ ఉద్యోగి ఎప్పుడూ ఒకప్పుడు పదవి విరమణ తప్పదని ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుతామని తోటి ఉద్యోగులు. అన్నారు. గద్వాల్ జిల్లా కలెక్టర్ సైతం ఆయన సేవలను అభినందించడం ఆశించదగ్గ విషయమని, పదవి విరమణ అనేది తాత్కాలికమైనని అవసరమైనప్పుడు కచ్చితంగా తన సేవలను అందించాలని గద్వాల్ జిల్లా కలెక్టర్ కోరారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు కుమారుడు డాక్టర్ నరేన్, కోడలు డాక్టర్ పూర్ణిమ, కుమార్తె డాక్టర్ శ్రీ నిత్య, అల్లుడు భానుదీప్ తో పాటు తోటి ఉద్యోగస్తులు, మిత్రులు, బిజినాపల్లి మండల టిఆర్ఎస్ మాజీ సర్పంచ్ సంఘం అధ్యక్షులు గుండ్లపల్లి శేఖర్ రెడ్డి తో పాటు వెంకటేశ్వర కాలనీ మిత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు

# పుట్టినరోజు సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ



మధిర, జూన్ 1 (వుదయం ప్రతినిధి) మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా మధిర సేవా సమితి కోశాధికారి లింగంపల్లి అప్పారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు అధ్యక్షతన పట్టణంలోని అభిరామ్ టవర్స్ లో ఆదివారం సాయంత్రం పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా మదిన సేవా సమితి సేవలు అభినందనీయమని రానున్న కాలంలో మరెన్నో కార్యక్రమాలు చేయాలని తెలిపారు. అనంతరం కోశాధికారి లింగంపల్లి అప్పారావు మాట్లాడుతూ సేవా సమితి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని గత 61 సంవత్సరంలో ఎన్నడు జన్మదిన వేడుకలు చేసుకోలేదని అలాంటి జన్మల వేడుకలను సేవా సమితి నిర్వాహకులు పేదల సమక్షంలో చేసుకోవడం ఆనందంగా ఉందని ఉద్యోగ విరమణ అనంతరం పూర్తి సమయం సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సమయాన్ని కేటాయిస్తానని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు,మువ్వారామకృష్ణ,చల్ల సత్యనారాయణ, వందనపు శ్రీనివాసరావు,చెడేరామకోటేశ్వరరావు, కుంచం కృష్ణారావు,సామినేని రామనాథం, ఏలూరి దుర్గా ప్రసాద్, నేరెళ్ల శ్రీనివాసరావు,వనపర్తి కళావతి,వనపర్తి గురునాథం, చింతా లక్ష్మీనారాయణ, కొత్త బద్రీనాథ్, వేముల నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులను కాపాడుకుందాం:టిఎస్ యుటిఎఫ్




జన్నారం, జూన్ 1(వుదయం విలేకరి) తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుండారపు చక్రపాణి, గుర్రాల రాజావేణు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రచార జాతా జన్నారం మండలం లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉ పాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు,ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ బడులలోని చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి.చక్రపాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాజావేణు,జిల్లా ఉపాధ్యక్షులు వి.కిరణ్ కుమార్,జిల్లా కార్యదర్శులు కే.చంద్రమౌళి,జి.నర్సయ్య,దండేపల్లి మండలం అధ్యక్షులు ఆర్.తులసిపతి, జన్నారం మండలం అధ్యక్షులు బాపు,ప్రధాన కార్యదర్శి యస్.నర్సయ్య పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా ల్యాప్ టాప్ అందజేత విద్యార్థులు

## ప్రపంచ స్థాయి జ్ఞానాన్ని పొందాలి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



కాసిపేట జూన్ 1 (వృదయం విలేకరి) కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన తీగల శ్రీనివాస్ రావు సుజాత ల కుమారుడు ఆశ్రిత్ నీ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ క్యాంప్ కార్యాలయంలో శాలువ తో సన్మానించి ల్యాప్ టాప్ నీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల ప్రపంచంతో పోటీ పడే విదంగా చదువులో ముందుకు సాగాలన్నారు. ఉన్నత విద్య ద్వారానే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందని. జాతీయ స్థాయి జె ఈ ఈ ఎంట్రెన్స్ ద్వారా మంచి ర్యాంక్ సాధించి సెంట్రల్ యూనివర్సిటీ లో ప్రవేశం పొంది విద్యను అభ్యసిస్తున్న తీగల ఆశ్రిత్ ని భవిష్యత్ లో గొప్ప స్థాయిలో ఉండాలని ఆశీర్వదించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిసి విద్యార్థుల ఉన్నత విద్యను ప్రోత్సహించాలని ఉద్దేశ్యంతో వారికి ల్యాప్ టాప్ లను అందజేసిందన్నారు. ఎల్లప్పుడూ విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు . ఆనంతరం కాంగ్రెస్ పార్టీ కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ మాట్లాడుతూ మా మండలం నుండి సెంట్రల్ యూనివర్సిటీ లో విద్యానభ్యసించే ఆశ్రిత్ ని అభినందించారు. అనంతరం బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ నీ తీగల శ్రీనివాస్ రావు కాసిపేట మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్ డి ఓ హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్,ప్రధాన కార్యదర్శి మైదం రమేష్, నాయకులు మెరుగు శ్రీనివాస్, విద్యార్థి తండ్రి తీగల శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# చిన్ననాటి స్నేహం... చిరస్మరణీయం

**-37 సంవత్సరాల అపూర్వ కలయిక**
**-ఆనాటి జ్ఞాపకాలు మధుర స్మృతులు**
**-యాద్ చేసుకున్న పూర్వ విద్యార్థులు**



నాగర్ కర్నూల్ జూన్ 01 (వృదయం ప్రతినిధి) ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతోమంది స్నేహితులు వచ్చి పోతూ ఉంటారని, కానీ 10వ తరగతి వరకు చదివిన స్నేహితుల స్నేహం చిరస్మరణీయమని నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రమణారావు అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని పెద్ద ముద్దునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన1987-88 బ్యాచ్ కు సంబంధించిన పూర్వ విద్యార్థుల 37 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి నిర్వహించారు .గతంలో విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి వారిని మర్యాదపూర్వకంగా శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అదే బ్యాచ్ కు సంబంధించిన మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, తోటి విద్యార్థులు నిర్మల, అశోక్ గౌడ్ , రాజేష్ , రామకృష్ణ మాట్లాడుతూ పదో తరగతి స్నేహం, ఆ రోజులు ప్రతి ఒక్కరి జీవితంలో చిరస్థాయిగా, నిలిచిపోతాయని ఆనాటి రోజుల్లో చేసిన అల్లరి, తోటి మిత్రులతో గడిపిన చిలిపి చేష్టలు మరపురాని రోజులు, ఆ జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. గతంలో ఉపాధ్యాయులు నేర్పిన విద్యా బోధనలతో పాటు, క్రమశిక్షణ కారణంగానే ఈరోజు ఈ స్థాయిలో ఉన్నామని గుర్తు చేసుకున్నారు. ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నామంటే ఆరోజు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులే కారణమని భావోద్వేగంతో, ఆనంద భాష్పాలతో చదువుకున్న పాఠశాల ప్రాంగణంలో అధ్యాపకుల ముందు ఆనంద భాష్పాలు కురిపించారు.. 37 సంవత్సరాల సుదీర్ఘ కాలం తర్వాత తోటి స్నేహితులను కలుసుకోవడం ఒక ఎత్తు అయితే, అరే, బె, ఏం రా అనే పదాలతో పలకరించుకోవడం ఒక ఎత్తుని అలా అనాలన్న ఒక చిన్ననాటి స్నేహితులకే దక్కుతుందని అలాంటి స్నేహం చివరి శ్వాస ఉన్నంతవరకు కొనసాగుతుందని గుర్తు చేసుకున్నారు. తోటి మిత్రుడు ఎంత ధనవంతుడైన ఎంత నిరుపేద మిత్రుడు అయినప్పటికీ స్నేహమే బంధానికి కట్టుబడి అరే , తురే, అనే హక్కు ఒక పదో తరగతి వరకు చదివిన తోటి మిత్రులకు తప్ప వేరే ఎవరికీ ఉండదని అలాంటి స్నేహం స్వచ్ఛమైన స్నేహమని గుర్తు చేసుకున్నారు. సంవత్సరాలు గడిచిన చదువుకున్న పాఠశాలలో ఉపాధ్యాయులు ముందర ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకోవడం ఆనందంగా ఉందని, నేడు పాఠశాల ప్రాంగణం చేరుకోవడంతో, తమ వయసుని మర్చిపోయి గత రోజుల్లో చేసిన చిలిపి చేష్టలను మరోమారు చేస్తూ స్నేహితులతో ఆనందంగా గడపడం సంతోషమని తోటి విద్యార్థులు అన్నారు. ఎంత వయసు వచ్చిన స్నేహానికి మించిన సంబంధం మరొకటి లేదని అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన గత ఉపాధ్యాయులు శ్రీపతి రావు, కాసిం, గోపాల్ రావు తో పాటు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా "కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి"

**-జన్మదిన వేడుకలు:**



తుంగతుర్తి/ శాలిగౌరారం, జూన్ 1,( వృదయం ప్రతినిధి): మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను శాలిగౌరారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం రాజగోపాల్ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన శాలిగౌరారం మండల నాయకులైన శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, బండపల్లి కొమురయ్య, వడ్లకొండ పరమేష్, సుల్తాన్ ఎల్లయ్య, చిత్తలూరు మాజీ సర్పంచ్ రవి, రాచకొండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీ కో ఆప్షన్ సభ్యులు

# షబ్బీర్ ఆలీ కుటుంబాన్ని పరామర్శించిన.



మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఏడు దొడ్ల జితేందర్ రెడ్డి- పర్వతగిరి సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్ గౌడ్...

పర్వతగిరి, జూన్ 01 ( వృదయం ప్రతినిధి) : పర్వతగిరి మండలం అన్నారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కో ఆప్షన్ షబ్బీర్ ఆలీ గారి తండ్రి కి,, శే నూరుద్దీన్ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన పర్వతగిరి సొసైటీ ఛైర్మెన్ యం మనోజ్ గౌడ్,మాజీ ఏయంసి వైస్ ఛైర్మెన్ ఏడుదోడ్ల జీతేందర్ రెడ్డి, ఏయంసి మాజీ డైరెక్టర్ బోయినపల్లి యుగేందర్ రావు, మాజీ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రంగు కుమార్ గౌడ్,మాజీ సర్పంచ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అస్సాంలో భారీ వర్షాలు.. కొండచరియలు విరిగిపడి ఐదుగురు మృతి



గౌహతి మే31 అస్సాంలోని పలు జిల్లాల్లో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. గత 24 గంటల్లో కామ్రూప్(మెట్రో) జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడి పిల్లలతో సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ వెల్లడించాడు. వరదలు కామ్రూప్, కామ్రూప్ (మెట్రో), కాచర్ మూడు జిల్లాలను ప్రభావితం చేశాయని, ఐదు రెవెన్యూ సర్కిళ్లపై, 10,150 మందికి పైగా ప్రజలను ప్రభావితం చేశాయని పేర్కొంది.గౌహతిలో మూడు వేర్వేరు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడినట్లు అధికారులు తెలిపారు. భారీ వర్షపాతం కారణంగా గౌహతిలోని అనేక ప్రాంతాలు జలదిగ్బంధమయ్యాయని చెప్పారు. భారీ వర్షాలు కురుస్తుండటంతో ట్రాఫిక్ అంతరాయాలు, చెట్లు కూలిపోవడం, స్థానికంగా కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని %ఐూణహీూ% హెచ్చరించింది.

# సబ్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



మధిర జూన్ 1 (వృదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టివిక్రమార్క కృషితో మంజూరు అయిన మటూరు గ్రామంలో 26.07 కోట్లతో 33 కేవీ సబ్ స్టేషన్ శంఖు స్థాపన ఏర్పాటు పనులను పరిశీలించిన మదిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, ఇక్కుర్తీల శ్రీనివాసరావు, పుట్టా పుల్లారావు, కొంగల ప్రసాద్ ,కొట్టే విజయలక్ష్మి, కొట్టే వెంకట్రావమ్మ విద్యుత్ ఉద్యోగులు తదితరులు

# పేదల ఆరోగ్యానికి భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి

**-టాస్క్ సి ఓ ఓ కాంగ్రెస్ రాష్ట్రనాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



వెల్దండ జూన్ 1 (వృ దయం ప్రతినిధి) రాష్ట్రంలోని పేద ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి భరోసా కల్పిస్తుందని టాస్క్ సి ఓ ఓ కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు కల్వకుర్తి నియోజకవర్గం లోని పలు మండలాలకు చెందిన 22 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.6,66,500/- ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను వెల్దండలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ల పంపిణీ చేశారు మాజీ సర్పంచ్లు పంతుల నాయక్, నరేందర్ గౌడ్, సీనియర్ నాయకులు వెంకట్ నాయక్, శ్రీను నాయక్, కొండల్ యాదవ్. లక్ష్మణ్ తరుణ్ తదితరులు ఉన్నారు

# న స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు



వెల్దండ జూన్ 1 (వృ దయం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ గా నియమితులై ఢిల్లీ నుండి మొదటిసారి రాష్ట్రానికి విచ్చేసిన నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి కి ఆదివారం రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎంపి డా,మల్లురవి ని మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ తాలుకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము అంజయ్య,కృష్ణ,చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.


# నేటి ప్రజావాణి కార్యక్రమం వాయిదా

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**




నాగర్ కర్నూల్ జూన్ 01 (వృదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకల నేపథ్యంలో నేడు (సోమవారం) జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి జూన్ 09వ తేదీ నుండి ప్రతీ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రకటన ద్వారా కోరారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం




మరికల్ మండల కేంద్రంలోని 2023. 24 బ్యాచ్ పూర విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు మరియు ఉపాధ్యాయులకు విద్యార్థులు ఘనంగా సన్మానించారు తమ తమ పాఠశాలల చిలిపి శాస్త్రాలు మరియు విద్యాబుద్ధి నేర్పిన గురువులకు పాదాభిమానం చేశారు ఒక్కొక్క విద్యార్థి తమ తమ ప్రసంగాలలో వాళ్ళ జీవితాల గురించి నిమురు వేసుకున్నారు ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పినందుకు దాదాపు 21 సంవత్సరమైనా మమ్ములని మరిచిపోనందుకు సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# వైద్య ఆరోగ్యశాఖ పోలీసు శాఖ ముందస్తు చర్యలు తీసుకోవాలి.

**మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జిల్లా అధ్యక్షులు పొలుమూరు రాజు**



అచ్చంపేట జూన్01(వృదయం ప్రతినిధి) పట్టణంలో మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జిల్లా కమిటీ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పొలుమూరు రాజు మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో అనేక అంటూ వ్యాధులు ప్రబలుతూ ఉంటాయని వాతావరణంలో మార్పుల వల్ల చిన్న చిన్న అనారోగ్యాలు వస్తూ ఉంటాయని అన్నారు. ఆరోగ్యంపై అవగాహన లేని అమాయక ప్రజలు వారి అనారోగ్యానికి మంత్ర తంత్రాలు కారణం అనుకుంటారు. అనారోగ్యం వస్తే హాస్పిటల్ కి వెళ్లకుండా భూత వైద్యులను మాంత్రికులను ఆశ్రయించి డబ్బులు వృధా చేసుకుంటారు. శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా హార్దికంగా ప్రజలు నష్టపోయే ప్రమాదం ఉంది. అందుకే ముందు జాగ్రత్తగా పోలీస్ శాఖ వారు మరియు వైద్య ఆరోగ్యశాఖ వారు ప్రజలకు వాతావరణ మార్పు వలన జరిగే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే ఆయా ప్రాంతాలలో మంత్రాలు తంత్రాలు తాయత్తుల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న వారిని గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించాలని కోరారు ఈ సమావేశంలో అచ్యుత్ రాజు రాష్ట్ర యూత్ అధ్యక్షతన ఆద్వర్యంలో అచ్చంపేట, ఉప్పునుంతల , లింగాల అధ్యక్షులను నియమించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి - గోరంట్ల ప్రేమలతబీ జిల్లా గౌరవ అధ్యక్షులు - బిరుదు కిరణ్ కుమార్బీ మహిళా అధ్యక్షురాలు - శివ జ్యోతిబీ జిల్లా సహాయ కార్యకర్త - చలంబీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ - చెక్కరల నీలకంఠంబీ జిల్లా సంయుక్త కార్యదర్శి - కటికం రమేష్ గౌడ్బీ తెలంగాణ రాష్ట్ర యూత్ అధ్యక్షులు అచ్యుత రాజ్ యూత్ సెక్రటరీ సందీప్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నిర్వహించిన వేసవి శిక్షణా తరగతులు



శేరిలింగంపల్లి, జూన్01వృదయం ప్రతినిధి): ప్రాథమిక విద్యను బలపరచడం మరియు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సమగ్ర అభివృద్ధి అవకాశాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్న లెర్నింగ్ లైట్స్ ఇనిషియేటివ్ సంస్థ, ఒక నెల పాటు నిర్వహించిన వేసవి శిబిరాన్ని విజయవంతంగా ముగించింది. ఈ శిబిరం విద్యార్థుల లో సృజనాత్మకత, నైపుణ్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా రూపొందించబడింది. ముగింపు వేడుకలో ప్రముఖ అతిథులు పాల్గొని, విద్యార్థుల ప్రదర్శనలను ప్రశంసించారు. ప్రొఫెసర్ నాగరాజు, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగాధిపతి, మరియు తెలంగాణ ఎడ్యుకేషన్ కమిటీ మెంబర్ , ప్రాథమిక విద్యపై LLI దృష్టిని కొనియాడుతూ, ఇలా చేపట్టే సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్నారు. డా. అలేఖ్య సింగపూర్, డెర్మటాలజిస్ట్, విద్యార్థులు తమ ఆశయాలపై దృష్టి నిలిపి, వాటిని సాధించే వరకు ప్రయత్నం చేయాలని ప్రోత్సహించారు. సుజన్ రంజన్ రావు , MPUP గొలిదొడ్డి ప్రధానోపాధ్యాయులు, మానవ వనరుల అభివృద్ధికి ప్రాథమిక విద్యే పునాది అని తెలియజేశారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను గుర్తించారు మరియు శిబిరంలో నేర్చుకున్న విషయాలను విద్యార్థులు కొనసాగించాలని కోరారు. కమలాకర్ ఆచార్య, జర్నలిస్టుల కాలనీ సొసైటీ డైరెక్టర్, వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు కమ్యూనికేషన్ మరియు జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్నందుకు అభినందనలు తెలిపారు. స్కూల్లో తిరిగి చేరిన తర్వాత ఈ నేర్చుకున్న విషయాలను స్నేహితులతో పంచుకోవాలని సూచించారు. గోపరాజు , జర్నలిస్టుల సొసైటీ అధ్యక్షుడు, విద్య అనేది వ్యక్తిగతంగా పొందే గొప్ప ప్రివిలేజ్ అని వివరించారు. సమాజంలో ఉన్న అడ్డంకులను లెక్కచేయకుండా విద్యపై దృష్టి పెట్టాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రభుత్వ మరియు తల్లిదండ్రుల సహకారం ద్వారా విద్యార్థుల అభివృద్ధికి బలమైన మద్దతు అందిందని ప్రశంసించారు. సైదారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్, సాగర్ పరివార్ వైస్ ప్రెసిడెంట్, విద్యార్థులు నైపుణ్యం చుసిన తరువాత ఈ క్యాంపు పేద విద్యార్థులకు చాల ఉపయోగపడిందని నాకు అనిపించింది, ఇలాంటి క్యాంపులు ఇంకా జరగాలి. వేసవి శిబిరంలో విద్యార్థులు నృత్యం, నాటకం, కళలు మరియు క్రాఫ్ట్, జీవన నైపుణ్యాలు, ఆధారభూతమైన ఇంగ్లీష్ కమ్యూనికేషన్ మరియు లాజికల్ రీజనింగ్ వంటి అంశాలలో శిక్షణ పొందారు. విద్యార్థులు ప్రదర్శించిన నాటకం ద్వారా నైతిక సందేశాన్ని అందించడం ఈ కార్యక్రమంలో హైలైట్‌గా నిలిచింది. కిషన్ నాయక్, LLI తరఫున కృతజ్ఞతలు తెలుపుతూ, ముఖ్య అతిథులైన ప్రొఫెసర్ నాగరాజు, డా. అలేఖ్య, సైదా రెడ్డి, గోపరాజు మరియు శ్రీజన్ కి ధన్యవాదాలు తెలిపారు. LLI స్థాపకులు సుభాని మరియు మోహన్, ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేసవి శిబిరం ద్వారా తెలంగాణలోని ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను, అభివృద్ధిని అందించాలన్న లక్ష్యానికి LLI ఒక మెట్టు ముందుకు వేసింది.

# బీఆర్ఎస్ జెండా గద్దెపై.. కాంగ్రెస్ స్టేజీ

**- డోర్నకల్ మునిసిపల్ కేంద్రంలో వివాదాస్పదమవుతున్న వైనం**
**- రాష్ట్ర అవతరణ వేడుకల వేళ టెన్షన్.. టెన్షన్**



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వృదయం ప్రతినిధి) ,డోర్నకల్: రాష్ట్రమంతా అవతరణ వేడుకలకు సిద్ధమవుతుంటే.. డోర్నకల్లో మాత్రం అవతరణ వేడుకలు వివాదానికి దారితీస్తున్నాయి. జూన్ 2వ తేదీన ప్రభుత్వం, ప్రతిపక్షాలు రాష్ట్ర అవతరణ వేడుకల నిర్వహన ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నాయి. అందులో భాగంగానే గ్రామాల నుంచి మొదలుకొని జిల్లాల వరకు ప్రభుత్వ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేసే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అదే సమయంలో బీఆర్ఎస్ పార్టీ అన్ని విభాగాల్లో గ్రామాలు, పట్టణాల్లో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమంతో పాటుతో కార్నర్ సభలను నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండల కేంద్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అవతరణ వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నాయి. ఈ వేడుక ఏర్పాట్లు డోర్నకల్లో వివాదానికి తెర లేపుతున్నాయి. జూన్ 2న జరగబోయే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు బీఆర్ఎస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముత్యాలమ్మ గుడి సెంటర్ల అవరణంలో జాతీయ జెండాలతో పాటు తమ పార్టీ జెండాలను ఎగరేసేందుకు సిద్ధమౌతున్నారు. అయితే.. బీఆర్ఎస్ పార్టీ నాయకులు గులాబి జెండాను ఎగరేసేందుకు గద్దెను ఏర్పాటు చేయగా అదే స్థానంలో జెండా గద్దెకు అడ్డంగా కాంగ్రెస్ నాయకులు స్టేజీని ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా.. ఎవ్వరి అనుమతి తీసుకోని గద్దె ఏర్పాటు చేశారని, గతంలో తమ గద్దెలను సైతం ఓ పెద్ద బీఆర్ఎస్ నాయకుడు కూలగొట్టలేదా అంటూ. కాంగ్రెస్ నాయకులు తమ వాదన వినిపిస్తున్నట్లు సమాచారం. అతిరథ మహారథులు హాజరవుతున్నారన్న నేపథ్యంలో ఈ వివాదం ఎటుదారితీస్తుందో అని ప్రజలు చర్చించుకుంటున్నారు. మరో వైపు అవతరణ వేడుకల కోసం ఇరు పార్టీలు భారీగ జన సమీకరణ కూడా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో అధికారులు జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరిస్తారా? లేదా? అన్నది వేచిచూడాల్సిందే.

# రేషన్ దుకాణాల వద్దే పంపిణీ చేస్తే అక్రమాలు తగ్గుతాయి

అమరావతి: కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, ఏపి మంత్రి నిమ్మల రామానాయుడు మహిళా లబ్దిదారులకు బియ్యం, చీర అందజేశారు. పాలకొల్లులో శ్రీనివాస్ వర్మతో కలిసి రేషన్ పంపిణీని ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా నిమ్మల మీడియాతో మాట్లాడుతూ.. గతంలో ఒక సెంటర్ లో వ్యాను ఆపి.. అక్కడే రేషన్ పంపిణీ చేసేవారని అన్నారు. గత ప్రభుత్వం ఇంటి వద్దకి రేషన్ పంపిణీ చేయలేదని, రేషన్ తీసుకోవాలంటే పనులు మానుకోవాల్సి వచ్చేదని అన్నారు. రేషన్ బియ్యం అక్రమాలు చేసి, వేల కోట్లు దారి మళ్లించారని మండిపడ్డారు. రేషన్ దుకాణాల వద్దే పంపిణీ చేయడం వల్ల అక్రమాలు తగ్గుతాయని చెప్పారు. వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకుల పంపిణీ జరుగుతుందని నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలి

- అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం దశల వారి ఉద్యమం
- జూన్ 5 నుండి 30 వరకు గ్రామాల్లో సర్వేలు
- 27న హెలెన్ కెల్లర్ జయంతి ఉత్సవాలు
- -ఎన్.పీ.ఆర్.డీ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య




హైదరాబాద్,జూన్01(వృదయం పతినిధి): వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించేందుకు, అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమాలను ఉదృతం చేస్తామని ఎన్.పీ.ఆర్.డీ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య హెచ్చరించారు.చిక్కడపల్లిలోని రాష్ట్ర కార్యాలయంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్ అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్బంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య మాట్లాడుతూలి కేంద్రంలో మోడీ అధికారం లోకి వచ్చిన 11ఏండ్ల కాలంలో వికలాంగులను అన్ని రంగాల్లో మోసం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వికలాంగుల చట్టాల అమలు పర్యవేక్షణలో నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు.నేషనల్ ట్రస్ట్, నేషనల్ పాలసీ, 2016 ఆర్.పీ.డీ.చట్టాలను నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నలను అడ్డుకుంటామని హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ పరం చేసి వికలాంగుల రిజర్వేషన్స్ ఎత్తివేయాలని కేంద్రం కుట్రలు చేస్తుందని అన్నారు.గత ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలని జీవో విడుదల చేసిందని, దాన్ని ఎందుకు అమలు చెయడం లేదన్నారు.

ప్రతి జిల్లాలో వికలాంగుల సంక్షేమ శాఖ నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. పెన్షన్ 6000 లకు పెంచకుండా వికలాంగులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని విమర్శించారు. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న ప్రభుత్వం వికలాంగులకు ఎందుకు కల్పించడం లేదని అన్నారు.సామూహిక ప్రాంతాలను అవరోధ రహితంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన రాష్ట్రంలో అమలు కావడం లేదని అన్నారు.మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వికలాంగుల సమాఖ్యలను పునరుద్దరణ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వికలాంగుల సమస్యలపై జూన్ 5 నుండి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో సర్వేలు నిర్వహిస్తుమని తెలిపారు. సర్వేలో గుర్తించిన సమస్యలపై దశల వారీగా ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. రచయిత, కవి, బధిరుల ఆశజ్యోతి హెలెన్ కెల్లర్ 145 వ జయంతి సందర్బంగా జూన్ 27 నాడు రాష్ట్ర స్థాయి సాంస్కృతిక ఉత్సవాలు నిర్భహిస్తున్నామని తెలిపారు

ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు టి వరమ్మ,కోశాధికారి ఆర్ వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాషాప్ప, యశోద, అరిఫా, మధుబాబు, సహాయ కార్యదర్శులు రాజు,గంగాధర్,లింగన్న,రాష్ట్ర కమిటీ సభ్యులు భుజంగా రెడ్డి, నగేష్,రాములు,భాగ్యలక్ష్మి, నర్సమ్మ,రాధమ్మ, యాదయ్య,కవిత,మల్లేష్ ప్రియాంక, మేరీ, అనసూజా,పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# చెట్ల పరిరక్షణకు పటిష్ట చట్టం చేయండి

**రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా హామీ ఇవ్వండి**
**ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్**

హైదరాబాద్, జూన్ 01, : అందాల పోటీలకు ప్రాధాన్యమిస్తున్న తెలంగాణ ప్రభుత్వం, ప్రకృతి పరిరక్షణ పట్ల నిర్లక్ష్యం వహిస్తోందని "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్" తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. పచ్చదనాన్ని కాపాడటానికి బదులు, చెట్ల నరికివేత యథేచ్ఛగా కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వ్యవస్థాపక అధ్యక్షులు రంగయ్య మండిపడ్డారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగానైనా చెట్ల పరిరక్షణకు పటిష్టమైన చట్టాన్ని రూపొందించాలని ఆయన తెలంగాణ సర్కారుకు విజ్ఞప్తి చేశారు.

నిరంతర చెట్ల విధ్వంసం – కొన్ని ఉదాహరణలు:
రంగయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో పచ్చదనం పట్ల వివక్ష కొనసాగుతోందని పలు సంఘటనలను ఉదాహరణగా చూపారు. లి 6 నెలల క్రితం బాలానగర్ ప్రాంతంలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయంలో భారీ చెట్లు నెలకూలాయి. అదే సమయంలో చిక్కడపల్లి ప్రాంతంలో ఒక ప్రభుత్వ కార్పొరేషన్ చెందిన ప్రాంగణంలో పదుల సంఖ్యలో చెట్లు మాయమయ్యాయి. లి అంతకుముందు తెలంగాణ లేబర్ కమీషన్ కార్యాలయంలో వందల సంఖ్యలో చెట్లు మంటల్లో ఆహుతయ్యాయి. లి కూకట్పల్లి ప్రాంతంలో లక్షల చెట్లతో నిండిన ఒక ప్రాంతం పచ్చ విధ్వంసానికి గురవుతోందని, దీనిపై అనేకమంది అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని రంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనలు రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణ పట్ల ఉన్న నిర్లక్ష్యాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయని ఆయన అన్నారు.


ప్రభుత్వ నిర్లక్ష్యంపై %జూణజ% ప్రశ్నలు:
సమాజం సుభిక్షంగా ఉండాలంటే పర్యావరణం సమతుల్యంగా, ప్రకృతి పటిష్టంగా ఉండాలని, అందుకు చెట్ల సంఖ్య నిండుగా ఉండాలని %జూణజ% పేర్కొంది. కానీ, రాష్ట్రంలో అందుకు భిన్నంగా పచ్చదనం పట్ల వివక్ష కొనసాగుతోందని రంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కొందరి నాయనానందం కోసం అందాల పోటీలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చిన తెలంగాణ సర్కారు ప్రకృతి అందం కోసం ఎందుకు పూనుకోవడం లేదని ఆయన సూటిగా ప్రశ్నించారు.గుడి, బడి, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఆస్తులతో పాటు ప్రైవేట్ ప్రాంతాల్లో కూడా చట్టానికి విరుద్ధంగా చెట్ల నరికివేత కొనసాగుతున్నా పట్టించుకునే వ్యవస్థ లేదన్నారు. ఒకవైపు పచ్చదనం లోపంతో అనేక రకాల కాలుష్యాలు సమాజాన్ని పట్టి పీడిస్తున్నా పాలకుల్లో చేతన కనిపించకపోవడం అత్యంత బాధాకరమన్నారు. నెలరోజుల అందాల పోటీలతో సమాజానికి ఒనగూడిన ప్రయోజనం ఏమిటో పాలకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అదే ప్రకృతి పరిరక్షణతో అందివచ్చే ప్రయోజనం, లోపంతో జరిగే నష్టం ఏమిటో చెప్పే సమాధానం కౌన్సిల్ దగ్గర ఉందని రంగయ్య ఘాటుగా పేర్కొన్నారు.


వాల్టా చట్టం మనుగడపై సందేహాలు:
అసలు ఈ రాష్ట్రంలో వాల్టా చట్టం మనుగడలో ఉన్నట్టా? లేనట్టా? అర్థం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలో %ఖదీణ% (అర్బన్ బయో డైవర్సిటీ) అధికారులు, ఫారెస్ట్ అధికారులు వాల్టా చట్టాన్ని వారి స్వలాభానికి ఉపయోగించుకుంటున్నారే తప్ప, చెట్ల సంరక్షణ చేస్తున్నారన్న భరోసా కనిపించడం లేదని వాపోయారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి:
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో మూసీనది ప్రక్షాళన, హైడ్రా వ్యవస్థతో చెరువుల సంరక్షణ జరుగుతుందనుకున్న ఆశ కూడా తేలిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయని రంగయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గతానికి భిన్నంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యావరణ పరిరక్షణకు ఆశలు కల్పించారని, కానీ అధికారుల తీరుతో ప్రకృతి విధ్వంసం ఆగడం లేదని అన్నారు.ప్రభుత్వం తన చిత్తశుద్ధి ప్రదర్శించి, ఈ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చెట్ల పరిరక్షణకు ఒక పటిష్ట చట్టం హామీ ఇవ్వాలని %జూణజ% తెలంగాణ సర్కారుకు విజ్ఞప్తి చేస్తోంది. లేదంటే, రాబోయే తరాలు తీవ్ర పర్యావరణ సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని రంగయ్య హెచ్చరించారు.

# పది సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఓ మహిళా రైతు ఆవేదన....

**నాకు న్యాయం చేయండని అధికారులకు విన్నపం చేసిన మహిళా రైతు.....**





పర్వతగిరి,జూన్ 1 ( వృదయం ప్రతినిధి) : వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో గత పది సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఓ మహిళా రైతు ఆదివారం మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేసారు.వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, ఏనుగల్లు గ్రామానికి చెందిన బొలుగొడ్డు స్వరూప,తండ్రి నారాయణ నాకు మా తండ్రి నల్లపు నారాయణ ద్వారా సర్వే నెంబర్లు 499/ఎ,545/బి, 546, 547/ఇ/1, 499/బి/2/2లో గల 4 ఎకరాముల 37 గుంటల వ్యవసాయ భూమిని పోందినాను. ఈ భూమికి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, పట్టాదారు పాస్ బుక్, ధరణి పహాణి కలిగియున్నాను. 2005 సం.లో నా భూమిని మా చిన్నయ్య నల్లపు సాంబయ్య ఆక్రమించుటకు ప్రయత్నించగా కోర్టులో కేసు వేశాను. కోర్టు వారు నాకు అనుకూలంగా తీర్పు ఇచ్చి నా భూమికి లాండ్ సర్వే డిపార్టుమెంట్ ద్వారా కొలిపించి, హద్దురాళ్ళు ఏర్పాటు చేయించి డెలివరి పొజిషన్ (కబ్జా) అప్పగించినారు. 2014 సం.లో నల్లపు సౌందర్య, వడ్డె రాణి, నల్లపు ఉష, వడ్డె రమేష్, వడ్డె స్వరూప అనే వ్యక్తులు నాపై దాడిచేసి నా భూమిని ఆక్రమించుటకు ప్రయత్నించగా వారిపై కోర్టులో కేసువేసి నా భూమిలోకి రావద్దని ఇంజెక్షన్ అర్డర్ పొందాను. నా భూమిని ఆక్రమించుకొనుటకు ప్రయత్నిస్తున్నారు. వీరివల్ల నాకు ప్రాణభయం ఉందని, కోర్టు వారు ఇచ్చిన ఇంజక్షన్ ఆర్డర్లను ఉల్లంఘిస్తున్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని అధికారులను వేడుకున్నారు.

పర్వతగిరి ఎస్ఐ వివరణ...
ఈ విషయంపై స్థానిక ఎస్సై బి.ప్రవీణ్ ను వివరణ కోరగా! ఇరు వర్గాలు కోర్టును ఆశ్రయించారు కాబట్టి దీనిలో ఇన్వాల్మెంట్ కాకుండా బోలుగొడ్డు స్వరూప ఇచ్చిన దరఖాస్తుపై కేసు నమోదు చేసి, ఈ విషయం పరిశీలనకై స్థానిక తహసిల్దార్ కు బదిలీ చేసినట్లు తెలిపారు.

# భారతదేశంలో జూన్ 1, నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి

**క్రెడిట్ కార్డ్ వినియోగదారులకు కొత్త రూల్స్**
**డ్రైవింగ్ టెస్ట్‌లలో మార్పులు:**
**పాస్‌పోర్ట్ నిబంధనలలో కీలక మార్పులు**




న్యూ డిల్లీ జూన్ 1: భారతదేశంలో జూన్ 1, 2025 నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి రాబోతున్నాయి. ఈ మార్పులు ప్రధానంగా ఆర్థిక రంగానికి సంబంధించినవి కావడంతో, సామాన్య ప్రజల దైనందిన జీవితంపై గణనీయమైన ప్రభావం చూపనున్నాయి. అయితే ఈ కొత్త రూల్స్ వాటి ప్రభావాలు ఎలా ఉంటాయో ఇక్కడ చూద్దాం.

క్రెడిట్ కార్డ్ వినియోగదారులకు కొత్త రూల్స్
క్రెడిట్ కార్డ్ వినియోగదారులకు కొన్ని కీలక మార్పులు రానున్నాయి. యుటిలిటీ బిల్లుల (విద్యుత్, నీరు వంటివి) చెల్లింపులకు అదనపు ఛార్జీలు విధించే అవకాశం ఉంది. అలాగే, కొన్ని బ్యాంకులు ఇంధన చెల్లింపులపై (ఉదాహరణకు, కోటక్ మహీంద్రా బ్యాంక్) నెలవారీ పరిమితిని మించి చెల్లిస్తే 1% ఛార్జీని వసూలు చేయవచ్చు. అద్దె, యుటిలిటీ బిల్లులు, బీమా వంటి వాటిపై లభించే రివార్డ్ పాయింట్లపై కూడా పరిమితులు విధించే అవకాశం ఉంది. ఆటో–డెబిట్ చెల్లింపులు విఫలమైతే విధించే జరిమానా 2%కి తగ్గించబడవచ్చు. అంతర్జాతీయ లావాదేవీల రుసుములు, రివార్డ్ పాయింట్లపై కూడా మార్పులు ఉండవచ్చు కాబట్టి, మీ బ్యాంకుతో నిర్ధారించుకోవడం మంచిది.

ల నుండి ఉచిత పరిమితికి మించి డబ్బు విత్‌డ్రా చేయడానికి ఛార్జీలు పెరిగే అవకాశం ఉంది. ప్రతి బ్యాంకు తన సొంత నిబంధనలను కలిగి ఉంటుంది, కాబట్టి మీ బ్యాంకు వెబ్‌సైట్ లేదా యాప్‌ను తనిఖీ చేయడం అవసరం. ఇదిలా ఉండగా, ప్రతి నెల 1వ తేదీన దేశీయ సిలిండర్ ధరలు సవరించబడతాయి. చమురు కంపెనీలు మరియు మార్కెట్ పరిస్థితుల ఆధారంగా ధరలు పెరగవచ్చు, తగ్గవచ్చు లేదా మారకుండా ఉండవచ్చు.ఆర్థిక పథకాలపై ప్రభావంకొన్ని బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను తగ్గించవచ్చు. ఉదాహరణకు, సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 60 బేసిస్ పాయింట్ల వరకు రేట్లను తగ్గించవచ్చు. ఇది పొదుపు చేసే వారిపై ప్రభావం చూపనుంది.ఆధార్ అప్‌డేట్ఆధార్ వివరాలను ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్ చేయడానికి జూన్ 14, 2025 చివరి తేదీ. ఈ తేదీ తర్వాత, ఆన్‌లైన్ అప్‌డేట్‌లకు ?25, ఆధార్ కేంద్రాలలో అప్‌డేట్‌లకు ?50 ఛార్జీ విధించబడుతుంది.

ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ జూన్ 1, 2025 నుండి %జూఖీ% 3.0 ని ప్రవేశపెట్టింది. ఈ నూతన విధానం కింద, (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) ద్వారా (ప్రావిడెంట్ ఫండ్) విత్‌డ్రా చేసుకునే సౌకర్యాన్ని కల్పించింది. ఈ మార్పుతో, సభ్యులు తమ మొత్తాన్ని గతంలో మాదిరిగానే కాకుండా, ద్వారా, అలాగే ల ద్వారా కూడా విత్‌డ్రా చేసుకోవచ్చు. ఈ సౌకర్యం ప్రస్తుతం జనరల్ ప్రావిడెంట్ ఫండ్ ( మరియు పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ( సభ్యులకు పైలట్ ప్రాజెక్ట్‌గా అందుబాటులోకి వచ్చింది. ఈ కొత్త విధానం విత్‌డ్రాయల్ ప్రక్రియను మరింత తేలికగా, వేగవంతంగా చేస్తుంది. ముఖ్యంగా, పీఎఫ్‌ను పెన్షనర్లకు మరింత అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో ఈ మార్పులు తీసుకురాబడ్డాయి. %జూఖీ% 3.0 ప్లాట్‌ఫామ్ ద్వారా, %ఖీ% విత్‌డ్రాయల్ ప్రక్రియ సరళీకృతం కావడంతో పాటు, % ప్రక్రియలు వేగవంతం అవుతాయి, క్లెయిమ్ ప్రాసెసింగ్ కూడా వేగంగా పూర్తవుతుంది. భవిష్యత్తులో -వంటి కార్డులను కూడా ప్రవేశపెట్టే ఆలోచన ఉంది. జూన్ 30, 2025 నుంచి యాప్‌ల ద్వారా జరిగే లావాదేవీలలో కీలక మార్పు రాబోతోంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు, ఇకపై అన్ని యాప్‌లు డబ్బు అందుకునే వారి అసలు బ్యాంకు పేరును మాత్రమే చూపించాలి. దీని అర్థం ఏమిటంటే.. ఇప్పటివరకు లావాదేవీలు చేసేటప్పుడు %ఖ=% కోడ్‌ల ద్వారా వచ్చే పేర్లు లేదా యూజర్లు తమకు నచ్చినట్లు పెట్టుకున్న పేర్లు (ఉదాహరణకు రాజు కిరాణ షాపు) ఇకపై కనిపించవు. దీనికి బదులుగా, గ్రహీత ఏ బ్యాంకులో ఖాతా కలిగి ఉన్నారో, ఆ బ్యాంకు అసలు పేరు మాత్రమే కనిపిస్తుంది. ఉదాహరణకు, మీరు ఒక దుకాణానికి డబ్బు పంపుతున్నట్లయితే, ఆ దుకాణం పేరు కాకుండా, వారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఖాతా కలిగి ఉంటే, 'స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' అని కనిపించబోతుంది. ఈ కొత్త నిభందనల వలన డబ్బు ఎవరికి, ఏ బ్యాంకుకు వెళ్తుందో మరింత స్పష్టంగా తెలుసుకోవచ్చు. ఇది లావాదేవీలలో పొరపాట్లు జరగకుండా, మోసాలను తగ్గించడంలో సహాయపడుతుంది.మ్యూచువల్ ఫండ్స్‌పై కొత్త రూల్స్: కట్–ఆఫ్ సమయాల్లో మార్పుమ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టేవారికి సెబీ (సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా) కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. జూన్ 1, 2025 నుండి ఈ కట్–ఆఫ్ సమయాలు అమలులోకి వచ్చాయి. కొత్త నిబంధనల ప్రకారం, ఆఫ్‌లైన్ ద్వారా మ్యూచువల్ ఫండ్ లావాదేవీలు (అంటే బ్రోకర్ ఆఫీసులలో లేదా నేరుగా ఫండ్ హౌస్‌లలో) మధ్యాహ్నం 3 గంటల వరకు మాత్రమే స్వీకరించబడతాయి. అంటే, మీరు ఏదైనా కొనుగోలు లేదా అమ్మకం ఆర్డర్‌ను మధ్యాహ్నం 3 గంటలలోపు సమర్పిస్తే, అదే రోజు మార్కెట్ ధరలకు అది వర్తిస్తుంది. అలాగే, ఆన్‌లైన్ ద్వారా మ్యూచువల్ ఫండ్ లావాదేవీలకు (అంటే మొబైల్ యాప్‌లు లేదా వెబ్‌సైట్‌ల ద్వారా) సాయంత్రం 7 గంటలను కట్–ఆఫ్ సమయంగా నిర్ణయించారు. మీరు ఆన్‌లైన్‌లో సాయంత్రం 7 గంటలలోపు ఆర్డర్ చేస్తే, అదే రోజుకి సంబంధించిన యూనిట్ ధర (%చీూ౧%) వర్తిస్తుంది.

డ్రైవింగ్ లైసెన్స్ నిబంధనలు: జూన్ 1, 2025 నుంచి కొనసాగింపు

డ్రైవింగ్ లైసెన్స్‌లకు సంబంధించి గతేడాది జూన్ 1, 2024 నుంచి అమలులోకి వచ్చిన కొత్త నిబంధనలు 2025 జూన్‌లోనూ కొనసాగుబోతున్నాయి. ఈ మార్పులు డ్రైవింగ్ లైసెన్స్ పొందే ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు, నిబంధనల ఉల్లంఘనకు కఠినమైన జరిమానాలను కూడా నిర్దేశిస్తాయి.డ్రైవింగ్ టెస్ట్‌లలో మార్పులు:ఇకపై, గుర్తింపు పొందిన ప్రైవేట్ డ్రైవింగ్ స్కూళ్లలో డ్రైవింగ్ టెస్ట్‌లను నిర్వహించనున్నారు. ఈ డ్రైవింగ్ స్కూళ్లు టెస్ట్‌లు నిర్వహించి, విజయవంతంగా పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్‌ను జారీ చేస్తాయి. ఈ సర్టిఫికెట్ ఉన్న వారికి రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీస్ (%ఙూ%) వద్ద మళ్లీ టెస్టింగ్ అవసరం లేకుండానే డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేయబడుతుంది. ఇది లైసెన్స్ పొందే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే రూ. 2,000 జరిమానా విధించబడుతుంది. అంతేకాకుండా, మైనర్లు (18 సంవత్సరాలలోపు వారు) డ్రైవింగ్ చేస్తే రూ. 25,000 భారీ జరిమానా విధిస్తారు. ఈ నిబంధనలు జూన్ నెలలో కూడా అమల్లో కాబోతున్నాయి.

పాస్‌పోర్ట్ నిబంధనలలో కీలక మార్పులుపాస్‌పోర్ట్ దరఖాస్తుదారులకు కేంద్ర ప్రభుత్వం ముఖ్యమైన మార్పులు చేసింది. ఫిబ్రవరి 28 నాటి గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం, ఈ నిబంధనలు అమల్లోకి వచ్చాయి.పుట్టిన తేదీ ఐడెంటిటీలో మార్పులు:అక్టోబర్ 1, 2023 తర్వాత జన్మించినవారు: పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు బర్త్ సర్టిఫికెట్ తప్పనిసరి. అక్టోబర్ 1, 2023 కంటే ముందు జన్మించినవారు: వీరు పుట్టిన తేదీ రుజువుగా పాన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డ్ లేదా ఇతర గుర్తింపు పొందిన పత్రాలను ఉపయోగించవచ్చు. బర్త్ సర్టిఫికెట్ అవసరం లేదు.

# తెలంగాణ ఉద్యమకారుడు అద్దంకి దయాకర్ కు మంత్రివర్గం లో స్థానం కల్పించాలి

**గజ్జెల కాంతం, పిడమర్తి రవి.**



హైదరాబాద్,జూన్01(వృదయం పతినిధి): తెలంగాణ ఉద్యమకారుల కోటాలో తెలంగాణ ఉద్యమకారుడు అద్దంకి దయాకర్ కు, మాదిగ సామాజిక వర్గం నుండి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు మంత్రివర్గం లో స్థానం కల్పించాలని తెలంగాణ ప్రజాసంఘాల జె ఏ సి రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం మరియు ఓ యు జె ఏ సి రాష్ట్ర చైర్మన్ పిడమర్తి రవి విజ్ఞప్తి చేసారు. ఆదివారం తెలంగాణ ఉద్యమ కారుల రౌండ్ టేబుల్ సమావేశం హైద్రాబాద్ లక్డికా పూల్ లోని హోటల్ అశోక నందు తెలంగాణ ప్రజాసంఘాల జె ఏ సి రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం మరియు ఓ యు జె ఏ సి రాష్ట్ర చైర్మన్ పిడమర్తి రవిగార్ల ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా గజ్జెల కాంతం మాట్లడుతూ తెలంగాణ రాష్ట్రంలో 70 శాతం ఉన్న మాదిగలకు రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ లో మాదిగ సామాజిక వర్గానికి చెందిన విద్యావంతులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు అవకాసం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూనే మాల సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారులు అయినటువంటి అద్దంకి దయాకర్ కు మంత్రివర్గంలో చోటు కల్పించి తెలంగాణ ఉద్యమకారులను గౌరవించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కు విజ్ఞప్తి చేసారు.డాక్టర్ పిడమర్తి రవి మాట్లడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం చేసిన తెలంగాణ ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలము ఇళ్లు కట్టుకొనుటకు 25 లక్షల రూపాయలు ను అందించాలని, ఆలాగే ఉద్యమ కారులకు 25 వేల రూపాయల పెన్షన్ ను ఇవ్వాలని, ఉద్యోగ నియామకాలలో ఉద్యమ కారులకు అవకాశం కల్పించాలని, కార్పొరేషన్ పదవులలో ఉద్యమ కారులైనా మాదిగలకు మొదటి ప్రాధాన్యత నివ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి వెంకటేశ్ గౌడ్, మీసాల మల్లేశం, బొంకూరి సురేందర్ సన్ని, డాక్టర్ సంజీవ్ నాయక్,కోల శ్రీనివాస్, గజ్జెల ఆనందరావ్, గజ్జెల మల్లికార్జున్, బోరెల్లి సురేష్, క్యాదాసి ప్రభాకర్, సముద్రాల అజయ్, సుద్దాల లక్ష్మణ్, దేవరకొండ నరేష్, బొమ్మెర స్టాలిన్, నిమ్మల వీరన్న మీసాల మహేష్, గోసికి శంకర్, నీరుకుల్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పాండిత్యానికి ప్రతి రూపం విద్వన్మణి రాజన్న శాస్త్రి

నిరంతర పఠన మందే మనసును లగ్నం చేసి, సిద్ధి పొందిన సాహితీ తాపసి కొరిడె రాజన్న శాస్త్రి. కావ్య వ్యాఖ్యల్లో మల్లినాథసూరి వలె, శాస్త్ర వ్యాఖ్యలలో అభినవ గుప్తుని వలె, శ్లేష రచనలో శ్రీహర్షుని వలె, కమనీయ కవితలో కాళిదాసు వలె వచన రచనలో దండి వలె, ప్రసంగాలలో కవిసామ్రాట్ వలె భాసించిన బహుముఖ ప్రజ్ఞాశాలి రాజన్న శాస్త్రి. వేద వేదాంగ శాస్త్ర ఆగమ సకల కళలకు కాణాచి అయిన ధర్మపురి క్షేత్రంలో 1933 జూన్ 2న జన్మించిన శాస్త్రి, ఇంటి వద్ద వేద సంస్కృత అధ్యయనాలు చేసి, మహారాష్ట్ర, గుజరాత్, ఇతర ప్రాంతాలలో లబ్ద ప్రతిష్టులైన తాడూరి బాలకృష్ణ శాస్త్రి వద్ద కావ్య పాఠాలు, పాలెపు వేంకటరాయ శాస్త్రి చెంత, అద్వైత పూర్వ మీమాంసాదులను అభ్యసించారు. సంస్కృతాంధ్రాలలో ప్రైవేటుగా పరీక్షలు రాసి ఉపాధ్యాయ, అధ్యాపక స్థాయి నుండి, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్య స్థాయికి, స్వయం కృషితో చేరుకున్నారు. మనోహర కవితాధారలను స్రవించడమే కాకుండా, అమర భాషలు శ్లేషలో రెండర్థాలతో "బలి పుష్ప విలసితం"అనే పేరుతో కాకి, రాజకీయ నేతక్షుద్రవ్యంలో సమానులే అనే భావం ప్రకటితమ య్యేలా, ఆయన ద్వర్థి లఘు రచన సమస్త భారతావనిలో అభిమాన పాత్రతకు కారణమైంది. అలాగే , "గణనాయక స్తవం" పేరుతో రచన... పైకి గణపతి ప్రార్థన, తరచి చూడ, లోన నాయకుల ప్రస్తావన ఇమిడించుకుంది. "మధుపవి గీతి" లో తేనెను త్రాగుతున్న తుమ్మెదను వర్ణిస్తూ త్రాగుబోతు దుశ్చర్యలను శ్లేషార్థంతో విరచించారు. హరిహర స్తుతి మరో శ్లేష కావ్యం. చలన చిత్రాలు కళ, విజ్ఞానం అందించాల్సిన సాధనాలుగా ఉండాలని, కానీ అది హింస, అశ్లీలతతో కూడి ఉంటున్నాయని ఆవేదన భరిత సామాజిక బాధ్యతలు వ్యక్తీకరించారు. అలంకార శాస్త్ర గ్రంథం పరిష్కారమే కాకుండా, అల్లసాని పెద్దనామాత్యుని "మను చరిత్ర" లోని ధ్వని సిద్ధాంత అనువర్తనాన్ని పరిశోధన గ్రంథ రూపంలో వెలువరించి, ప్రతిభను చాటి చెప్పి, డాక్టరేట్ పొందారు. చిన్నయసూరి బాల వ్యాకరణానికి వ్యాఖ్యానం రాశారు. మరో రచన తారావళి గ్రంథం పండితామోదం పొంది, దివంగత ప్రధాని పీ.వీ.నరసింహా రావు ద్వారా సన్మానితుల చేసింది.

దివాకర్ల సాహితి ట్రస్టు నుండి పురస్కార గ్రహీతలు అయినారు. స్వర్ణ భారతి పురస్కారం లభించింది. హైదరాబాద్ సంస్కృత భాషా ప్రచార సమితికి "వైస్ ఛాన్సలర్" గా పనిచేసి సంస్కృత భాషామ తల్లికి నీరాజనాలు అందించే కృషి జరిపారు. దివాకర్ల పండిత మండలిలో "భువన విజయం' భారతా వరణం, శ్రీనాథ కనకాభిషేకాది రూపకాలలో విభిన్న పాత్రలు ధరించి జీవం పోశారు. తాము పుట్టువు నొంది, పెరిగిన ధర్మపురి క్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహుని సుప్రభాత శ్లోకాలు, నిత్య ఉషోదయ ప్రతిధ్వనులుగా, కొనసాగుతూ వస్తున్నాయి. భర్తృహరి శతక త్రయంకు సంబంధించి చతుర్థ శతకం పేరున, 1987 లో "ఓరియంటల్ కాన్ఫరెన్స్" లో నూతన ఆవిష్కరణలు గావించి, విశేషాలను వివరించారు. "వసుమతీ వసుధాకరం" పేరుతో రాసిన సంస్కృత నాటకం, నాలుగు దశాబ్దాల నాటి సంస్కరణలపై వెలుగొంది ఆకాశవాణి కేంద్రం ద్వారా ప్రసారమై, సంస్కృత భారతిలో ప్రచురితమైంది. "

# జాతీయ వీరత్వానికి చిహ్నంగా సింధూరం

**భోపాల్:** సింధూరం సంప్రదాయకంగా వివాహ బంధానికి చిహ్నమైనప్పటికీ, ఇప్పుడు అది నారీ శక్తి జాతీయ వీరత్వానికి చిహ్నంగా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను ఉదహరిస్తూ ఇది భారతీయ మహిళల ధైర్యం, శక్తి, సంకల్పాన్ని ప్రతిబింబిస్తోందని ఆయన చెప్పారు. మధ్యప్రదేశ్ భోపాల్‌లో శనివారం నిర్వహించిన మహిళా శక్తీకరణ మహా సమ్మేళనంలో ప్రధానమంత్రి పాల్గొన్నారు. దేవి అహల్యాబాయి హోల్కర్ 300వ జన్మదినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.

### పేదలకు సాయం..

దేవుని ఆరాధన, ప్రజల సేవకు దేవి అహల్యాబాయి ఎలాంటి భేదం చూపలేదని ప్రధాని మోదీ అన్నారు. ఆమె పేదల జీవితాల్లో పురోగతి కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని చెప్పారు. కాశీలో సేవ చేసే అవకాశం నాకు లభించడం సంతోషకరమన్నారు. అక్కడే అహల్యాబాయి అభివృద్ధి పనులకు మొదట పునాది వేశారని మోదీ గుర్తు చేసుకున్నారు. ఆమె మహిళలను చేనేత రంగంలో శక్తివంతం చేశారని, నీటి సంరక్షణతో రైతులు ఎక్కువ ఆదాయం పొందేలా సహాయపడ్డారని వెల్లడించారు. స్త్రీలకు కూడా ఆస్తి హక్కులు ఉండాలని, భర్తలు అకాల మరణం చెందినా తిరిగి వివాహం చేసుకోవచ్చని అహల్యా ఆ కాలంలో చెప్పారని మోదీ అన్నారు.



### అనేక కుటుంబాలకు

అహల్యాబాయి గిరిజన సమూహాల కోసం కూడా కృషి చేశారని, వారికి వ్యవసాయ భూములు కేటాయించి అభివృద్ధికి తోడ్పడ్డారని ప్రధాని అన్నారు. జూనాగఢ్ నుంచి కుటుంబాలను మహేశ్వర్‌కు తీసుకొచ్చి, మహేశ్వరీ చీరల తయారీలో నైపుణ్యం నేర్పించారన్నారు. ఇది ఇప్పటికీ అనేక కుటుంబాలకు ఆదాయ వనరుగా ఉందని మోదీ తెలిపారు. అహల్యాబాయి అభివృద్ధి, పురోగతికి చిహ్నమని.. ప్రజలు ఇచ్చిందే మనకు సొంతమని ఆమె చెప్పారని మోదీ ప్రస్తావించారు.

### మహిళల కోసం..

ప్రస్తుత ప్రభుత్వం నీటి సరఫరా, గ్యాస్ కనెక్షన్, విద్యుత్ సరఫరా, వైద్య సంక్షేమ పథకాల ద్వారా సమాజ పురోగతి కోసం కృషి చేస్తోందన్నారు మోదీ. గతంలో మహిళలు తమ అనారోగ్యాలను దాచుకునేవారు. తమ కుటుంబంపై భారం కాకూడదని భావించేవారు. కానీ, ఇప్పుడు ఆయుష్మాన్ భారత్ యోజన ద్వారా ఐదు లక్షల రూపాయల వరకూ వైద్య సహాయం పొందుతున్నారని మోదీ చెప్పారు. మూడు కోట్ల మహిళలను లఖ్‌పతి దీదీలుగా చేస్తామని మేము వాగ్దానం చేశాం. ఇప్పుడు వేలాది మంది మహిళలు స్వయం సహాయక బృందాలతో అనుసంధానమై ఉన్నారు. భారతదేశం గొప్ప సంస్కృతి కలిగిన దేశం. మన సంప్రదాయంలో సింధూరం నారీ శక్తికి చిహ్నం. శ్రీరాముడిని ఆరాధించడానికి హనుమంతుడు కూడా సింధూరం ఉపయోగించాడని ప్రధాని మోదీ ప్రస్తావించారు.

# పాక్ చైనాపై ఆధారపడితే.. భారత్ సొంతంగా నిలదొక్కుకుంది

**ఇంటర్నెట్‌డెస్క్:** దేశీయంగా బలోపేతం చేసుకున్న వ్యవస్థలతోనే ఆపరేషన్ సిందూర్ చేపట్టామని సీడీఎస్ అనిల్ చౌహాన్ పేర్కొన్నారు. శనివారం సింగపూర్‌లో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా చౌహాన్ ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడారు. 'పాకిస్థాన్ సొంత రక్షణవ్యవస్థలు బలంగా లేకపోవడంతో చైనాపై ఆధారపడింది. భారత్ ఆకాశ్ వంటి స్వదేశీ వ్యవస్థలనే ఉపయోగించింది. స్పేస్, శాటిలైట్ ఇంటెలిజెన్స్ అందరికీ అందుబాటులో ఉంది. మేము మా సొంత శాటిలైట్ వనరులతో సమర్థమంతంగా ఉగ్రశిబిరాలపై దాడులు నిర్వహించాం. ఆ సమయంలో చైనా లేదా విదేశీ శాటిలైట్ చిత్రాలపై దాయాది దేశం ఆధారపడింది. వారికి ఏ దేశం నుంచి అవి అందాయో స్పష్టంగా తెలియదు కానీ.. వారి మిత్రదేశాల నుంచే అంది ఉండవచ్చు. వాయు రక్షణ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నాం.
ఫలించిన భారత్ దౌత్యం.. పాక్ గురించి నిజాలు తెలుసుకున్న కొలంబియా ఆధునిక రక్షణ వ్యవస్థలో సొంతంగా నిలదొక్కుకుంటున్నాం. ఆత్మనిర్భర్ భారత్‌తోనే ఇది సాధ్యమవుతోంది. స్టార్టప్‌లు, ఎంఎస్‌ఎంఈలు, పెద్ద పరిశ్రమలు ఇప్పుడు రక్షణవ్యవస్థలో పెట్టుబడులు పెడుతున్నాయి. ఇదే మా అతిపెద్ద బలం? యుద్ధమంటూ వచ్చినప్పుడు నష్టం జరుగుతుంది. అయితే, నష్ట తీవ్రత కంటే.. ప్రత్యర్థులపై మన స్పందన ఎలా ఉందనేది ముఖ్యం. కేవలం మూడు రోజుల్లోనే సమర్థమంతంగా, పౌరులకు ఎలాంటి నష్టం కలిగించకుండా



మేం స్పందించాం' అని చౌహాన్ పేర్కొన్నారు. ఈసందర్భంగా భారత్ దీర్ఘకాల యుద్ధాలను ఎప్పుడూ కోరుకోదని.. అది దేశ అభివృద్ధిని మందగిస్తుందన్నారు. అలాగే రక్షణ రంగంలో ఆటోమేషన్ విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

### పాక్ ప్రచారం తప్పు..

ఆరు యుద్ధ విమానాలను కూల్చామంటూ పాక్ చేస్తోన్న ప్రచారం పూర్తిగా తప్పు అని సీడీఎస్ కొట్టిపారేశారు. యుద్ధ విమానాలను నేలకూల్చిన అంశం ముఖ్యం కాదని అంతర్జాతీయ మీడియాతో మాట్లాడారు. అలాగే ఆ విమానాల సంఖ్యను వెల్లడించలేదు.

# రాహుల్ గాంధీ, ప్రియాంకలను చూస్తే... మనకు కనిపించని ఆదర్శ నీతి

**న్యూఢిల్లీ :** రాహుల్ గాంధీ, ప్రియాంకా వాద్రా పరిచయం అక్కరలేని పేర్లు. రాహుల్‌గాంధీ ఎప్పటి నుంచో ప్రత్యకక్ష రాజకీయాల్లో ఉంటున్నారు. ఇక మొన్నటి వరకు పరోక్ష రాజకీయాలో కీలక పాత్ర పోసించిన ప్రియాంక వాద్రా కూడా ఇప్పుడు ప్రత్యేక రాజకీయాలోఅడుగు పెట్టారు. లోక్‌సభ ఉప ఎన్నికల్లో పోటీచేసి గెలిచారు. భారత రాజకీయాల్లో అత్యంత ప్రముఖ మైన నెహ్రూ–గాంధీ కుటుంబానికి చెందిన సోదరులు. వీరి తాత జవహర్‌లాల్ నెహ్రూ, అమ్మమ్మ ఇందిరా గాంధీ, తండ్రి రాజీవ్ గాంధీ?భారత ప్రధానమంత్రులుగా పనిచేసిన వారసత్వంలో భాగంగా, రాహుల్ మరియు ప్రియాంకా రాజకీయ జీవనం కూడా సమాజ సేవ, నాయకత్వంతో నిండి ఉంది. వీరికి ప్రాంతీయ పార్టీల వారసుల తరహాల్లో అధికార ఆకాంక్ష లేదు. పదవుల కోసం పోటీ కన్నా, ఒకరికోసం ఒకరు నిలబడటం, త్యాగాలు చేయడం ద్వారా ఆదర్శంగా నిలుస్తారురాహుల్ గాంధీ 2004లో అమేథీ నుంచి లోక్‌సభ సభ్యుడిగా రాజకీయ జీవనం ప్రారంభించారు, అదే సమయంలో ప్రియాంకా తన తల్లి సోనియా గాంధీ, సోదరుడి తరఫున ఎన్నికల ప్రచారాల్లో కీలక పాత్ర పోషించారు. 2019లో ప్రియాంకా అధికారికంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా నియమితులై, ఉత్తర ప్రదేశ్‌లో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేశారు. 2024లో రాహుల్ వయనాడ్ స్థానాన్ని వదులుకోవడంతో, ప్రియాంకా ఆ స్థానం నుంచి లోక్‌సభకు ఎన్నికై, కాంగ్రెస్ పార్టీకి మరో బలమైన స్వరంగా మారారు. ఈ సందర్భంలో రాహుల్, ప్రియాంకా కోసం ప్రచారం చేస్తూ, వయనాడ్‌ను కేరళలో అత్యుత్తమ పర్యాటక కేంద్రంగా మార్చాలని సవాల్ విసిరారు, ఇది వారి సోదర బంధాన్ని మరింత హైలైట్ చేసింది..ప్రాంతీయ పార్టీల్లో పదవులు కూడా వారసత్వంగానే వస్తుంటాయి. కొడుకు, కూతురునే అధినేతలు వారసులుగా ప్రకటించే సంప్రదాయం ఉంది. అలా ఇవ్వని పక్షంలో గొడవలు పార్టీని చీల్చినవారూ ఉన్నారు. కానీ, రాహుల్, ప్రియాంకా మధ్య అధికార ఆధిపత్యం కోసం ఎలాంటి పోటీ లేదు. రాహుల్ 2024 ఎన్నికల్లో రాయ్‌బరేలీ, వయనాడ్ రెండు స్థానాల్లో గెలిచినప్పుడు, వయనాడ్ స్థానాన్ని ప్రియాంకా కోసం



వదిలిపెట్టారు, ఇది వారి నిస్వార్థ స్వభావాన్ని చాటుతుంది. ప్రియాంకా కూడా రాయ్‌బరేలీ, అమేథీలలో తన తల్లి, సోదరుడి కోసం నిరంతరం కృషి చేస్తూ, పార్టీ కార్యకర్తల మధ్య విభేదాలను సమన్వయం చేసేందుకు తన వంతు కృషి చేశారు. వీరి ఈ త్యాగ గుణం, ఒకరి విజయం కోసం మరొకరు వెనక్కి తగ్గడం ద్వారా, రాజకీయాల్లో అరుదైన సోదర బంధానికి ఉదాహరణగా నిలుస్తుంది.రాహుల్, ప్రి యాంకా బంధం కేవలం రాజకీయ సహకారానికే పరిమితం కాదు, ఇది వ్యక్తిగత స్థాయిలో కూడా లోతైన ప్రేమను ప్రతిబింబిస్తుంది. రాహుల్ తన సోదరి కోసం వయనాడ్ స్థానాన్ని వదులుకోవడం, ప్రియాంకా తన సోదరుడి ఎన్నికల ప్రచారాల్లో అండగా నిలవడం, ఈ చర్యలు వారి పరస్పర గౌరవాన్ని, ప్రేమను చాటుతాయి. వారి త్యాగాలు, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, సమాజ సేవ కోసం చేసిన కృషి, వారి బంధానికి గుర్తుగా నిలుస్తాయి. మొన్నటి వరకు షర్మిల, ప్రస్తుతం కల్వకుంట్ల కవిత రాజకీయ వారసత్వం కోసం అంతర్గత విషయాలను బయట పెడుతున్నారు. పార్టీలో చిచ్చుర పడుతున్నారు. అయితే వారసత్వ రాజకీయాలపై తరచూ విమర్శలు వచ్చినప్పటికీ, రాహుల్, ప్రియాంకా తమ నాయకత్వంతో ఆ విమర్శలను తిప్పికొడుతున్నారు. అధికార దాహం కంటే, పార్టీ లక్ష్యాలను సమాజ సేవను ప్రాధాన్యతగా భావించే వీరి వైఖరి రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తుంది. ప్రియాంకా ఉత్తర ప్రదేశ్‌లో మహిళా సాధికారత కోసం "లడ్కీ హూం, లడ్ సక్తీ హూం" ప్రచారం, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా సామాజిక సామరస్యం కోసం చేసిన కృషి వీరి నీతి ఆధారిత రాజకీయాలకు నిదర్శనం.

## దేశంలో కోవిడ్ కలకలం



**ఢిల్లీ:** దేశంలో మళ్లీ కోవిడ్ కలకలం సృష్టిస్తోంది. క్రమంగా కేసుల సంఖ్య పెరుగుతోంది. 3,395కు యాక్టివ్ కేసులు చేరాయి. గత 24 గంటల్లో కోవిడ్‌తో నలుగురు మృతి చెందారు. యూపీ, ఢిల్లీ, కర్ణాటక కేరళలో ఒక్కొక్కరు మృతి చెందారు. కోవిడ్ నుంచి కోలుకుని 1435 మంది ఆసుపత్రుల నుంచి డిశ్చార్జ్ అయ్యారు. 8 రాష్ట్రాలలో కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. ఢిల్లీలో 375, గుజరాత్‌లో 265, కర్ణాటకలో 254, కేరళలో 1336, మహారాష్ట్రలో 467, తమిళనాడులో 185, వెస్ట్ బెంగాల్‌లో 205, ఉత్తరప్రదేశ్‌లో 117 కోవిడ్ కేసులు నమోదయ్యాయి. రద్దీ ప్రదేశాల్లో తిరిగేటప్పుడు మాస్కులు ధరించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో కరోనా కలకలం రేపింది. పాల్వంచ కేటీపీఎస్ కర్మాగారంలో విధులు నిర్వహించే వెంకట్ అనే వ్యక్తి కరోనా వచ్చినట్లు కేటీపీఎస్ హాస్పిటల్ వైద్యులు నిర్ధారించారు. కాగా, ఏపీలో కోవిడ్ కేసులు పెరుగుతున్నా కానీ.. ప్రజలను అప్రమత్తం చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనే విమర్శలు వస్తున్నాయి. ఏలూరు జిల్లాలో కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. కలెక్టరేట్‌లోని ముగ్గురు ఉద్యోగులకు వైరస్ సోకింది. జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడుతున్న ముగ్గురికి కోవిడ్ పరీక్షలు నిర్వహించగా పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు సమాచారం. అయితే.. ఈ విషయాన్ని గోప్యంగా ఉంచిన అధికారులు.. వైద్యుల సూచన మేరకు ఆ ముగ్గురు ఉద్యోగుల్ని ఐసోలేషన్‌కి పంపించారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న స్థానికులు ఆందోళనకు గురయ్యారు. తమను అప్రమత్తం చేయకుండా అధికారులు ఇలా వ్యవహరించడం ఏంటని మండిపడుతున్నారు. ఏపీలో విశాఖపట్నం, కోనసీమ, పశ్చిమగోదావరి, గుంటూరు.. ఇలా కేసులు వెలుగు చూశాయి. కడపలో కరోనా కేసు వెలుగు చూస్తే.. దానిని అధికారులు దాచిపెట్టే ప్రయత్నం చేయడం తెలిసిందే.

## ఏం భయంలేదు.. మళ్లీ అధికారం మనదే..



చెన్నై: 'మదురైలో డీఎంకే సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిద్దాం... 2026 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి తీరుదాం' అంటూ డీఎంకే కార్యకర్తలకు పార్టీ అధ్యక్షుడు స్టాలిన్ బహిరంగ లేఖ రాశారు. తన సారథ్యంలోని ద్రావిడ మోడల్ ప్రభుత్వ పనితీరుపై ఏదో ఒక విమర్శ చేయాలన్న ధోరణితోనే విపక్షాల వ్యవహారశైలి ఉంది. వచ్చే ఎన్నికల్లో బలమైన డీఎంకే కూటమిని ఎదుర్కోలేక అనేక పార్టీలను కలుపుకుని కూటమిగా ఏర్పడటం లేదా రహస్యంగా సమావేశమై మంతనాలు జరుపుతున్నాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇందులోభాగంగా మదురైలో పార్టీ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించాలని భావించి, స్థలాన్ని కూడా రాష్ట్ర మంత్రులు కేఎన్ నెహ్రూ, ఏవీ వేలు, తంగం తెన్నరసు పరిశీలించారని, జూన్ ఒకటో తేదీ ఉదయం 9 గంటలకు మదురైలో పార్టీ సర్వసభ్య సమావేశం జరుగుతుందని స్టాలిన్ తెలిపారు.. ఈ సమావేశం విజయవంతమయ్యేలా సర్వసభ్యులతో పాటు పార్టీ నేతల సహాయ సహకారాలందించాలి. 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు స్టాలిన్ పిలుపునిచ్చారు.

## లాలూకు చుక్కెదురు



**న్యూఢిల్లీ:** ఆర్జేడీ అధినేత, మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్‌కు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. ల్యాండ్ ఫర్ జాబ్స్ స్కామ్ కేసులో ట్రయల్ కోర్టు విచారణ నిలుపుదల కోరుతూ ఆయన వేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. ఇప్పటికే ఈ అంశం ప్రత్యేక న్యాయమూర్తి ముందు వాదనలకు సిద్ధంగా ఉందని, ఈ తరుణంలో స్టే కుదరదని స్పష్టం చేసింది. 2004 నుంచి 2009 వరకు కేంద్రంలో యూపీఏ హయాంలో లాలూ రైల్వే మంత్రిగా పని చేశారు. 2008–09 మధ్య రైల్వే ఉద్యోగాలకు నియామక ప్రక్రియ జరగ్గా.. అందులో కొన్ని అవకతవకలు చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. కొందరు అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చేందుకు వారి నుంచి లాలూ కుటుంబం భూములు, ఇతర ఆస్తులను లంచంగా తీసుకున్నట్లు ఆరోపణలు రావడంతో సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ అభియోగాలతో ఆయనతోపాటు మరో 15 మందిపై 2022 మే 18న సీబీఐ కేసు నమోదు చేసి విచారణ చేపట్టింది. అదే ఏడాది అక్టోబరులో తొలి ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేయగా, 2023 జులై 3న మరో ఛార్జ్‌షీట్‌ను సమర్పించింది. ల్యాండ్ ఫర్ జాబ్స్ స్కామ్ కేసును ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరుపుతోంది. ఈ కేసులో లాలూ, ఆయన కుటుంబ సభ్యులకు ట్రయల్ కోర్టు గతంలో బెయిల్ కూడా ఇచ్చింది. జూన్ 2వ తేదీన ఈ కేసులో తర్వాతి విచారణ జరగనుంది.

## మావోయిస్టు కేంద్ర కమిటీ కీలక ప్రకటన

**చత్తీస్‌ఘడ్:** జూన్ 10వ తేదీన భారత్ బంద్‌కు పిలుపునిస్తున్నట్లు మావోయిస్టు కేంద్ర కమిటీ స్పష్టం చేసింది. 27 మంది మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌కు నిరసనగా బంద్?కు పిలుపునిచ్చింది. అదే సమయంలో జూలై 11 నుంచి ఆగస్టు 3వ తేదీ వరకూ అమరుల స్మారక సభలు నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ్ పేరుతో లేఖ విడుదల చేసింది. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టుల లేకుండా చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అనేక ఆపరేషన్లు నిర్వహిస్తోంది. ఇందులో ఆపరేషన్ కగార్ ఒకటి. ఇది గతేడాది నుంచి ఊపందుకోగా, ఈ ఆపరేషన్ అనేక మంది మావోయిస్టుల కీలక నేతలు హతమయ్యారు. దేశ వ్యాప్తంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కేంద్రం తన చర్యలను ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం తమతో చర్చలు జ.రపాలని కూడా మావోయిస్టు కేంద్ర కమిటీ ఇదివరకే విన్నవించింది. అయితే మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా పని చేస్తున్న కేంద్ర ప్రభుత్వంపై నిరసన భారత్ బంద్ కు పిలుపునిచ్చింది మావోయిస్టు కేంద్ర కమిటీ.

# బిజినెస్

## 2024-25 జీడీపీ వృద్ధి 6.5 శాతం




గత ఆర్థిక సంవత్సరం (2024-25) నాలుగో త్రైమాసికం (క్యూ4)లో జీడీపీ వృద్ధి రేటు మార్కెట్ అంచనాలను మించి ఏడాది గరిష్ఠ స్థాయి 7.4 శాతానికి పెరిగింది. ప్రైవేట్ వినియోగం పుంజుకోవడంతో పాటు నిర్మాణం, తయారీ రంగాలు మంచి పనితీరును కనబర్చడం ఇందుకు దోహదపడింది. క్యూ4 వృద్ధి దన్నుతో 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తానికి జీడీపీ వృద్ధి 6.5 శాతంగా నమోదైంది. ఇది నాలుగేళ్ల కనిష్ఠ స్థాయి, 2023-24 వృద్ధి రేటు 9.2 శాతంతో పోలిస్తే బాగా తగ్గినప్పటికీ, ఈ ఫిబ్రవరిలో కేంద్ర ప్రభుత్వం అంచనా వేసిన స్థాయిలోనే ఉంది. అంతేకాదు, చైనాతో పోలిస్తే భారత్ మెరుగైన స్థితిలో ఉంది. ఈ జనవరి-మార్చిలో చైనా జీడీపీ వృద్ధి 5.4 శాతమే. వార్షిక, త్రైమాసిక వృద్ధిపరంగా ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న బడా ఆర్థిక వ్యవస్థగా భారత్ తన అగ్రస్థానాన్ని కొనసాగించింది. వరుసగా నాలుగేళ్లుగా భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లోకెల్లా అధిక వృద్ధిని నమోదు చేస్తోంది. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి భారత ఆర్థిక వ్యవస్థ పరిమాణం రూ.330.68 లక్షల కోట్లకు (3.9 లక్షల కోట్ల డాలర్లు) చేరుకుంది. తద్వారా ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ మొదటి నాలుగు స్థానాల్లో ఉన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26)లో 6.3-6.8 శాతం వృద్ధి రేటుతో భారత్ జపాన్‌ను అధిగమించి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే అవకాశాలున్నాయి. మరికొన్నేళ్లలో భారత ఎకానమీ సైజు 5 లక్షల కోట్ల డాలర్లకు చేరుకోవచ్చని అంచనా.

## నాలుగేళ్లలో రూ.8,000 కోట్ల పెట్టుబడులు




అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజెస్.. వచ్చే మూడు నుంచి నాలుగేళ్ల కాలంలో రూ.8,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. ఈ పెట్టుబడులతో దేశవ్యాప్తంగా కొత్తగా 4,300 పడకలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపింది. కొత్త హాస్పిటల్స్ ఏర్పాటు సహా ప్రస్తుత హాస్పిటల్స్ విస్తరణ ద్వారా ఈ అదనపు పడకలను చేర్చుకోనున్నట్లు అపోలో హాస్పిటల్స్ పేర్కొంది. ఇప్పటికే తొలి దశలో 2,000 పడకల ఏర్పాటుకు సంబంధించిన పనులు సాగుతున్నాయని పేర్కొంది. జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ హాస్పిటల్స్ విస్తరణ ద్వారా 160 పడకలు చేర్చుకోవటంతో పాటు గచ్చిబౌలిలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న హాస్పిటల్‌తో హైదరాబాద్‌లో మొత్తం పడకల సంఖ్య 1,400కు చేరుకోనుందని తెలిపింది. అలాగే బెంగళూరులో 200 పడకల సామర్థ్యం గల హాస్పిటల్ కొనుగోలుతో పాటు కొత్త హాస్పిటల్ ఏర్పాటుతో మొత్తం పడకల సంఖ్య 1,500కు చేరుకోనుందని పేర్కొంది. మరోవైపు పుణె, కోల్‌కతా, ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో నెలకొల్పుతున్న హాస్పిటల్స్ కూడా ఈ ఏడాది అందుబాటులోకి రానున్నాయని తెలిపింది. క్యూ4 ఆదాయం రూ.5,592 కోట్లు: మార్చితో ముగిసిన చివరి త్రైమాసికం (క్యూ4)లో అపోలో హాస్పిటల్స్ రూ.5,592 కోట్ల కన్సాలిడేటెడ్ ఆదాయంపై రూ.390 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఇదే కాలం (రూ.254 కోట్లు)తో పోల్చితే లాభం 54 శాతం వృద్ధి చెందగా ఆదాయం (రూ.4,944 కోట్లు) 13 శాతం పెరిగింది. పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను రూ.21,794 కోట్ల ఆదాయంపై రూ.1,446 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. కాగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.5 ముఖ విలువ కలిగిన ప్రతి షేరుకు రూ.10 తుది డివిడెండ్‌ను డైరెక్టర్ల బోర్డు సిఫారసు చేసింది.

# ఉషా సరికొత్త ఉత్పత్తులు



భారత దేశంలో ఉన్న వినియోగదారుల మన్నికైనా వస్తువులను అందించే బ్రాండ్ ఉషా. ఈ అంతర్జాతీయ బ్రాండ్ తాజాగా మూడు వంటగది పరికరాలైన 1200వా వీ+ మిక్సర్ గ్రైండర్, ఉషా కోల్ట్ ప్రైమ్ మిక్సర్ గ్రైండర్, ఉషా ఓ టి జి 20 ఎల్ ఒవెన్ టోస్టర్ గ్రిల్లర్ తో విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. అధిక పనితీరు, ఆధునిక జీవనం కోసం తయారు చేయబడినది. "భారత గృహాలు మారుతున్న జీవ విధానాన్ని, విభిన్న అలవాట్లను ఆస్వాదిస్తున్నందున సామర్థ్యం, డిజైన్, వాడుక ని కలగలిపి అందించే ఉత్పత్తులను అందించడం మనం ముఖ్యమైన లక్ష్యం. ప్రతి ఒక్క పరికరం సాటిలేని వంట అనుభవాన్ని అందించడానికి తగ్గట్టు ఎక్కడా చూడని ఫీచర్స్ ని, ఆలోచనాత్మకమైన డిజైన్ ని అందిస్తున్నాయి."లాంచ్ గురించి మాట్లాడుతూ ఉషా ఇంటర్నేషనల్ పరికరాల ప్రెసిడెంట్ మిస్టర్ రామ్ సుందర్శన్ అన్నారు. ఉషా 1200 జె ఎం జి (టర్బో ఎక్స్) మిక్సర్ గ్రైండర్. ఎక్కువ నాణ్యత కలిగిన 1200 వా, 100 కాపర్ మోటార్ తో పాటు రెండు బాల్ బేరింగ్ ల తో పాటు 24,000 ర్పావిని అందిస్తుంది. అది గట్టి పదార్థాలైన పసుపు వంటి వాటిని కూడా చాలా సులభంగా గ్రైండ్ చేయగలదు. ముఖ్యమైన ఫీచర్స్ లో సులభమైన వాడుక కోసం క్లిప్ పెట్టి లాక్ చేసే జార్ లను, మూడు ఇంతల వేగం కలిగిన సెట్టింగ్ లను ఇంచ్ ల తో గ్రైండింగ్ ని మెత్తగా చేస్తాయి. 90 నిమిషాల నిరంతర పని సమయాన్ని అందించగలవు. అది నాలుగు గ్రేడ్ ల స్టెయిన్ లెస్ స్టీల్ బ్లేడ్ లతో వస్తుంది. పోలీ కార్బొనేట్ మూతలను, స్వీయ పనితీరుని మెరుగుపరిచే బ్రాన్జ్ బుష్ లతో, స్టెయిన్ లెస్ స్టీల్ బ్లేడ్ లతో వస్తుంది. షాక్ నిరోధక ఏబీఎస్ శరీరంతో, యాంటీ స్కిడ్ పాదంతోపాటు వచ్చే వల్ల జాలీతో టర్బో ఎక్స్ యొక్క ధర ?10,290 ఉంటుంది మరియు అది 2 సంవత్సరాల ఉత్పత్తి వారంటీ తోపాటు 5 ఏండ్ల మోటార్ వారంటీతో వస్తుంది. చక్కని డిజైన్ తో పాటు మంచి పనితీరుతో రావడం వల్ల ఉషా కోల్ట్ ప్రైమ్ మిక్సర్ గ్రైండర్ మన రోజువారీ వాడుక కోసం డిజైన్ చేయబడినది. అది 500 వా, 100% కాపర్ మోటార్ తో పాటు 20,000 ర్పావి వేగం తో వస్తుంది మరియు దానిలో మూడు స్టెయిన్ లెస్ స్టీల్ జార్స్ ఉంటాయి దాని తోపాటు 4 ఫిన్ టెక్నో బ్లేడ్ లను, లీక్ లేని ఫ్లెక్సీ మూతలను మరియు ఎర్గనమిక్ హ్యాండిల్ లను కలిగి ఉంటుంది. అవి తడి మరియు పొడి గ్రైండింగ్ లకు మరియు చట్నీ లకు బాగా పనికొస్తాయి. ఈ పరికరం మూడు వేగాల కలిగిన సెట్టింగ్ లను, డ్యూయల్ వేగం కలిగిన ఇంచింగ్ తో పాటు మెరుగైన నియంత్రణ ని అందిస్తుంది. దాని డిజైన్ లో షాక్ ప్రూఫ్ ఏబీఎస్ శరీరం, క్రోమ్ డీటైలింగ్, జారిపోకుండా ఉండే విధంగా అదనపు భద్రత కోసం రక్షణ ప్లగ్ ని అందిస్తుంది. కోల్ట్ ప్రైమ్ ధర ?4,690. అది 2- సంవత్సరాల ఉత్పత్తి వారంటీ తో పాటు, 5 సంవత్సరాల మోటార్ వారంటీని, రెండు ఏండ్ల ఉచిత ఇంటి సవేలను కలిగి ఉంటుంది.

# గోల్డ్ లోన్స్‌పై కేంద్రం కీలక నిర్ణయం.. కొత్త మార్గదర్శకాలు ప్రతిపాదనలో ఆర్‌బీఐ!

ఇంట్లో ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి రుణం తీసుకోవడాన్ని గోల్డ్ లోన్ అంటారు. దీనికి సంబంధించి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏకరీతి నియమాలను రూపొందించాలని నిర్ణయించింది. భారతదేశంలో బంగారాన్ని పెట్టుబడిగా భావిస్తారు. ఇది కష్ట సమయాల్లో ఉత్తమ మూలధనంగా ఉపయోగపడుతుంది. బహుశా ఈ నమ్మకం వల్లనే, పురాతన కాలం నుండి దేశంలో 'గోల్డ్ లోన్' లాంటి సౌకర్యం ఉంది. 'మదర్ ఇండియా' సినిమాలోని 'బిర్జు' ని మీరు గుర్తుంచుకునే ఉంటారు. అతను తన తల్లి తనఖా పెట్టిన గాజులను సుఖి లాలా నుండి విడిపించుకుంటాడు. ఎందుకంటే అతని తల్లి ఆ గాజులకు బదులుగా లాలా నుండి అప్పు తీసుకుంది. గతంలో, గ్రామాలు, పొరుగు ప్రాంతాలలో, ధనవంతులు లేదా వడ్డీ వ్యాపారులు తమ బంగారాన్ని తాకట్టుగా ఉంచి అవసరమైన వారికి నగదు ఇచ్చేవారు. అప్పుడు ఈ బంగారం తరచుగా జప్తు చేయడం జరిగేది. తరువాత, దీని నుండి ప్రజలను రక్షించడానికి, బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు బంగారు రుణాల అందించడం ప్రారంభించాయి. ఇప్పుడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులు, ఈ బంగారు రుణ సౌకర్యాన్ని ఏకరీతి నిబంధనల పరిధిలోకి తీసుకురావాలని కోరుకుంటోంది.



సామాన్యుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఆర్‌బిఐకి అనేక సూచనలు చేసింది. భారత రిజర్వ్ బ్యాంక్ రూపొందించిన బంగారు రుణాల కోసం ఏకరీతి నియమాల ముసాయిదాను ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం సమీక్షించింది. దీని తరువాత, కొత్త నిబంధనలను అమలు చేసే ముందు అనేక విషయాలను దృష్టిలో ఉంచుకోవాలని =దీ×ని కోరింది. సామాన్యులకు బంగారు రుణం అవసరమని దృష్టిలో ఉంచుకుని, కొత్త నిబంధనలను అమలు చేస్తున్నప్పుడు, చిన్న మొత్తాలకు రుణాలు తీసుకునే వారిపై ప్రతికూల ప్రభావం చూపకూడదని ప్రభుత్వం పేర్కొంది. అంతే కాదు, వీలైతే, రూ. 2 లక్షల వరకు బంగారు రుణం తీసుకునే వ్యక్తులను ఆర్‌బిఐ ఈ కఠినమైన నిబంధనల పరిధికి దూరంగా ఉంచాలి. తద్వారా చిన్న రుణగ్రహీతలు త్వరగా, సకాలంలో బంగారు రుణాన్ని పొందవచ్చు. ఈ బంగారు రుణ నియమాలను సరిగ్గా అమలు చేయడానికి సమయం పడుతుంది. కాబట్టి, దాని సన్నాహాలు పూర్తి చేసిన తర్వాత, జనవరి 1, 2026 కి ముందు దీనిని అమలు చేయకూడదని కేంద్ర మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ సూచనలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమీక్షిస్తోంది. త్వరలో దానిపై నిర్ణయం తీసుకోవచ్చు. అదే సమయంలో, ప్రభుత్వం తన సూచనలపై, ఈ విషయానికి సంబంధించిన అన్ని వాటాదారులను ఆర్‌బిఐ సంప్రదిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ఇది సామాన్య ప్రజల నుండి సూచనలను కూడా పొందుతుంది. కొత్త నిబంధనల ప్రకారం, వెండి ఆభరణాలు, నాణేలను తాకట్టు పెట్టడం ద్వారా కూడా రుణాలు తీసుకోవచ్చు. దీనికి కూడా ఆర్‌బిఐ ప్రమాణాలను నిర్దేశిస్తుంది. ఇది 925 స్వచ్ఛత వెండికి చెల్లుబాటు కావచ్చు. ఇది కాకుండా, బంగారు రుణం కోసం కస్టమర్‌తో సంతకం చేసే ఒప్పందంలో ప్రతి నియమం గురించి పూర్తి సమాచారం

# గుజరాత్ గుండె పగిలింది!

# స్పోర్ట్స్

**ఇంటర్నెట్ డెస్క్:** ఐపీఎల్ 2025లో భాగంగా శుక్రవారం గుజరాత్ టైటాన్స్ ముంబయి ఇండియన్స్ మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ జరిగింది. ఈ పోరులో మొదట బ్యాటింగ్ చేసిన ముంబయి 20 ఓవర్లకు 5 వికెట్లు నష్టపోయి 228 పరుగులు సాధించింది. ఛేదనలో గుజరాత్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 208 రన్స్ చేయగలిగింది. ఇలా కీలకమైన పోరులో 20 పరుగుల తేడాతో ఓటమి పాలై, ఇంటిముఖం పట్టింది. గుజరాత్ ఓటమిని జీర్ణించుకోలేకపోయిన అభిమానులు, ఆ జట్టు ఆటగాళ్ల కుటుంబసభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. మ్యాచ్ అనంతరం గుజరాత్ టైటాన్స్ కోచ్ ఆశిష్ నెహ్రా కుమారుడు స్టాండ్స్‌లో ఏడుస్తూ కనిపించాడు. అలాగే శుభ్‌మన్ గిల్ సోదరి కూడా కన్నీరు కార్చారు. ఈ మ్యాచ్‌లో మూడు క్యాచ్‌లను గుజరాత్ టైటాన్స్ ఆటగాళ్లు జారవిడిచారు. ఇవే వారిని విజయానికి దూరం చేశాయి. మూడు పరుగుల వద్ద రోహిత్ శర్మ ఇచ్చిన క్యాచ్‌ను గెరాల్డ్ కొయెట్జీ జారవిడిచాడు. తర్వాత 12 పరుగుల వద్ద హిట్‌మ్యాన్ ఇచ్చిన క్యాచ్‌ను కుశాల్ మెండిస్ కూడా ఒడిసి పట్టుకోలేకపోయాడు. ఈ తప్పిదాలు మ్యాచ్‌ను మలుపు తిప్పాయి. తనకు వచ్చిన లైఫ్‌లను సద్వినియోగం చేసుకున్న రోహిత్ 4 సిక్సర్లు, 9 ఫోర్ల సాయంతో ఏకంగా 81 పరుగులు చేశాడు. సూర్యకుమార్ యాదవ్ ఇచ్చిన క్యాచ్‌ను కూడా మెండిస్ వదిలేశాడు. దీని తర్వాత మరో ఎనిమిది పరుగులు మాత్రమే జోడించి స్కై (33) పెవిలియన్ బాట పట్టాడు. చివర్లో హార్దిక్ పాండ్య విరుచుకుపడటంతో ముంబయి 228 పరుగులు చేయగలిగింది. 'ఇది నిజంగా అద్భుతమైన మ్యాచ్. నిజానికి మేం చక్కగానే ఆడాం. కానీ చివరి మూడు, నాలుగు ఓవర్లు మాకు మ్యాచ్‌ను దూరం చేశాయి. మూడు తేలికైన క్యాచ్‌లను వదిలేసి, మ్యాచ్ గెలవాలంటే అసాధ్యం. అలాంటి పరిస్థితుల్లో బ్యాటర్లను నియంత్రించడం బౌలర్లకు అంత తేలిక కాదు. మేం వారిని 210 పరుగులకు కట్టడి చేసి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. చివరి ఓవర్లోనూ మేం ఒకటి, రెండు సిక్సులు తక్కువ ఇచ్చి ఉంటే బాగుండేది' అని మ్యాచ్ అనంతరం గుజరాత్ టైటాన్స్ సారథి శుభ్‌మన్‌గిల్ అన్నాడు




## బుమ్రా బౌలింగ్ కోటా పూర్తి కానంత వరకూ.. మ్యాచ్ ముగియనట్లే: ఏబీ డివిలియర్స్



**ఇంటర్నెట్ డెస్క్:** ఐపీఎల్ 2025లో భాగంగా ముంబయి ఇండియన్స్ గుజరాత్ టైటాన్స్ మధ్య శుక్రవారం ఎలిమినేటర్ మ్యాచ్ జరిగింది. ఈ పోరులో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి, గుజరాత్ ముందు 228 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. ఛేజింగ్‌లో గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 208 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో ముంబయి ఇండియన్స్ 20 పరుగుల తేడాతో ఈ మ్యాచ్‌ను గెలిచింది. పంజాబ్ కింగ్స్‌తో క్వాలిఫయర్ 2 ఆడేందుకు అర్హత సాధించింది. పరాజయం పాలైన గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ మ్యాచ్‌లో జస్ప్రీత్ బుమ్రా కీలక సమయంలో వాషింగ్టన్ సుందర్‌ను తన అద్భుతమైన యార్కర్‌తో 48 పరుగుల వద్ద క్లీన్‌బౌల్డ్ చేశాడు. నాలుగో వికెట్‌కు సాయిసుదర్శన్‌తో కలిసి అతడు నెలకొల్పిన 84 పరుగుల భాగస్వామ్యానికి తెర దించాడు. ఇదే మ్యాచ్‌ను మలుపు తిప్పింది. ఈ విషయమై దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ ఓ లైవ్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫాంతో మాట్లాడాడు. "బుమ్రాకు సరైన సమయంలో ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ బంతిని అందించాడు. సాయి సుదర్శన్ అతడి బౌలింగ్‌లో బాగా ఆడాడు. అందుకే బుమ్రాతో కాస్త ఆలస్యంగా బౌలింగ్ చేయించాడు. ఎప్పుడైతే జస్ప్రీత్ బుమ్రా తన కోటాలో మిగిలిన రెండు ఓవర్లు వేయడానికి వచ్చాడో.. అప్పుడే నా కుమారుడితో నేను.. 'అతడి బౌలింగ్ పూర్తయ్యేంత వరకు, ఈ మ్యాచ్ ముగియనట్లే' అన్నాను. తాను ఎందుకు అత్యుత్తమమో బుమ్రా ఈ మ్యాచ్‌లో మరోసారి నిరూపించుకున్నాడు" అని ఏబీ డివిలియర్స్ అన్నాడు. అలాగే ఈ సీజన్లో భీకర ఫామ్‌లో ఉన్న సాయిసుదర్శన్ వికెట్ కోల్పోవడంపై కూడా అతడు మాట్లాడాడు. 'రిచర్డ్ గ్లీసన్ బౌలింగ్‌లో 16వ ఓవర్లో సాయిసుదర్శన్ (80) పెవిలియన్ బాటపట్టాడు. ఇది కూడా మ్యాచ్‌కు మరో టర్నింగ్ పాయింట్. ఈ కీలకమైన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌కు ఏదీ తమకు అనుకూలంగా జరగలేదు. వాళ్లు మూడు క్యాచ్‌లు డ్రాప్ చేశారు. కుశాల్ మెండిస్ హిట్ వికెట్‌గా వెనుదిరిగాడు' అని డివిలియర్స్ ముగించాడు.

## గంభీర్ సెలక్ట్ చేయడు..

## రిజెక్ట్ మాత్రమే చేస్తాడు: అతుల్ వాసన్

**ఇంటర్నెట్ డెస్క్:** టీమిండియా జూన్ 20 నుంచి ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. ఇందులోభాగంగా అయిదు టెస్టుమ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఈనేపథ్యంలో ఇటీవలే ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనున్న భారత జట్టును బీసీసీఐ సెలక్టర్లు ప్రకటించారు. ఇందులో శ్రేయస్ అయ్యర్‌కు స్థానం దక్కలేదు. నిజానికి అతడు మంచి ఫామ్‌లో ఉన్నాడు. ప్రస్తుత ఐపీఎల్‌లోనూ చక్కగా రాణిస్తున్నాడు. అయినా జట్టులో చోటు దొరకలేదు. ఇదే విషయమై విలేకర్లు ప్రశ్నిస్తే బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ అసలు కారణం ఏంటో వివరించే ప్రయత్నం చేశాడు. కానీ టీమిండియా కోచ్ గౌతమ్ గంభీర్ మాత్రం 'నేను సెలక్టర్‌ను కాదు..' అని జవాబిచ్చాడు. టీమిండియా మాజీ పేసర్ అతుల్ వాసన్ ఒక ఓటీటీ షోలో ఈ అంశం మీద మాట్లాడుతూ 'గంభీర్ సెలక్ట్ చేయడు.. కేవలం రిజెక్ట్ మాత్రమే చేస్తాడు' అంటూ చురకలంటించాడు. భారత జట్టు ఎంపికలో కోచ్‌కు కూడా కీలక పాత్ర ఉంటుందని వివరించాడు. శ్రేయస్ అయ్యర్‌ను టీమ్‌లోకి ఎందుకు తీసుకోలేదో అతడు వివరంగా చెప్పి ఉండాల్సిందని ఈసందర్భంగా అతుల్ వాసన్ అన్నాడు. శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేయకపోవడంపై పలువురు క్రీడాభిమానులు, విశ్లేషకులు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. మంచి ఫామ్‌లో ఉన్న అతడికి జట్టులో చోటు కల్పించకపోవడం సరైన నిర్ణయం కాదంటున్నారు.



# చక్కని ఆరోగ్యం

## లేత కానుగ ఆకులను ముద్దగా నూరి నువ్వుల నూనెతో...

ప్రకృతి మనకు అందిచిన మొక్కల్లో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. అలాంటివాటిలో కానుగచెట్టు ఒకటి. కానుగ గింజలను, దిరిశన గింజలను చూర్ణంచేసి తేనె, నెయ్యిలను కలిపి తీసుకుంటే ఉన్మాదాలకు మంచి మందుగా పనిచేస్తుంది. శరీరాంతర్గత రక్తస్రావాన్ని ఆపే శక్తి కానుగకు వుంది. కానుగ గింజలను మెత్తగా నూరి తేనెతోనూ, నెయ్యితోనూ, పంచదారతోనూ కలిపి తీసుకుంటే అలాంటి రక్తస్రావం ఆగిపోతుంది.

బాహ్యాభ్యంతర రక్తస్రావం తగ్గేందుకు కానుగ గింజలను మెత్తగా నూరి వేడిచేసిన ఉప్పును కలిపి పెరుగుమీద తేటతో మూడురోజులపాటు తీసుకుంటే ఆ రక్తస్రావం నిలిచిపోతుంది. లేత కానుగ ఆకులను తెచ్చి ముద్దగా నూరి నువ్వుల నూనె, ఆవు నెయ్యిల మిశ్రమంలో వేయించి, వేయించిన గోధుమ పిండిని కలిపి తీసుకుంటే అరుగుదల పెరిగి, సుఖ విరేచనమై అర్శమొలలు తగ్గుతాయి.కానుగ చెట్టు పుల్లతో పళ్లు తోముకుంటుంటే నాలుక మీద ఉండే రుచిగ్రాహక గ్రంథులు ఉద్దీపన చెంది రుచి పెరుగుతుంది. కానుగ ఆకులు, కాండం బెరడు, కానుగ వేర్లు, వేప చెట్టు బెరడును, జాజికాయలను, తానికాయలను కచ్చాపచ్చాగా



దంచి నీళ్లలో వేసి కషాయం తయారుచేసి జలనేతి పాత్రతో గాని లేదా బల్బ్‌సిరంజితోగాని సైనస్‌లని శుభ్రపరిస్తే ఫలితం వుంటుంది. ఇలా కానుక చెట్టుతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.

## చేపల్లో వుండే పోషకాలు ఏమిటో తెలుసా?

నాన్ వెజ్ ఆహారంలో చేపలు కూడా ఒకటి. వీటిలో ఉత్తమ పోషకాలున్నాయి. గుండెజబ్బుతో బాధపడుతున్నవారు చేపల్ని తింటే మేలు జరుగుతుంది. చేపల్లో ఉండే ఒమెగా-3 ఫ్యాటీ ఆసిడ్లు పిల్లల పెరుగుదలకు అవసరం, అంతేకాదు ఇవి గుండెజబ్బుల్ని కలిగించవు. చేప కొవ్వు ద్వారా ఎ, డి, ఇ, కె విటమిన్లు మన శరీరానికి అందుతాయి. ఆకుకూరల ద్వారా లభించే విటమిన్ ఎ కన్నా చేపల్లో ఉన్న విటమిన్ ఎ తేలిగ్గా శరీరానికి అందుతుంది. చేపల కాలేయంలో ఉండే విటమిన్ డి ఎముకల పెరుగుదలకు కీలకం. ఆహారంలో ఉన్న కాల్షియంను స్వీకరించడానికి, వినియోగానికి విటమిన్ డి అవసరం. సముద్రపు చేపల్లో అయోడిన్ అధికంగా ఉంటుంది. చేపల్లో ఇనుము, కాల్షియం, జింకు, భాస్వరం, ఫ్లోరిన్లు బాగా ఉపయోగపడే రూపంలో ఉంటాయి. గట్టి ఎముకలకు, పళ్లకు ఫ్లోరిన్ అవసరం.



రక్తవృద్ధికి హీమోగ్లోబిన్ అవసరం. ఇందుకు ఇనుము బాగా తోడ్పడుతుంది. ఇది చేపల్లో విరివిగా లభిస్తుంది.

## అరటి పండుతో ఇలా చేస్తే.. ఎలాంటి జుట్టు సమస్యలైనా పోవాల్సిందే..!!



అరటి పండు ఆరోగ్యానికి ఎంత మంచిదో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అరటిలో ఫైబర్, పొటాషియం, కార్బొహైడ్రేట్స్ పోషకాలతోపాటూ, విటమిన్ సీ, ఇతర ఖనిజాలుంటాయి.

లతిన్నవెంటనే ఎనర్జీ రావాలంటే, అందుకు అరటిపండ్లే బెస్ట్ ఆప్షన్. రక్తపోటును తగ్గించడం, గుండె ఆరోగ్యాన్ని కాపాడటం, రోగనిరోధకత పెంచడం లో అరటిపండు ఎంతో చక్కగా సహాయపడుతుంది. అయితే అరటి పండు కేవలం ఆరోగ్యానికి మాత్రమే కాదు.. జుట్టు సంరక్షణలోనూ గ్రేట్‌గా ఉపయోగపడుతుంది. మరి అరటి పండును జుట్టుకు ఎలా ఉపయోగించాలి అన్నది ఇప్పుడు తెలుసుకుందాం. అరటి పండ్లను ముక్కలుగా చేసుకుని బాగా పేస్టులా కలపండి. అందులో రెండు టీ స్పూన్ల కొబ్బరి నూనె, ఒక టేబుల్ స్పూన్ కొబ్బరి పాలు వేసి బాగా కలపండి. తర్వాత జుట్టు కుదుళ్లలోకి ఈ మిశ్రమం వెళ్లేలా తలకు పట్టించాలి. అర గంట తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోండి. ఆ తర్వాత షాంపుతో తలను స్నానం చేయండి. ఇలా చేయడం వల్ల తలకు ఇన్ఫెక్షన్లు సోకకుండా కాపాడుతుంది. మరియు పొడిబారిన, దెబ్బతిన్న జుట్టును రిపేర్ చేస్తుంది. చుండ్రు కూడా తగ్గుతుంది.

అలాగే అరటి పండును ముక్కలుగా చేసి పేస్టులా చేసుకోండి. ఆ తర్వాత అందులో పాలు వేసి మరింత మెత్తగా కలపండి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల వరకు వెళ్లేలా పట్టించాలి. అర గంట తర్వాత చల్లని నీటితో జుట్టును శుభ్రం చేసుకోండి. అనంతరం షాంపుతో తల స్నానం చేయండి. జుట్టును ఎదుగుదలకు, బలోపేతం చేయడానికి, మాయిశ్చరైజ్ చేసేందుకు ఈ ప్యాక్ ఉపయోపడుతుంది. మరియు ఈ ప్యాక్ పొడిబారిన, చింపురుగా ఉండే జుట్టును సరిచేయగలదు. సో.. ఖచ్చితంగా ఈ రెండు హెయిన్ ఫ్యాక్స్ ట్రై చేసి ఎంజాయ్ చేయండి.

## జామ ఆకులతో మొటిమలకు చెక్ పెట్టండిలా..!!

ఇటీవల కాలంలో చాలా మంది ఎదుర్కొంటున్న ప్రధాన చర్మ సమస్యల్లో మొటిమలు కూడా ఒకటి. ముఖ్యంగా యవ్వనంలోకి వచ్చాక చాలామందిని మొటిమల సమస్య వేధిస్తుంటుంది. చర్మంలో ఉన్న నూనె గ్రంధుల నుండి అధిక చమురు స్రావం ఖచ్చితంగా మొటిమలకు ప్రధాన కారణం. పర్యావరణ కాలుష్యం, సూర్యుడికి బహిర్గతం, సౌందర్య సాధనాల వినియోగం, అధిక ఒత్తిడి, జంక్ ఆహారాలు మరియు నీటిని తక్కువగా తీసుకోవడం వల్ల కూడా మొటిమలు రావడానికి కారణాలుగా చెప్పుకోవచ్చు.



అయితే ఈ మొటిమలకు జామ ఆకులతో చెక్ పెట్టవచ్చు. అవును: జామపండ్లతో ఎన్ని రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో... జామ ఆకులతోనూ చాలా ఉన్నాయి. ముఖ్యంగా జామ ఆకులను ఆయుర్వేద మందుల తయారీలో విరివిగా వాడుతున్నారు. ప్రధానంగా తలనొప్పి, జలుబు, గొంతు నొప్పి, పంటినొప్పితో తరచు బాధపడుతున్న వారికి ఉపయోగించే ఆయుర్వేద మందుల్లో జామ ఆకుల పాత్ర కీలకం. జామ ఆకులతో చేసిన కషాయాన్ని తాగితే శరీరానికి అవసరమైన పోషకాలు అందడంతోపాటు చాలాసేపటి వరకు ఆకలి వేయదు. మరియు బరువు కూడా తగ్గుతారు. అయితే కొన్ని జామ ఆకుల్ని తీసుకుని బాగా నలిపి వాటిని మొటిమలు, మచ్చలు ఉన్న ప్రదేశాల్లో లేక మొత్తం ముఖానికి పూసుకోవాలి.

అరగంట తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. వారానికి రెండు సార్లు చేయడం వల్ల జామ ఆకుల్లో ఉండే యాంటీ-బాక్టీరియా తత్వం మొటిమలను కలుగజేసే కణాలను తొలగిస్తుంది. ఇవి చర్మం పై ఉండే నల్లని మచ్చలు, మరకలను తొలగిస్తాయి. అలాగే కొన్ని జామ ఆకులను తీసుకుని వాటిని నీటిలో వేసి బాగా మరిగించాలి. తరువాత వీటికి? పసుపుని కలిపి మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలి. దీనిని ముఖానికి పట్టించి మునివేళ్ళతో మృదువుగా మర్దన చేయాలి. తర్వాత చల్లని నీటితో కడిగేయాలి. ఇలా వారానికి రెండు సార్లు చేయడం వల్ల బ్లాక్ హెడ్స్ తగ్గడంతో పాటు ముఖం కాంతివంగా మెరుస్తుంది.

## మినపప్పు తింటే బరువు తగ్గుతారా.. ఖచ్చితంగా తెలుసుకోండి..!!

అధిక బరువు.. ఇటీవల కాలంలో ప్రతి ఒక్కరూ ఎదుర్కొంటున్న సమస్య. ఈ అధిక బరువును తగ్గించుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తారు చాలా మంది. నోరు కట్టేసుకోవడంతోపాటు గంటల తరబడి వ్యాయామం చేసినా ఒక్క కిలో బరువు కూడా తగ్గదు. వాస్తవానికి తినకుండా ఉంటే బరువు తగ్గిపోతామని అనుకుంటారు. నిజానికి అలా చెయ్యకూడదు. ఎందుకంటే మన బరువుకి తగ్గట్టు తగినంత ఫుడ్ బాడీకి ఇవ్వకపోతే చాలా అవయవాలు సరిగా పనిచెయ్యవు. దీంతో మరిన్ని సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది.అధిక బరువు ఒత్తిడి, నిద్రలేమి, శారీరక రుగ్మతలు, ఆహారపుటలవాట్లు కారణాలుగా చెప్పుకోవచ్చు. ఇక ఈ అధిక బరువు వల్ల చూడడానికి లావు గా కనపడడమే కాకుండా అధిక బరువు వల్ల టైప్ 2 డయాబెటీస్, గుండె జబ్బులు, హైబీపీ వంటి దీర్ఘ కాలిక రోగాలు వచ్చే ముప్పు ఎక్కువ ఉంది. అందుకే సరైన పద్ధతిలో బరువు తగ్గించుకోవాలి. అయితే బరువు తగ్గించడంలో మినపప్పు బాగా సహాయపడుతుంది. నిత్యావసరాల్లో ఒకటైన మినపప్పు గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఎందుకంటే.. ఇడ్లీ నించీ దోసె వరకూ మనం వాడే పప్పు మినపప్పు. మినపప్పు లో ఉన్న ఫైబర్ వలన కడుపు నిండినట్లుగా అనిపిస్తుంది. మినపప్పు గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. మినపప్పుతో చేసిన ఆహారం



తిన్నాక బింజ్ ఈటింగ్ వైపు మనసు పోకుండా ఉంటుంది. ఇందులో ఉండే ఐరన్ వల్ల ఆక్సిజెన్ శరీరానికంతటికీ అందుతుంది. దాంతో చురుకుదనం పెరుగుతుంది. అది సహజంగానే బరువు తగ్గడానికి దారి తీస్తుంది. కాబట్టి, బరువు తగ్గాలనుకునే వారు ఖచ్చితంగా డైట్‌లో మినపప్పు చేర్చుకుంటే మంచిది. అలాగే ఇందులో ఉండే ఫోలిక్ ఆసిడ్ వలన ప్రెగ్నెంట్స్ కూడా ఈ పప్పును ఎలాంటి భయం లేకుండా తినవచ్చు. మినపప్పుతో.. మినప వడలు, మినపట్టు, ఇడ్లీలు, దోసెలు, సున్నుండలు ఇలా రకరకాల వంటలు చేస్తారు. అయితే ఈ పప్పు ని రోజువారీ ఆహారంలో ఎలా తిన్నా మంచిదే.

## టీ తాగిన తర్వాత నీళ్లు తాగడం మంచిదేనా ..?

టీ లేదా కాఫీ మనిషి యొక్క జీవితంలో ఒక బాగమైనవి పొద్దున్న లేసింది మొదలు రాత్రి పడుకునేవరకు ఎదో ఒక సందర్భంలో టీ గాని , కాఫీ గాని తాగకుండా చాలా మంది ఉండలేరు ..తలనొప్పిగా ఉన్నా, మగతగా ఉన్నా చాలామంది టీ తాగి కాస్త రిలాక్స్ అవుతారు. కొందరికి టీ, కాఫీ తాగిన వెంటనే నీళ్లు తాగే అలవాటు ఉంటుంది. అయితే, ఈ అలవాటు వల్ల పెద్దగా నష్టం ఉండదని నిపుణులు చెబుతున్నారు. వేడి వేడి టీ తాగిన తర్వాత నీళ్లు తాగితే పండ్లను కదిలిస్తాయని, ఫలితంగా త్వరగా దంతాలు ఊడిపోతాయని అంటారు. దీనిపై మీకు ఎలాంటి చింత అవసరం లేదు అని అంటున్నారు నిపుణులు ..అయితే టీ తాగిన తర్వాత నీళ్లు తాగితే నష్టమా లాభమా తెల్సుకుందాం .అలాగే టీ లేదా కాఫీ ముందు నీళ్లు తాగడం వాళ్ళ కలిగే ఉపయోగాలు కూడా తెల్సుకుందాం టీ కాఫీల్లో కెఫిన్ స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. ఇవి క్యాన్సర్, ఉబకాయాన్ని నివారిస్తాయి. కానీ, వీటిలో కెఫిన్‌తోపాటు ఫ్లోరైడ్ కూడా ఎక్కువగా ఉంటుంది. అలాగే పళ్లను గార పట్టించే టానిన్ పదార్థాలు ఉంటాయి. కాబట్టి, టీ తర్వాత నోటిని నీళ్లతో పుకిలించడం మంచిది. ఆహారం లేదా టీ, కాఫీ, పాలు, నీళ్లను వేడి వేడిగా తీసుకోకూడదు. అలా చేస్తే నోటి నుంచి అన్నవాహిక వరకు ఉండే ఏరో డైజస్టివ్ సిస్టమ్‌పై ఉండే పొర దెబ్బతింటుంది. అవి తాగే ముందు కొన్ని నీళ్లు తాగితే



ఆ ప్రమాదం తప్పుతుంది.

టీ, కాఫీ, పాలు తాగే ముందు నీళ్లు తాగడం మంచిది. దీని వల్ల నాలుక మీద ఉండే టేస్ట్ బడ్స్ దెబ్బతినకుండా ఉంటాయి. ముందుగా నీళ్లు తాగడం వల్ల అవి కాస్త ఉష్ణోగ్రతను భరించగలుగుతాయి. టీ, కాఫీలు ఎసిడిటీ కలిగిస్తాయి. వాటి వల్ల దంతాలు పాడయ్యే ప్రమాదం ఉంది. ఎసిడిటీ వల్ల కడుపు, గొంతులో కూడా సమస్యలు ఏర్పడతాయి. నీళ్లు తాగిన తర్వాత టీ, కాఫీలు తీసుకుంటే ఏ సమస్య ఉండదు. టీలో కెఫిన్, థియామిన్ లాంటి రసాయనాలు ఉంటాయి. అందుకే వాటిని అతిగా తాగడం మంచిది కాదు. టీ తాగేముందు ముందు లేదా తర్వాత నీళ్లు తాగితే విషతుల్యాలను మూత్రం రూపంలో బయటకు పంపడం వీలవుతుంది. అయితే, టీ తాగిన 5 నిమిషాల తర్వాత నీళ్లు తాగడం మంచిది.

## ఒక్క వ్యాపారి వల్ల వందల మందికి కరోనా టెన్షన్...

అసోంలో అతనో కూరగాయల వ్యాపారి. ఈమధ్య దగ్గు రావడం మొదలైంది. ఇంట్లో వాళ్లు అనుమానాస్పదంగా చూశారు. చట్నీతో అన్నం తిన్నాను కదా... కాస్త వేడి చేసినట్లుంది అన్నాడు. సరేలే జాగ్రత్త అన్నారు. నాకేం కాదు... అంటూ... కూరగాయలు అమ్మేందుకు బయల్దేరాడు. అలా అమ్ముతుంటే... ఓ చోట... పోలీసులు చూశారు. "ఏవయ్యా పెద్దాయన... దగ్గుతున్నావు... ఏమైంది... ఆరోగ్యం బాలేదా" అన్నారు. రెండ్రోజులుగా వేడి చేసి దగ్గు వస్తోంది అన్నాడు. "వేడా... మరి కరోనా టెస్టు చేయించుకున్నావా" అని అడిగితే... "లేదు సారూ... నాది మంచి శరీరం... నాకు రోగాలేవీ రావు. చూడండి... ఈ వయసులో కూడా దిట్టంగా ఉన్నా" అంటూ మళ్లీ దగ్గాడు.

కావచ్చు... ఆరోగ్యం బాగుంటే మంచిదే. కానీ... కంటిన్యూగా దగ్గు వస్తోంది కదా... పద... టెస్టు చేయిస్తా... అంటూ ఓ సెంటర్‌కి తీసుకెళ్లి... శాంపిల్ టెస్టు చేయించాడు. "ఓ మూడ్రోజులు కూరగాయలు అమ్మకు. టెస్టు రిజల్ట్ వచ్చే వరకూ ఇంట్లోనే ఉండు. రెస్టు తీసుకో" అని పోలీస్ మరీ మరీ చెప్పాడు. "సరే సారూ... అలాగే... మీరు నా మంచి కోసమేగా చెబుతున్నారు" అంటూ బండి వెనక్కి తిప్పాడు... ఇంటికి వెళ్తూ... దారిలో కూరగాయలు అమ్ముకుంటూ వెళ్లాడు.మర్నాడు మళ్లీ కథ మామూలే. నాకేం కాదు అంటూ... "ఇంట్లోనే ఉంటే... కూరగాయలు పాడైపోతాయి. అదిగో... ఆ టమాటాలు చూడు... అప్పుడే మచ్చలొచ్చేస్తున్నాయ్" అంటూ బయల్దేరాడు. ఈసారి రోజూ వెళ్లేవైపు వెళ్లలేదు. అక్కడ పోలీస్ ఉన్నాడని... రూట్ మార్చి వేరేవైపు వెళ్లాడు. ఇలా రెండ్రోజులు చేశాడు.

మూడో రోజు రిపోర్ట్ వచ్చింది. కూరగాయల వ్యాపారికి కరోనా పాజిటివ్ అని తేలింది. ఆ రిపోర్ట్ చూసిన పోలీసు షాక్ అయ్యారు. ఆఘమేఘాలపై ఆ కూరగాయల వ్యాపారి ఇంటికి వెళ్లి... ఇంట్లో రెస్టు తీసుకుంటున్నాడా అని అడిగితే... కూరగాయలు అమ్మేందుకు బయటకు వెళ్లాడని చెప్పారు. అంతే... పోలీసు మళ్లీ షాక్ అయ్యారు. ఆయనకు ఫోన్ చేసి... అర్జెంటుగా ఇంటికి రమ్మని చెప్పారు. ఇంటికి వచ్చాక అసలు విషయం చెప్పారు. ఆయన్ని ఆస్పత్రిలో చేర్చారు.

ఇప్పుడు కొత్త సమస్య ఏంటంటే... ఆ మూడ్రోజుల్లో ఆయన... కొన్ని వందల మందికి కూరగాయలు అమ్మాడు. అసోంలో ఆదివారం రాత్రి నుంచి 14 రోజులు తిరిగి లాక్‌డౌన్ విధించడంతో... ఎక్కువ మంది కూరగాయలు కొనుక్కున్నారు. ఇప్పుడు వాళ్లలో ఎంత మందికి కరోనా వ్యాపించిందో అనే టెన్షన్ పోలీసులకు పట్టుకుంది. ఎక్కడెక్కడ అమ్మాడో మొత్తం వివరాలు తెలుసుకొని... టెస్టింగ్ ఆపరేషన్ మొదలుపెట్టారు. ఇందులో ఎవర్ని తప్పుపట్టాలి... పేదరికం ఆ పెద్దాయనను ఇంట్లో ఉండనివ్వలేదు. ఇటు చూస్తే కరోనా ఎవరికి సోకిందో అనే సమస్య. ఈ వైరస్ వల్ల ఇలాంటి ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయి.

## ఈ రొయ్యలు రెండేళ్లయినా చెడిపోవు..

కరోనా కాలంలో ఇమ్యూనిటీ పెంచుకోవడానికి ఒక మార్గం రొయ్య. అయితే వాటిని తినాలంటే మార్కెట్‌కు వెళ్లి గంటల తరబడి నిల్చుంటే కానీ కొనలేం. ఫ్రీజ్‌డ్రైయింగ్ చేసిన రొయ్యల ప్యాకెట్ తెచ్చుకుంటే.. రెండేళ్లయినా చెడిపోదు. ఎప్పుడు కావాలంటే అప్పుడు తాజారొయ్యల్ని తిన్న అనుభూతి కలుగుతుంది. సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ది అగ్రస్థానం. ఏటా రూ.16 వేట కోట్ల ఉత్పత్తులను ఎగుమతి చేస్తున్నారు. రొయ్యల్లో బ్రౌన్ వైట్, టైగర్ రకాలు ఆంధ్రా కోస్తా తీరంలో ఎక్కువగా పడతాయి. ఇప్పుడు బ్రౌన్ రకపు రొయ్యలు బాగా దొరుకుతున్నాయి.కాకినాడలో సముద్ర తీరం సందడిగా ఉంది. వారం కిందట బోట్లలో డీజిల్, ఐస్, ఆహార పదార్థాలు తీసుకుని వేటకు వెళ్లిన జాలర్లు తీరానికి చేరుకున్నారు. ఈసారి చేపల కంటే రొయ్యలు బాగా వలలో పడటంతో వారంతా సంతోషంగా ఉన్నారు.. కానీ ఎగిసిపడే కెరటాల మధ్య సముద్రంలో రొయ్యల వేట ఆటుపోట్ల మధ్య సాగుతుంటుంది. వేటకు లక్షల రూపాయల్లో వ్యయం అవుతుంటే... సరుకు అమ్మితే వేలల్లో వస్తుండటం జాలర్లను నిరాశ పరుస్తుంటుంది. దీనికి తోడు వేసవిలో రెండు నెలల పాటు వేటకు విరామం. జూన్ నుంచి అక్టోబరు వరకే మత్స్యకారులకు రొయ్యల వేటకు అవకాశం ఉంటుంది. మరబోట్లలో సముద్రంలో వేటకు వెళితే.. పదిహేను రోజుల వరకు తిరిగి రారు. వాతావరణ పరిస్థితులను తట్టుకుంటూ ప్రాణాలను అరచేత పట్టుకుని వేటను సాగిస్తారు. 'సముద్రంలో లోతు తక్కువగా వున్న చోటనే రొయ్యలు దొరుకుతాయి. మరబోట్లలో వుండే 'ఎకో సౌండర్' పరికరం ద్వారా సముద్రం లోతును చూసుకుని రొయ్యలను వేటాడతాం..' అన్నాడు, బోటుదిగి రొయ్యల బుట్టను మోసుకుంటూ వస్తున్న ఒక జాలరి. అయితే కరోనా లాక్‌డౌన్ వల్ల ఎగుమతులు ఆగిపోవడంతో రొయ్యల ధర పడిపోయింది. ఎంతకో కొంతకు అమ్ముకుని ఇంటికి వెళదామనుకున్న సమయంలో వారి ముందుకు వచ్చారు సన్ రైప్ ఆగ్రోప్రోడక్ట్స్ ప్రతినిధులు. 'మీకు తగిన ధర చెల్లిస్తాం. ఇక నుంచి మాకే రొయ్యల్ని ఇవ్వండి' అన్నారు. మొత్తం రొయ్యల్ని మత్స్యకారుల నుంచి కొన్నారు. కొంత ఊరట లభించింది. అలా సేకరించిన తాజా రొయ్యలు మూడేళ్ల వరకు చెక్కుచెదరని తాజాదనంతో నిలువ ఉండేలా శూన్యశీతలీకరణ (ఫ్రీజ్ డ్రైయింగ్) ద్వారా 'రెడీ టు కుక్', 'రెడీ టు ఈట్' లాంటి ఆధునాతన ఉత్పత్తులుగా ప్యాక్ చేసి మార్కెట్ చేస్తున్నది ఈ సంస్థ. "ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజలు సామాజిక దూరం పాటించాల్సిందే. మార్కెట్‌కు వెళ్లి జనసమూహాల మధ్య రొయ్యలు కొని వాటిని శుభ్రం చేయించుకుని, ఇంటికి తెచ్చుకోవడం సమయంతో కూడుకున్న పని. అసలే కరోనా భయం. అంతసేపు చేపల మార్కెట్‌లో నిల్చోలేని పరిస్థితి. ఇలాంటి ఉత్పాతాలు వచ్చినప్పుడు.. అన్ని సీజన్లలో రొయ్యలు వండుకునేలా ఉత్పత్తులను తయారుచేస్తున్నాం. చెరువుల్లో కృత్రిమంగా పెంచినవి కాకుండా.. సముద్రంలో సహజంగా పెరిగిన రొయ్యలు మాత్రమే సేకరించి, ఆధునిక టెక్నాలజీతో వాటిలోని తేమను అతిశీతలీకరణ పద్ధతి ద్వారా పూర్తిగా తొలగిస్తాం. దీనివల్ల రొయ్యలలోని పోషక విలువలు, రంగు, రుచి, వాసనలుగానీ, అందులోని విటమిన్లు, లవణాలు, మాంసపుకృత్తులు ఏ మాత్రం తరిగిపోకుండా ఉంటాయి. కిలో రొయ్యల్ని ప్రాసెస్ చేస్తే వందగ్రాములు అవుతాయి. వాటిని వివిధ సైజుల్లో ప్యాక్ చేసి మార్కెట్ చేస్తున్నాం.." అన్నారు సంస్థ ప్రతినిధి సుబ్బారావు. ఇవి ఫ్రిజ్‌లో పెట్టక పోయినా నిలువ ఉంటాయి. అదీ వీటి ప్రత్యేకత. వండుకునే ముందు, పదినిమిషాలు నీటిలో వేస్తే తాజా రొయ్యల్లా మారతాయి. రుచికరమైన వంటల్ని చేసుకోవచ్చు. సన్‌రైప్ ఆగ్రోప్రొడక్ట్స్ సంస్థ ద్వారా, కొంతమంది మత్స్యకారులకు ప్రాసెసింగ్, మార్కెటింగ్‌లలో ఉపాధి లభిస్తోంది. వీరికి ఫుడ్ ప్రాసెసింగ్‌లో తగిన శిక్షణ కూడా ఇస్తున్నారు.

# భరత్ పూర్వ విద్యార్థికి ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ లో 55ర్యాంక్



మధిర జూన్ 1 (వృదయం ప్రతినిధి) ఎన్టీఆర్ జిల్లా రామిరెడ్డిపల్లికి చెందిన ఆలపాటి శ్రీనివాస రావు గారి కుమారుడు ఆలపాటిగోపీనాథ్ ఓసి క్యాటగిరిలో 55 వ ర్యాంకు సాధించి ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్ కు ఎన్నికయ్యాడు . త్వరలో ముస్సోరి మరియు డెహ్రాడూన్ లో ట్రైనింగ్రా రంభమవుతుందని తెలిపారు. మధిర భరత్ విద్యానికేతన్ లో ఒకటి నుంచి 10వ తరగతి వరకు విద్యాభ్యాసం చేసి ఆల్ ఇండియా లెవెల్ ర్యాంకు సాధించినందుకు భరత్ విద్యా సంస్థల డైరెక్టర్ శీలంవెంకటరెడ్డి ప్రత్యేకంగా అభినందించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా గోపీనాథ్ ను అతని సోదరి భరత్, శీలం పుల్లారెడ్డి విద్యాసంస్థల్లో ర్యాంకర్ ఆలపాటి తేజ, వారి బావ పాటిబండ్ల సిధార్థ,పాఠశాల హెచ్ఎం జ్. కోటేశ్వరరావు, ఐఐటీ డీన్ కటికల రవీంద్ర రెడ్డి, కరెస్పాండంట్, శీలం విద్యాలతా మేడం అభినందనలు తెలియ జేశారు.

# భూధార్ ఉంటేనే కేంద్ర పథకాల వర్తింపు...

### ప్రశాంత్ కుమార్ పర్వతగిరి మండల వ్యవసాయ అధికారి...



పర్వతగిరి, జూన్ 01 ( వృదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ భూధార్ కార్డు ఉంటేనే వ్యవసాయ పరంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వర్తించను న్నాయి. ఆ మేరకు తప్పనిసరిగా భూధార్ గుర్తింపు కార్డు పొందాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు పర్వతగిరి మండలంలో వ్యవసాయ విస్తీర్ణాధికారులు రైతు వేదికలు, గ్రామాలకు వెళ్లి భూముల వివరాలను నమోదు చేస్తున్నారు. భూధార్ ఉ ంటేనే కేంద్ర పథకాల వర్తింపు పర్వతగిరి మండలం లో ఏఈఓ లు రైతుల భూముల వివరాలు సేకరిస్తున్నారు.ఆధార్ మాదిరిగా రైతులకు భూధార్ కార్డులు ఇవ్వడం జరుగుతుంది కావున రైతులందరూ సద్వినియోగం చేసుకోగలరని మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్ తెలిపారు.

# నాణ్యమైన విత్తనం లాభసాటి వ్యవసాయానికి సోపానంబి

### కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కోట శివకృష్ణ

బెల్లంపల్లి, జూన్1 (వృదయం ప్రతినిధి) ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ, తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో పంటల సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ వర్సిటీ ఈ సంవత్సరం 'నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం' అనే ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిందని, దానిలో భాగంగా గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తన పంపిణీ కార్యక్రమాన్ని ఎంపిక చేసిన రైతులకు కొద్ది మొత్తంలో పంపిణీ చేయబోతున్నామని కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కోట శివకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో వ్యవసాయ పరిశోధన



స్థానాల ద్వారా ఉత్పత్తి చేయబడిన నాణ్యమైన విత్తనాన్ని ఎంపిక చేయబడిన ముగ్గురు నుండి ఐదుగురు అభ్యుదయ రైతులకు అందజేయబడుతుందని, ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సూచన మేరకు జూన్ 2వ తేదీన ఈ వినూత్న కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించబడుతుందని తెలిపారు. ఈ నాణ్యమైన విత్తనాన్ని రైతులు సాగు చేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తియైన విత్తనాన్ని తోటి రైతు సోదరులకి తక్కువ ధరకే అందజేయాలని, ఎంపిక చేయబడిన రైతులకు విత్తనోత్పత్తి పై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారుల ద్వారా సలహాలు, సూచనలు ఇవ్వడం ద్వారా రానున్న రెండు మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామాన విత్తన స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం విత్తన భద్రతలో దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నదే ముఖ్య ఆశయమని తెలిపారు. కావున రైతు సోదరులు కార్యక్రమం ఉద్దేశ్యాన్ని గుర్తించి సహకరించాలని కోరుకున్నారు.

# వృద్ధులకు ప్రత్యేక వైద్య సేవలు...

### సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్



జగిత్యాల జూన్ 01(వృదయం ప్రతినిధి) వయో వృద్ధులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేలా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు చర్యలు చేపట్టడంపై తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు ఆదివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో వృద్ధులకు ప్రత్యేక వైద్య సేవల పై సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో 1లక్షా 8 వేల 396 మంది వయోవృద్ధులున్నారని తమ అసోసియేషన్ సర్వేలో తేలిందన్నారు అయితే వయోవృద్ధులు కుటుంబ సమస్యలతో పాటు వివిధ కారణాలతో ఒత్తిడులకు గురవుతున్నారని ఈ నేపథ్యంలో వారికి ఉపశమనం కలిగించడానికి తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.నర్సింహా రావు వినతిపత్రం పై ప్రభుత్వం స్పందించి ఒకే చోట వివిధ వ్యాధులకు చికిత్స అందేలా రాష్ట్రంలోని 34 ప్రభుత్వ భోదనాస్పత్రుల్లో వయోధికులకి చికిత్స వార్డులు ఏర్పాటు చేశారన్నారు ఈ వార్డుల్లో జనరల్ మెడిసిన్ సర్జరీ నేత్ర చెవి ముక్కు దంత గొంతు మానసిక నరాలకి సంబంధించిన దీర్ఘకాలిక వ్యాధులకి ఇన్ పేషంట్లుగా చికిత్స అందిస్తారని తెలిపారు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో వయోవృద్ధులకు ప్రత్యేక చికిత్స వార్డు ఏర్పాటు చేశారని వివరించారు ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కోశాధికారి వేల్ముల ప్రకాష్ రావు ఉపాధ్యక్షులు పి హన్మంత రెడ్డి ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి అశోక్ రావు నారాయణ నాయిని సంజీవ రావు కండ్లే గంగాదర్ పబ్బా శివానందం బి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ...

### ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల జూన్ 01(వృదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 29వ వార్డులో ఈద్గా వద్ద 15 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి దగ్గులమ్మ ఆలయం దగ్గర 21 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణ అభివృద్ధి నా లక్ష్యం అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండతో జగిత్యాల సమగ్ర అభివృద్ధి కృషి చేస్తానన్నారు జగిత్యాల పట్టణంలో రహదారులు పార్కులు మార్కెట్ లు ఓపెన్ జిమ్ లు డివైడర్ లు విద్య వైద్యం అభివృద్ధి చేశానని



గాంధీనగర్ నుండి చలిగల్ వరకు 18 కోట్ల తో బ్లాక్ స్పాట్ రోడ్డు మంజూరు చేయడం జరిగిందన్నారు 29 వ వార్డులో దాదాపు 1 కోటి 50 లక్షలతో పనులు చేశానని 1 కిమీ మేర యావర్ రోడ్డు విస్తరణ చేపట్టామన్నారు త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు కేంద్ర మంత్రులను సైతం కలవడం జరిగిందని ముదిరాజ్ లు ముస్లింలు ఉండే ప్రాంతం ఐకమత్యంతో ఉండే ప్రాంతం 29వ వార్డు అన్నారు రానున్న రోజుల్లో పట్టణం అభివృద్ధి కి చేస్తానని రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం కావాలని అభివృద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన డిఈ వరుణ్ ఏఈ శరన్ మాజీ కౌన్సిలర్ పంబాల రాము బాలే శంకర్ దుమాల రాజ్ కుమార్ మాజీ కౌన్సిలర్ తోట మల్లికార్జున్ రజాక్ ముకీద్ కుసర్ పటేల్ జనపురం రాజేందర్ జంగిలి బాబు లింగం భీమయ్య పెద్దక్క నర్సవ్వ లచ్చక జయ రమ్య గంగు గిరి మహేష్ రవి శంకర్ రాజు మాజీ కౌన్సిలర్లు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఊర్కొండపేట విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు

-ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పాలభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



ఊర్కొండ న్యూస్ 01 (వృదయం ప్రతినిధి) ఊర్కొండ : మండల పరిధిలోని ఊరుకొండ పేట గ్రామంలో నిరంతరం విద్యుత్ కోతలతో, (గ్రామస్తులు, రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో అడిగిన వెంటనే విద్యుత్ సబ్ స్టేషన్ ను మంజూరు చేయించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి గారికి ఆదివారం గ్రామ బస్టాండ్ ఆవరణంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ సబ్‌స్టేషన్ను మంజూరు చేయించినందుకు కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలియజేశారు.

# కొక్కిరాల సత్యపాల్ రావు కే ఐఎన్టీయూసీ సంపూర్ణ మద్దతు:

### రాష్ట్ర కనీస వేతనాల బోర్డు చైర్మన్, ఐఎన్ టీ యూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్



బెల్లంపల్లి, జూన్1 (వృదయం ప్రతినిధి) కాసిపేట మండలంలోని దేవాపూర్ ఓరియంట్ కర్మాగారం గుర్తింపు సంఘం ఎన్నికలో ఐఎన్ టీ యూసీ సంపూర్ణ మద్దతు (ఓరియంట్ సిమెంట్ స్టాఫ్ %c% వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ రి నెం 2131 )తమ అభ్యర్థిగా కొక్కిరాల సత్యపాల్ రావు బరిలో ఉ ంటున్నారని రాష్ట్ర కనీస వేతనాల బోర్డు చైర్మన్ ఐఎన్ టీయూసీసెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో తన తండ్రి కూడా తమ అనుబంధ గుర్తింపు ఐన్టీయూసీ సంఘంతోనే స్వర్గీయ కొక్కిరాల రఘుపతి రావు విజయం సాధించారని గుర్తు చేశారు. తమ అనుబంధ సంఘం పూర్తిగా కొక్కిరాల సత్యపాల్ రావు కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ఆయన తెలిపారు.

# ఏఎస్ఐ కి తెలంగాణ పోలీసు సేవా పథకం



కోరుట్ల జూన్ 01(వృదయం ప్రతినిధి) కోరుట్ల పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న ఎం సత్తయ్య హోం మంత్రిత్వ శాఖ అందజేసే తెలంగాణ పోలీస్ సేవా పథకానికి ఎంపికయ్యారు పోలీసు విధుల నిర్వహణలో చక్కని ప్రతిభ చూపి విశిష్ట సేవలు అందించిన వారికి పోలీస్ సేవా పథకం అందిస్తున్నారు ఈ క్రమంలో కోరుట్ల పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న సత్తయ్య కు పోలీసు సేవా పథకం రావడంతో మెట్పల్లి డిఎస్పి అడ్డూరి రాములు కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ తోటి సిబ్బంది ఆయనను అభినందించారు

# ఉచిత నేత్ర వైద్య శిబిరం...

### ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల జూన్ 01(వృదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ పావని కంటి ఆసుపత్రిలో ఆపి రోటరీ క్లబ్ జగిత్యాల ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 19 మంది నిరుపేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఉచిత కంటి అద్దాలు మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ నాయకులు బిట్ల నర్సయ్య కూతురు రాజేష్ పరశురాం గౌడ్ యంఏ ఆరిఫ్ ఏనుగుల రాజు తదితరులు పాల్గొన్నారు

# పెట్రోల్ బంక్ ప్రారంభం...

### టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు



మెట్ పల్లి జూన్ 01 (వృదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో పిట్టల వెంకటేష్ భారత్ పెట్రోల్ బంక్ రీఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించిన టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు తోపాటు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబొద్దిన్ పాషా కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొడిమ్యాల దీపక్ రాజ్ నియోజవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ అమ్ముల పవన్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్ మాజీ ఎంపిటిసి తిమ్మని రాములు వెంకటగిరి బైండ్ల శ్రీకాంత్ ఎండి జాఫర్ సల్ల సునీల్ తోగిటి నాగరాజు పరుశురాం ఆవుల రజినీకాంత్ కనుక దినేశ్ రెబ్బాస్ మల్లేష్ రమేష్ మొగిలి రాజేందర్ నల్లపోతురాజు శ్రీకాంత్ జగన్ గుండాల సాగర్ గజ్జి రవి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# "ఆకారం గ్రామంలో" పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తుంగతుర్తి/ శాలిగౌరారం, జూన్ 1, (వృదయం ప్రతినిధి): నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల పరిధిలోని ఆకారం గ్రామంలో 1999-2000 సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ (25 సంవత్సరాల) ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పూర్వ ఉపాధ్యాయులు గంటా వెంకట్ రెడ్డి ,కందాల జానకి రెడ్డి , కనకాచారి , రవీందర్ , వేంకటాచారి , ఫాజియా మేడం, శోభ మేడం, కోటయ్య గార్లు ఈ కార్యక్రమానికి హాజరై వారి ఎంతో విలువైన అనుభవాలను మాతో పంచుకోవడం జరిగింది. పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా శాలువా, మెమెంటో తో ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులు అందరూ హాజరై చిన్ననాటి జ్ఞాపకాలను ఒకరికొకరు పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుక్కడపు శ్రీనివాసు, బదిటి రవి, మర్రిపల్లి సింహాద్రి,పెద్ది సైదులు, సుంకరి సైదులు, కుక్కడపు రవీందర్, వలిశెటి సైదులు, వలిశెటి సంపత్, శ్రీరంగం రవి, తీరుపారి రామాచారి, నిమ్మనగోటి వెంకన్న, తిప్పని సైదులు,అక్కలి వెంకన్న, పొడిచేటి నాగరాజు, మర్రిపల్లి సైదులు, జిలకర సైదులు, గద్దపాటి అయిలయ్య, గోదాసు సత్యనారాయణ, ఆకారపు సురేష్, రావుల అంతయ్య, తొగరపల్లి యాదగిరి,అంకిరెడ్డి ఉమా మహేశ్వరి, వలిశెటి కవిత,కారె సునిత, నల్లపు అనూష,తనగ శోభ, అయితగోని సైదమ్మ, పదిగిమర్రి శ్రీ వాణి, సుంకరి అండాలు,అబ్బగోని రేణుక, తవిటి సవిత, ప్రజ్ఞపురం ధనమ్మ పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ రైతులకు మోదీ షాక్...

**క్రూడ్ ఆయిల్ దిగుమతి సుంకం భారీగా తగ్గించిన కేంద్రం...**
**27.5 శాతం నుంచి 17.5 శాతానికి తగ్గించిన వైనం**
**సుంకం తగ్గింపుతో ఆయిల్‌పామ్ రైతులకు తీవ్ర నష్టం...**
**టన్నుకు సుమారు 3-4వేల వరకు ధర తగ్గే అవకాశం**
**ఓ వైపు పామాయిల్ సాగు ప్రోత్సహించాలంటూనే**
**మరోవైపు రైతుల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం.....**



పర్వతగిరి, జూన్ 01 ( వృదయం ప్రతినిధి ): ఆయిల్‌పామ్ రైతులకు కేంద్రం షాకిచ్చింది. సుంకం తగ్గింపు రూపంలో వారి నెత్తిన పిడుగు వేసింది. ప్రస్తుతం 27.5 శాతంగా ఉన్న ముడి పామాయిల్ దిగుమతి సుంకాన్ని 10 శాతం తగ్గించింది. ఫలితంగా దేశంలోకి పామాయిల్‌తో పాటు ఇతర నూనెల దిగుమతులు పెరిగి, స్థానిక రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నదని ఉద్యాన నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. రైతుల ఇబ్బందులను పట్టించుకోకుండా సుంకాలను తగ్గించడంపై మండిపడుతున్నారు. క్రూడాయిల్ దిగుమతులపై గతంలో 5 శాతం సుంకం మాత్రమే ఉండటంతో దేశీయ ఆయిల్‌పామ్ రైతులు ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొన్నారు. దీంతో సుంకం పెంచాల్సిందేనంటూ రైతులతోపాటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సైతం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చాయి. దీంతో దిగొచ్చిన కేంద్ర ప్రభుత్వం ఆరు నెలల క్రితం సుంకాన్ని 5శాతం నుంచి 27.5 శాతానికి పెంచింది. తాజాగా, ఇప్పుడు 10 శాతం తగ్గించినందున, పర్వతగిరి మండలంలోని పర్వతగిరి, వడ్లకొండ, గోపనపల్లి, కొంకపాక, చౌటపల్లి, ఏనుగల్లు చింత నెక్కొండ,కల్లెడ,బూరుమడ్ల, అన్నారం గ్రామాల రైతులు ఆయిల్‌పామ్ తోటలు వేసిన వారు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

**ఆయిల్‌పామ్ రైతులపై కేంద్ర ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని...**

అవలంబిస్తున్నదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఓవైపు పామాయిల్ ఉత్పత్తిలో దేశం స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతో 'మిషన్ ఆయిల్‌పామ్' పేరుతో ప్రత్యేక పథకాన్ని అమలు చేస్తున్నది. ఇందులో భాగంగానే తెలంగాణ ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తున్నది. వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ సాగు చేయడం వల్ల అధిక ఆదాయం పొందవచ్చనే అవగాహనను రైతుల్లో కల్పిస్తున్నది. ఇందులో భాగంగానే 'మిషన్ ఆయిల్‌పామ్'లో భాగంగా పర్వతగిరి మండలంలో సుమారు 1200 ఎకరాలకు ఆయిల్‌పామ్ సాగు విస్తరించింది. ఈ పరిస్థితుల్లో కేంద్రం తీసుకున్న నిర్ణయం రైతులను ఆందోళనకు గురిచేస్తున్నది. క్రూడ్ ఆయిల్ దిగుమతులపై సుంకాన్ని తగ్గించడంతో వినియోగదారులకు స్వల్ప ఊరట లభించనుంది. ఇందులో భాగంగానే పామాయిల్ లీటర్ ప్యాకెట్‌పై రూ. 8 వరకు, సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్‌పై రూ. 10 వరకు ధర తగ్గే అవకాశం ఉన్నది.

# నేడు పర్వతగిరి మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యములో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరు కావాలని పిలుపిచ్చిన....

### ఎర్రబెల్లి రాజేశ్వరరావు పర్వతగిరి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు.....



పర్వతగిరి, జూన్ 01( వృదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా పర్వతగిరి మండల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ మండల టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జూన్ 02 రోజున ఉదయం 09.30 గం,,లకు అంబేద్కర్ సెంటర్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపబడును,ఈ సందర్భంగా జాతీయ జెండా,పార్టీ జెండా ఆవిష్కరించబడునని,కావున గ్రామపార్టీ అధ్యక్షా కార్యదర్శులు,మాజీసర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, పర్వతగిరి సొసైటీ అధ్యక్షులు,పార్టీ శ్రేణులు మో,,వారు సకాలములో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# జిల్లావ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

### నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

నా రా య ణ పే ట టౌ న్ జూన్1(వృదయం ప్రతినిధి) శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ అక్ట్, జూన్ నెల 30 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే



విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ యాక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

# ఎమ్మెల్యే చే ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణీ



నా రా య ణ పే ట టౌ న్ జూన్1(వృదయం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పేదవారికి సొంత ఇంటి కలను నిజం చేస్తూ పట్టణంలో వివిధ వార్డులలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో భాగంగా పట్టణానికి మంజూరైన 306 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక మెట్రో గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నారాయణపేట శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం.పర్ణిక రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డిలు ఇండ్ల మంజూరి అయినా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందిస్తారని నారాయణపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి.సలీం ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.అదేవిధంగా ఇరవైరెండో వార్డ్ లోని దూల్ పేట గణేష్ మందిర్ దగ్గర ఇందిరమ్మ ఇంటి నిర్మాణం భూమి పూజ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఇండ్లు మంజూరు అయినా లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఈ నూనెలు వాడితే సరి!



చుండ్రు సమస్యతో ఇబ్బందిపడే వారు ఎన్నో రకాల షాంపూలను ఉపయోగిస్తారు లేదా ప్రత్యేకంగా ట్రీట్‌మెంట్ తీసుకుంటారు. అయితే అలా చేయడం వల్ల ఎన్నో సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. అందుకే చుండ్రు నివారణకు సహజ సిద్ధంగా ఉండే నిమ్మనూనె, తులసి నూనె, టీ ట్రీ నూనె వంటివి ఉపయోగించటం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని చెబుతున్నారు నిపుణులు. నిమ్మ నూనె: నిమ్మలో ఔషధ గుణాలు చాలా ఉంటాయి. జిడ్డును, అంటువ్యాధులను నివారిస్తుంది. అలాగే నిమ్మ నూనె జుట్టును అందంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. చుండ్రు సమస్య ఎక్కువగా ఉన్న వారు వారానికి మూడు సార్లు నిమ్మ నూనెను తలకు పట్టిస్తే చుండ్రు సమస్య క్రమంగా తగ్గుతుంది. ట ట్రీ నూనె: ఇది ప్రకృతి సహజ లక్షణాలను కల్గి ఉంటుంది. అలాగే యాంటీ బ్యాక్టీరియల్‌గా పని చేస్తుంది. దురదను, చుండ్రును తొలగించటంలో దీని పాత్ర కీలకం. టీట్రీ నూనెలో జోజోబా, ఆలివ్ నూనెలను కలిపి తలకు పట్టించినా మంచి ఫలితం ఉంటుంది. తులసి నూనె: చుండ్రును నివారించటంతో పాటు రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. అలాగే జుట్టు ఊడిపోకుండా కాపాడుతుంది. చర్మ సంరక్షణకు, జుట్టు పెరగటానికి తులసి నూనె చాలా ఉపయోగపడుతుంది.

# హెపటైటిస్ బి మా పిల్లలకూ వస్తుందా?



ఇటీవల మా పెద్దన్నయ్యకు హెపటైటిస్ బి ఇన్‌ఫెక్షన్ ఉన్నట్టు నిర్ధరణ అయ్యింది. ఇదేమైనా అంటువ్యాధా? ముట్టుకున్నా కూడా వస్తుందని చుట్టుపక్కలవాళ్లు అంటున్నారు. ఇది నిజమేనా? మాకు చిన్న పిల్లలున్నారు. భయంగా ఉంది. దీనికి చికిత్స లేదా? హెపటైటిస్ బి వైరస్ రక్తం లేదా శారీరక స్రావాల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. అంతేగానీ ఒకరినొకరు ముట్టుకోవటం, తాకటం, ఒకరు తాగిన గ్లాసుతో నీరు తాగటం, ఒకరు భోజనం చేసిన ప్లేటులో భోజనం చేయటం ద్వారా వ్యాపించదు. కాబట్టి మీరు భయపడాల్సిన పనేమీ లేదు. అయితే బ్లేడ్లు, సూదులు, నెయిల్ కట్టర్ల వంటి పదునుగా ఉండే వస్తువులను ఒకరు వాడినవి మరొకరు వాడుకోకుండా చూసుకోవాలి. అలాగే టూత్‌బ్రష్షులనూ మరొకరు వాడకూడదు. ఇప్పుడు పిల్లలకు పుట్టగానే హెపటైటిస్ టీకా కూడా ఇస్తున్నారు. కాబట్టి మీ పిల్లలకు హెపటైటిస్ టీకా ఇచ్చారో లేదో ఒకసారి నిర్ధరించుకోండి. టీకా ఇచ్చి ఉంటే వైరస్ సోకే అవకాశం దాదాపు లేదనే చెప్పుకోవాలి. అలాగే కుటుంబ సభ్యులంతా హెపటైటిస్ బి టీకా తీసుకోవటం మంచిది. ఇంట్లో ఎవరికైనా హెపటైటిస్ బి ఉన్నట్టయితే కుటుంబ సభ్యులందరూ టీకా తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫారసు చేస్తోంది. మీ అన్నయ్యకు హెపటైటిస్ బి నిర్ధరణ అయ్యింది కాబట్టి కుటుంబంలోని అందరూ టీకా తీసుకోవటం మేలు. దీంతో వైరస్ బారినపడకుండా చూసుకోవచ్చు. అప్పటికే వైరస్ సోకిందేమోననే అనుమానమూ కొందరికి వస్తుంటుంది. అయితే దీన్ని నిర్ధరించుకోవటానికి తప్పనిసరిగా పరీక్షలు చేసుకోవాలనేమీ లేదు. వీలైనవారు చేయించుకోవచ్చు. పరీక్షలేమీ చేయించుకోకపోయినా టీకా తీసుకోవచ్చు. అందరూ గమనించాల్సిన విషయం ఏంటంటే- హెపటైటిస్ బి ఇన్‌ఫెక్షన్ ఉన్నా కూడా కుటుంబంతో కలిసి హాయిగా జీవించొచ్చు. ఎలాంటి ఇబ్బందీ లేదు. ఇలాంటివాళ్లు మన సమాజంలో చాలామందే ఉన్నారు. పెళ్లిళ్లు కూడా చేసుకుంటున్నారు. హెపటైటిస్ బి ఇన్‌ఫెక్షన్‌కు ఇప్పుడు మంచి మందులు అందుబాటులో ఉన్నాయి. ఇన్‌ఫెక్షన్ ఎంత కాలం నుంచి ఉంది? వైరస్ చురుకుగా ఉందా? నిద్రాణంగా ఉందా? వైరస్ సంఖ్య ఎంత ఎక్కువగా ఉంది? అనే వాటిని బట్టి డాక్టర్లు చికిత్స చేస్తారు. కాబట్టి లేనిపోని అపోహలతో భయపడిపోవద్దు.

# కరివేపాకు పొడి తయారీ విధానం...



కరివేపాకు వల్ల వంటలకు చక్కని రుచి వాసన వస్తాయి. కరివేపాకు మంచి సువాసనను కలిగి ఉంటుంది. అంతేకాకుండా పలు ఆరోగ్యకరమైన ప్రయోజనాలను కూడా కలిగిఉంటుంది. కరివేపాకును కూరలుగానే కాకుండా పొడిగా తీసుకుంటే ఎంత రుచిగా ఉంటుందో తెలుసుకుందాం.

కావలసిన పదార్థాలు :
కరివేపాకు- 1 కప్పు
ఎండుమిర్చి - 4
జీలకర్ర- 1 స్పూన్
ధనియాలు - 2 స్పూన్స్
చింతపండు - సరిపడా
మినపప్పు - 2 స్పూన్స్
శనగపప్పు - 2 స్పూన్స్
వేరుశనగలు - 4 స్పూన్స్
తురిమిన పచ్చి కొబ్బరి - 1/4 కప్పు
వెల్లుల్లి- 5 రెబ్బలు
నెయ్యి - 2 స్పూన్స్
నూనె - 1 స్పూన్
ఉప్పు - సరిపడా

తయారీ విధానం : ముందుగా కరివేపాకును శుభ్రంగా కడిగి ఆరబెట్టుకోవాలి. ఇప్పుడు బాణలిని తీసుకుని అందులో నూనెను వేసి వేడయ్యాకా ఎండుమిర్చి, జీలకర్ర, ధనియాలు, వెల్లులి రెబ్బలు, వేరుశెనగలు, పప్పులు, చింతపండు అన్ని దోరగా వేయించి పక్కన పెట్టుకోవాలి. అదే బాణలిలో కరివేపాకు కూడా కరకరలాడేలా వేయించాలి. పై వాటినన్నిటినీ కలిపి తగినంత ఉప్పు వేసి రోట్లో వేసి పొడి చేసుకోవాలి. బాణలిలో నెయ్యి వేడి చేసి కరివేపాకుతో చేసిన పొడిలో కొబ్బరి పొడి కూడా కలిపి పొడి పొడిగా అయ్యేంతవరకు వేయించి దింపుకోవాలి. అంతే కరివేపాకు పొడి రెడీ.

# పాలు నిమ్మలతో...

చర్మ సంరక్షణ కేవలం అందం కోసమే కాదు. అవసరం. ఈ ఎండల్లో మీ చర్మం కమిలిపోయి... రంగుమారిపోయి నిర్జీవంగా అయిపోతుంది. దాన్నుంచి రక్షించుకోవాలంటే ఇంటి దగ్గరే హౌమ్‌మేడ్ ప్యాక్‌ను ప్రయత్నించండి. దానికోసం ఏవేవో పదార్థాలు అవసరం లేదు. ఇంట్లో దొరికే పచ్చిపాలు... నిమ్మ తొక్కల పొడి ఉంటే చాలు. లెమన్ పీల్, మిల్క్ ఫేస్ ప్యాక్ ముఖంపై అద్భుతంగా పనిచేస్తుంది. ఎలాంటి చెడు ప్రభావాలు లేకుండా ముఖంపై ట్యాన్‌ను తొలగిస్తుంది. కాంతివంతంగా మారుస్తుంది. ఒక టేబుల్ స్పూన్ లెమన్ పీల్ పౌడర్, ఒక టేబుల్ స్పూన్ పచ్చి పాలను కలిపి చిక్కటి పేస్టులా చేసుకోవాలి. దీనిని ముఖానికి అప్లై చేసి... పదిహేను నిమిషాల పాటు ఆరనివ్వాలి. చల్లటి నీళ్లతో ముఖం కడిగేయాలి. వారానికి రెండు లేదా మూడు సార్లు వాడితే సత్ఫలితాలు ఉంటాయి. పాలు చర్మాన్ని మృదువుగా, కోమలంగా మార్చుతాయి. సాధారణంగా ఎక్స్‌ఫోలియేషన్ ప్రక్రియ ద్వారా స్కిన్ ట్యాన్ సమస్యను పరిష్కరిస్తారు. పాలు కూడా ఎక్స్‌ఫోలియేషన్ ప్రక్రియను విజయవంతంగా చేస్తాయి. ఇందులో లభించే లాక్టిక్ యాసిడ్ సహజసిద్ధమైన ఎక్స్‌ఫోలియెంట్‌గా పనిచేస్తుంది. సన్‌బర్న్‌ను తగ్గించడంలోనూ పచ్చిపాలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. యాక్నే, ఫ్రెకిల్స్, డార్క్ స్పాట్స్ సమస్యను తగ్గించేందుకు పాలు తోడ్పడతాయి. ఇక లెమన్ పీల్‌లో సిట్రిక్ యాసిడ్, విటమిన్ 'సి' లభిస్తాయి. ఇవి చర్మాన్ని కాంతివంతంగా మారుస్తాయి. ముఖంపై ట్యాన్‌ను తగ్గిస్తాయి. లెమన్‌పీల్‌ను ఫేస్ ప్యాక్‌లో వాడటం వల్ల అద్భుతమైన ఫలితాలను పొందొచ్చు.

# మీ చర్మంపై ఏర్పడిన దద్దుర్లను నివారించగల ఇంటి చిట్కాలు !



మీ శరీరంపై దద్దుర్లు కొన్ని కారణాల వల్ల ఏర్పడతాయి. కానీ, ఇది మీ చర్మ అనారోగ్యాన్ని సూచించే ఒక ముఖ్యమైన సంకేతం. మీ చర్మం ఎరుపు రంగులోకి మారటానికి జన్యుపరమైన, రసాయనాల ప్రభావం వల్ల, అలర్జీలు, సన్-బర్న్ వంటి ప్రతిచర్యలు కారణం కాగలవు. చర్మంపై ఏర్పడిన దద్దుర్ల తీవ్ర పరిణామాల ఆధారంగా దురద, నొప్పి, మంట, బాధ వంటివి ఏర్పడవచ్చు. అయితే, రసాయన ప్రేరేపిత చర్యలను నివారించడానికి ఇంటి చిట్కాలను ఉపయోగించడమే చాలా ఉత్తమము. మీ ఇంట్లోనే సాధారణ నివారణ చర్యలను కలిగి ఉన్నప్పుడు వేరే వాటి కోసం ఎందుకు వెళ్ళటం, అవునా ? కాబట్టి, మీ చర్మంపై ఏర్పడే దద్దుర్లను నివారించేందుకు అనుసరించవలసిన ఇంటి చిట్కాల గురించి పూర్తిగా ఇక్కడ మీకు వివరించాము. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు మీ చర్మాన్ని పునరుత్తేజితం చేయటంలో సహాయపడుతుంది. 1. దీని తయారీ విధానం చాలా సులభం. తయారుచేసిన గ్రీన్-టీను ఫ్రిజ్లో పెట్టి చల్లగా అయ్యేలా చూడాలి. 2. అలా చల్లగా మారిన గ్రీన్-టీలో దూది పింజను ముంచి, ప్రభావితం కాబడిన చర్మంపై నేరుగా అప్లై చేయాలి. ఈ విధంగా రోజుకి 3 సార్లు చేయడం వల్ల మీరు మెరుగైన ఫలితాలను పొందగలరు. 2. కొబ్బరినూనె : మీ చర్మానికి సహజసిద్ధమైన మాయిశ్చరైజర్ను అందించడంలో కొబ్బరినూనె చాలా గొప్పగా పనిచేస్తుంది. మీ చర్మాన్ని హైడ్రేట్గా ఉంచడం ద్వారా, చర్మంపై దద్దుర్లు ప్రభావాన్ని తగ్గిస్తుంది.

ఆచరించవలసిన విధానం : 1. మీ శరీరాన్ని పూర్తిగా కరిగి శుభ్రం చేసుకోవాలి. ఆ తర్వాత కొద్దిగా కొబ్బరినూనెను తీసుకొని, అందులో దూదిపింజను ముంచి, దానిని మీ శరీరమంతటా అప్లై చేయాలి. 2. ఈ విధంగా మీ శరీరం మీద నెమ్మదిగా మసాజ్ చేయాలి, అలా 30 నిమిషాలు దాటిన తర్వాత మంచినీటితో మీ చర్మాన్ని శుభ్రంగా కడగాలి. రోజుకి రెండుసార్లు చెప్పున, ఒక్క నెలరోజులు ఈ పద్ధతిని పూర్తిగా అనుసరించడంవల్ల మీరు కోరుకున్న ఫలితాలను పొందగలరు.

3. ఓట్మీల్ : ఇందులో ఉన్న యాంటీఇన్ఫ్లమేటరీ లక్షణాలు కారణంగా మీ చర్మంపై ఏర్పడిన దురదలు, మంటల నుంచి మీకు సత్వరమే ఉపశమనాన్ని కలిగిస్తుంది. ఈ రోజుల్లో అన్ని షాపుల్లోనూ ఓట్మీల్ చాలా సులభంగా దొరుకుతుంది.

ఆచరించవలసిన విధానం : 1. అరకప్పు ఓట్మీల్ను తీసుకొని, దాన్ని గ్రైండర్లో వేసి మెత్తని పొడిగా చేసుకోవాలి. 2. అలా సేకరించిన పొడికి, పావుకప్పు నీటిని జత చేసి మెత్తని పేస్ట్ లా తయారు చేసుకోవాలి. 3. ఈ పేస్టును ప్రభావితమైన చర్మ ప్రాంతాల్లో అప్లై చేసి 20 నిమిషాల వరకు బాగా ఆరేలా వేచి ఉండాలి. 4. ఆ తర్వాత చల్లని నీటితో మీ చర్మాన్ని శుభ్రపరుచుకుని, శుభ్రమైన టవల్తో మీ చర్మాన్ని పొడిగా చేసుకోవాలి. ఇలా రోజుకు రెండుసార్లు చేయటంవల్ల దద్దుర్ల నివారణ సాధ్యం కాగలదు.

4. అలోవెరా : వీటిలో ఉన్న శోథ నిరోధక లక్షణాలు, మీ చర్మంపై ఏర్పడిన వాపులను, మంటలను తగ్గిస్తుంది.

ఆచరించవలసిన విధానం : 1. వేడి నీటితో మీ శరీరాన్ని శుభ్రపరుచుకోవాలి. 2. అలోవెరా మొక్క నుంచి తాజాగా సేకరించిన గుజ్జును ఒక కప్పు మోతాదులో సేకరించుకోవాలి. 3. ప్రభావిత చర్మ ప్రాంతంలో ఈ గుజ్జును అప్లై చేసి, పొడిగా మారేంత వరకు వేచి ఉండాలి. ఆ తర్వాత మీ శరీరాన్ని గోరువెచ్చని నీటితో శుభ్రపరుచుకోవాలి. మరింత వేగవంతమైన ఫలితాలను పొందడం కోసం రోజులో ఈ పద్ధతిని అనేకసార్లు పునరావృతం చేయాలి.

5. కీరదోసకాయ మాస్క్ : కీరదోసలో ఉన్న హైడ్రేటింగ్ లక్షణాలు మీ చర్మాన్ని తేమగా ఉంచుతుంది. ఈ విధంగా చర్మం పొడిబారకుండా, దురదలను తగ్గించడంలో సహాయపడుతుంది.

ఆచరించవలసిన విధానం : 1. ఇందుకోసం మీకు తాజా కీరదోసకాయ కావాలి. కీరదోస పై ఉన్న తొక్కను తొలగించి, అడ్డంగా ముక్కలు చేసుకోవాలి. 2. ఇలా కోసుకున్న ముక్కలను శరీరంపై మాస్క్ లా అప్లై చేసుకోవాలి. 3. ఆ ముక్కలు 30 నిమిషాల తర్వాత పొడిగా మారుతుంది. ఆ తర్వాత మీ శరీరాన్ని శుభ్రపరుచుకోవాలి. నెలలో ప్రతిరోజు ఇలా చేయడం వల్ల, మీరు పెద్ద మొత్తంలో వచ్చే తేడాను గమనించగలరు.

6. పెట్రోలియం జెల్లీ : మీరు ఎదుర్కొనే అనేక చర్మ సమస్యల పరిష్కారం కోసం పెట్రోలియం జెల్లీని ఉపయోగించడం వల్ల, ఇది మీ చర్మాన్ని తేమగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది మీ చర్మాన్ని ఎండిపోనివ్వకుండా చేసి, దద్దుర్లను రానివ్వకుండా చేస్తుంది. అయితే, మీరు మొటిమలను కలిగి ఉన్నట్లయితే, దీనిని మీరు వాడకూడదు.

ఆచరించవలసిన విధానం : 1. చల్లని నీటితో మీ శరీరాన్ని శుభ్రం చేసుకుని, శుభ్రమైన టవల్తో మీ శరీరాన్ని పొడిగా మార్చుకోండి.

2. రాత్రి పడుకునేముందు, సమస్యాత్మకమైన చర్మ ప్రాంతాల్లో పెట్రోలియం జెల్లీని అప్లై చేసి, మరుసటి రోజు ఉదయం మీ శరీరాన్ని నీటితో శుభ్రంగా కడగండి. మీరు నెలరోజులపాటు ఈ పద్ధతిని ఆచరించడం వల్ల కలిగే ఫలితాలను చూసి మీరే ఆశ్చర్యపోతారు.

# నల్లద్రాక్షతో వృద్ధాప్యం దూరం !



నల్లద్రాక్షలో ఉండే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు వల్ల వృద్ధాప్య ఛాయలు తొలగిపోతాయి అని లేటెస్ట్ అధ్యయనాలు తెలియచేస్తున్నాయి. అంతేకాకుండా నల్లటి ద్రాక్షలు రక్తంలో నైట్రిన్ ఆక్సైడ్ మోతాదును పెంచుతాయి. నైట్రిక్ ఆక్సైడ్ రక్తం గడ్డలుగా ఏర్పడకుండా నివారిస్తుంది. ఇది గుండెపోటు నివారణకు ఎంతో దోహదపడుతుందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. నల్లద్రాక్షలో ఉన్న పోషకాలు ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా సౌందర్యాన్ని కూడా అందిస్తాయని వైద్యులు చెబుతున్నారు. ఈ ద్రాక్షలో ఉండే పాలిఫినాల్స్ శరీరంలోని కొల్లాజిన్ ను ఉత్పత్తి చేస్తుంది. ఇది చర్మాన్ని వాడిపోకుండా రక్షించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. నల్లని ద్రాక్ష చర్మానికి నిగారింపు తెస్తుంది అని బ్యూటీషియన్స్ కూడ అంగీకరిస్తున్నారు. ముఖ్యంగా శరీరంలోని వ్యర్థ పదార్థాలను బయటికి పంపించి చర్మానికి జీవకళను తెచ్చిపెట్టడంలో నల్ల ద్రాక్ష సహాయ పడుతుంది. ఒక విధంగా జుట్టుకు కూడా మంచి ఔషధంలా పనిచేస్తుంది. ద్రాక్షలో ఉండే ఫ్యాటీ ఆమ్లాలు వెంట్రుకలకు మంచి పోషణనిస్తాయి. నల్లద్రాక్ష రక్తంలోని చక్కెర స్థాయిల్ని అదుపులో ఉంచుతుంది. అధికరక్తపోటును నియంత్రణలో ఉంచుతుంది. చదువుకునే పిల్లలకు వీటిని తరుచూ తినిపిస్తూ ఉంటే వారిలో ఏకాగ్రత పెరిగి జ్ఞాపకశక్తి పెంపొందుతుంది అని అంటున్నారు. వీటిలోని ఫైటో కెమికల్స్ చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి గుండెకు మేలు చేస్తాయి. నల్ల ద్రాక్షలో ఉండే కొన్ని రకాల పోషకాలు క్యాన్సర్ కారకాలతో పోరాడతాయి అని లేటెస్ట్ అధ్యయనాలు తెలియ చేస్తున్నాయి. బరువు తగ్గాలనుకునే వారికి కూడా నల్ల ద్రాక్ష చాలా మంచిది అని వైద్యులు చెపుతున్నారు. నల్లద్రాక్ష శరీరంలోని వ్యర్థాలను బయటికి పంపి కొవ్వు పట్టకుండా చూస్తాయి. మధుమేహం ఉన్నవారు ద్రాక్ష తీసుకోకూడదని చెబుతారు. కానీ నల్లద్రాక్షకు రక్తంలోని చక్కెరస్థాయుల్ని అదుపులో ఉంచే శక్తి ఉంది అని అధ్యయనాలు చెపుతున్న నేపథ్యంలో డయాబిటిక్ వ్యాధిగ్రస్తులు నల్లద్రాక్షను తీసుకోవడం వల్ల ఎటువంటి ప్రమాదం లేదు అని అంటున్నారు. ఇలా అనేకరకాల ప్రయోజనాలు ఉన్న నల్లద్రాక్షను పిల్లలకు తినడం అలవాటుగా మారిస్తే వారికి జ్ఞాపకశక్తితో పాటు అనేక ప్రయోజనాలు చేకూరుతాయి..

# మెంతి పలావ్...

కావాల్సిన పదార్థాలు: బియ్యం - ఒక కప్పు, మెంతాకులు - అరకప్పు, బంగాళాదుంప - ఒకటి, నెయ్యి - రెండు టేబుల్ స్పూనులు, బిర్యానీ ఆకు - రెండు, పచ్చి మిర్చి- రెండు, ఉల్లిపాయలు - రెండు, గరం మసాలా - అరచెంచా, జీలకర్ర - అరచెంచా, దాల్చిన చెక్క - రెండు ముక్కలు, యాలకులు - రెండు, లవంగాలు - నాలుగు, మిరియాల పొడి - అరచెంచా, ఉప్పు - తగినంత.తయారు చేసే విధానం: స్టవ్ మీద కళాయి పెట్టి అందులో కాస్త నెయ్యి వేయాలి. బిర్యానీ ఆకులు, దాల్చిన చెక్క, లవంగాలు, యాలకులు, జీలకర్ర వేసి వేయించాలి. అవి వేగాక నిలువుగా కోసిన పచ్చిమిర్చి, ఉల్లి పాయ ముక్కల్ని వేసి ఉంచాలి. మెంతిఆకుల్ని కడిగి, నీరు పిండేసి వాటిని వేసి వేయించాలి. బంగాళదుంప ముక్కలు కూడా వేసివేయించాలి. చిన్న మంట మీద వేయిస్తే అన్నీ బాగా వేగడమే కాదు, మెంతి ఆకుల పచ్చి వాసన కూడా పోతుంది. ఇప్పుడు బియ్యం కడిగి నీరు ఒంపేసి వాటిని మెంతాకుల మిశ్రమంలో వేసి వేయించాలి. రెండు నిమిషాల పాటూ వేయించాక గరం మసాలా, మిరియాల పొడి వేసి వేయించాలి. అనంతరం ఉప్పు వేసి బాగా కలిపి.. బియ్యం ఉడికేందుకు రెండు కప్పుల నీళ్లు వేయాలి. మూత పెట్టి చిన్న మంట మీద ఉడికించాలి. అన్నం ఉడికాక ఒక సారి కలిపి దింపేస్తే మెంతి పలావ్ తినేందుకు సిద్ధంగా ఉన్నట్టే.

# 7 భయంకరమైన వ్యాధుల గురించి చర్మం మిమ్మల్ని హెచ్చరిస్తోంది

ఒక దోమ లేదా ఒక చీమ కుట్టిన చోట చర్మంపై ఏర్పడే సెన్సేషన్ ను ఒక్కసారి ఇమేజిన్ చేసుకోండి. తీవ్రంగా దురద వేధిస్తుంది. ఆ ప్రాంతంలో ఏర్పడిన దురద నుంచి ఉపశమనం కోసం మీరు అదే పనిగా గోకుతూ ఉంటారు. నిజమే కదా? కాబట్టి, ఇరిటేట్ అయినా ఇచీ స్కిన్ సమస్య ఎంతో అసౌకర్యానికి గురిచేస్తుంది. చర్మంపై దురద అనేది అనేక వ్యాధుల వలన అలాగే చర్మ సమస్యల వలన తలెత్తుతుంది. దురద అనేది మిగతా ఆరోగ్య స్థితులకు ఒక లక్షణంగా వ్యవహరిస్తుంది. చర్మంపై దురదకు అనేక ఫ్యాక్టర్స్ దారితీస్తాయి. కొన్ని రకాల దురదలు దోమకాటుతో ఏర్పడినవి అయితే వాటంతటవే కొద్ది నిమిషాలలో తగ్గిపోతాయి. మరికొన్ని రకాల దురదలు అలర్జీల ద్వారా తలెత్తినవి కొన్ని రోజులు అలాగే కొన్ని సంవత్సరాల పాటు వేధిస్తాయి. దీర్ఘకాలంగా ఈ దురద సమస్య నుంచి మీరు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారంటే రోజువారీ పనులను సైతం సౌకర్యవంతంగా పూర్తిచేయలేరు. ప్రశాంతంగా ఉండలేరు. ఎప్పుడూ, దురద మీదే మనసు లగ్నం అవుతూ వస్తుంది. ప్రతిసారి గోక్కోవడం కూడా అసౌకర్యంగా ప్రత్యేకించి కొన్ని సార్లు ఇబ్బందికరంగా ఉంటుంది. దురద పెట్టిన ప్రదేశాన్ని అదేపనిగా గోక్కోవడం వలన కూడా అలసటకు గురయ్యే అవకాశాలున్నాయి. 1. కిడ్నీ వ్యాధి: శరీరంలో కిడ్నీలు అత్యంత కీలకమైన పాత్రను పోషిస్తాయి. శరీరం నుంచి టాక్సిన్స్ ను అలాగే వేస్ట్ ను ఫిల్టర్ చేయడం వీటి ముఖ్య విధి. అనేక అధ్యయనాల ప్రకారం, కిడ్నీ వ్యాధి (చిన్నదైనా లేదా పెద్దదైనా) బారిన పడిన వారిలో చర్మంపై దురదల సమస్య ఎదురవుతుందని తేలింది. కిడ్నీ ఫెయిల్యూర్ వంటి క్రానిక్ కిడ్నీ వ్యాధుల సమయంలో దురదలు మరింత తీవ్రంగా ఉంటాయి. టాక్సిన్స్ ను అలాగే వేస్ట్ ను కిడ్నీలు సరిగ్గా ఫిల్టర్ చేయలేని కారణంగా అవి రక్తప్రవాహంలో చేరి దురదలకి దారితీస్తాయి. 2. లివర్ సమస్యలు: కిడ్నీలలాగానే లివర్ కూడా శరీరంలోని ముఖ్యమైన అవయవం. ఇది జీర్ణక్రియకు తోడ్పడుతుంది. పోషకాలను శరీరానికి అందేలా చేస్తుంది. తద్వారా, శక్తినిస్తుంది. శరీరం మొత్తమ్మీద దురదతో ఇబ్బందులు ఎదురయితే లివర్ డిసీజ్ ల గురించి తెలిపే ప్రారంభ సూచికగా ఈ దురదను పరిగణించాలి. లివర్ లో బైల్ ఎక్కువ మొత్తంలో పేరుకుంటే అది ఎసిడిఫై అవడం ప్రారంభిస్తుంది. రక్తప్రవాహంలో కలుస్తుంది. దాంతో తీవ్రమైన దురద తలెత్తుతుంది. 3. వెన్నెముక వ్యాధి: వీపుపై అలాగే మధ్యవీపుపై ఎక్కువ దురద మిమ్మల్ని వేధిస్తుంటే, ర్యాషెస్ కనిపించకపోతే అది వెన్నెముక వ్యాధికి సంబంధించిన సూచిక కావచ్చు. స్పైనల్ కార్డులో ఏర్పడిన గాయాలు అలాగే ఇంఫ్లేమేషన్ కారణంగా ఈ సమస్య తలెత్తవచ్చు. స్పైనల్ కార్డు చుట్టూ ఉన్న నరాలు దెబ్బతిన్నప్పుడు లేదా ఇంఫ్లేమేషన్ కు గురయినపుడు కొన్ని అసౌకర్యాలు ఎదురవుతాయి. కూర్చున్నప్పుడు, అటూ ఇటూ తిరుగుతున్నప్పుడు ఆ ప్రాంతంలో ఇచింగ్ సెన్సేషన్ కలుగుతుంది. 4. ఉదరకుహర వ్యాధి: తీవ్రమైన దురదలతో పాటు మోకాళ్ల చుట్టూ, మోచేతుల వద్ద, పిరుదులు అలాగే హెయిర్ లైన్ ప్రాంతం వద్ద ఎర్రటి బొబ్బలు లేదా చిన్న గడ్డలను గమనించినా, అది డెర్మటైటిస్ హెర్పెటిఫార్మిస్ కి సంబంధించిన ఒక లక్షణం కావచ్చు. ఇది ఒకరకమైన ఉదరకుహర వ్యాధి. ఇది చర్మంపై దుష్ప్రభావాన్ని చూపుతుంది. గ్లూటెన్ రిచ్ ఫుడ్స్ ను తీసుకున్నప్పుడు ఉదరకుహర వ్యాధి కారణంగా వీటిని శరీరం తగిన విధంగా ప్రాసెస్ చేయలేదు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.